# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,141 | పేజీలు -12 | గురువారం - 19 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జ్‌లు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో మా ప్రమేయం లేదు: సీఎం రేవంత్



### ప్రియాంకా గాంధీతో సీఎం రేవంత్, కాంగ్రెస్ నేతలు

దిల్లీ: మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. "మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం" అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు.

## మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసుపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి



- అరెస్టైన వారిలో ఎనిమిది మందికి నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ వచ్చింది
- ముఖ్యమంత్రిగా తన ప్రమేయం ఏమీ లేదని స్పష్టం
- ఏపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు నిబంధనల మేరకు స్టేషన్ బెయిల్ వచ్చింది
- 2028లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు రాబోవని జోస్యం చెప్పారు

మిగతా..2లో

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

# వ్యూహాత్మకంగా వ్యవహరించాలి


### ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి.. ఖర్గే, వేణుగోపాల్‌తో కీలక భేటీ

- సీఎం రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా పార్టీ అధిష్ఠానంతో కీలక సమావేశాలు
- రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత
- పార్టీ అభ్యర్థులుగా బరిలోకి దిగిన వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ హర్షం వ్యక్తం



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా పార్టీ అధిష్ఠానంతో కీలక సమావేశాలు జరుపుతున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఆయన విడివిడిగా భేటీ అయ్యారు. ఖర్గేతో దాదాపు గంటపాటు జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షాల తీరు వంటి అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పదవుల నియామకాలపై సీఎం అధిష్ఠానంతో సంప్రదింపులు మిగతా..2లో

## 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురుతో భారత్ చేరుకున్న 'జగ్ లాడ్కీ'



2లో

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుండి వచ్చిన ఈ నౌకలో 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురు

'జగ్ లాడ్కీ' మొత్తం పొడవు 274.19 మీటర్లు, వెడల్పు 50.04 మీటర్లు

## ఇరాన్‌పై అమెరికా

# భారీ దాడులు..



- 'బంకర్ బస్టర్' బాంబులతో విధ్వంసం!
- ఇరాన్ లక్ష్యంగా అమెరికా బలగాలు భారీ వైమానిక దాడులు
- హర్మ్యూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ తీరప్రాంతంలో ఉన్న భూగర్భ క్షిపణి స్థావరాలను ధ్వంసం
- అంతర్జాతీయ నౌకాయానానికి ఈ క్షిపణుల నుంచి ముప్పు పొంచి ఉందన్న కారణంగానే ఈ నిర్ణయం
- "మాకు ఎవరి సహాయం అవసరం లేదు, ఒంటరిగానే ఇరాన్‌ను ఎదుర్కోగలం" అని ఆయన స్పష్టం

ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు మరింత దట్టంగా అలముకున్నాయి. ఇరాన్ లక్ష్యంగా అమెరికా బలగాలు భారీ వైమానిక దాడులకు దిగాయి. వ్యూహాత్మకంగా కీలకమైన హర్మ్యూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ తీరప్రాంతంలో ఉన్న భూగర్భ క్షిపణి స్థావరాలను ధ్వంసం చేశాయి. మిగతా..2లో

## పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమరానికి

# మమతా బెనర్జీ శంఖారావం

- ఈసారి అభ్యర్థుల ఎంపికలో అత్యంత సాహసోపేతమైన నిర్ణయాలు
- మొత్తం 291 మంది అభ్యర్థులతో టీఎంసీ తొలి జాబితాను విడుదల
- మమతా బెనర్జీ నియోజకవర్గం. ఆమె తన కంచుకోట అయిన భవానీపూర్ నుంచే బరిలోకి దిగుతున్నారు
- బెంగాల్ పోరు: మమత 'సర్జికల్ స్ట్రైక్'.. 74 మంది సిట్టింగ్‌లకు షాక్!





ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమరానికి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ శంఖారావం పూరించారు. ఈసారి అభ్యర్థుల ఎంపికలో అత్యంత సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీపై ఉన్న వ్యతిరేకతను అధిగమించే లక్ష్యంతో, ఏకంగా 74 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు నిరాకరించి మిగతా..2లో

# మూసీ ప్రాజెక్టు రూ.1.5 లక్షల కోట్ల స్కామ్

- ప్రభుత్వ వైఖరిలో పారదర్శకత లేదని నిరసిస్తూ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్
- మూసీ నది పునరుజ్జీవనానికి తమ పార్టీ వ్యతిరేకం కాదు
- ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న భారీ దోపిడీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం
- డీపీఆర్ లేకుండానే వేల ఇళ్ల కూల్చివేతకు, భూసేకరణకు ఎలా సిద్ధమవుతాం



ఢిల్లీ: మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రభుత్వం ఏకంగా రూ.1.5 లక్షల కోట్ల భారీ ఆర్థిక కుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. మిగతా..2లో

## కిమ్ మార్క్ ప్రజాస్వామ్యం.. నార్త్ కొరియా ఎన్నికల్లో కిమ్ కు 99.93% మంది ఓటేశారట!



2లో

- బ్యాలెట్ పేపర్‌పై కేవలం అధికార పార్టీ అభ్యర్థి పేరు మాత్రమే ఉంటుంది
- ఆ పేరుకు మద్దతుగా ఓటు వేసి తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవడమే

## దివ్యాంగుల గౌరవం పెంచేలా

# ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుంది

### ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల



- అమెరికా వెళ్లడం నా జీవితంలో అత్యుత్తమ నిర్ణయం
- అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారు
- దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన మంత్రి నారా లోకేశ్

అమరావతి: దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం మిగతా..2లో

## ఏపీలో దివ్యాంగులకు ఉచిత బస్సు..

# ప్రారంభించిన సీఎం చంద్రబాబు

### సమాజంలో కూడా మహిళలను కించపరిచే పదాలను అందరూ విడనాడాలి

మంగళగిరి: ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. గుంటూరు జిల్లా మంగళగిరి బస్టాండ్‌లో దీన్ని ప్రారంభించిన అనంతరం దివ్యాంగులతో కలిసి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు పల్లె వెలుగు బస్సులో ప్రయాణించారు. డాన్‌బాస్కో స్కూల్ మీదుగా డోలాస్ నగర్, ప్రకాశ్‌నగర్, నులకపేట, ఉండవల్లి సెంటర్ మీదుగా పెనుమాక వెళ్లారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దివ్యాంగులకు అందుతున్న సంక్షేమ పథకాలు, వారి బాగోగుల గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. పథకం ప్రారంభం సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజలు, కూటమి పార్టీల కార్యకర్తలు తరలివచ్చారు. దివ్యాంగుల గౌరవం పెంచాలని, వారిలో పట్టుదల ఎక్కువ అని అన్నారు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవచ్చని అన్నారు. వికలాంగుల ఆత్మగౌరవం ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. సమాజంలో కూడా మహిళలను కించపరిచే పదాలను అందరూ విడనాడాలని, ఇందుకోసం తాను పోరాడుతున్నానని అన్నారు. "కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశాం. ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేస్తున్నాం. ఇకపై ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేసేలా చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు రావడం ద్వారా ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి కల్పన జరుగుతుంది. అందుకే అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నాం. మంగళగిరిలో ప్రభుత్వ భూమి లభ్యత చాలా తక్కువగా ఉంది. అందుకే కాజా వద్ద 75 ఎకరాల భూమి కొనుగోలు చేస్తున్నాం. మంగళగిరికి 4,5 ఐటీ కంపెనీలను తీసుకువస్తాం. సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుంది" అని లోకేశ్ తెలిపారు.







2లో

## క్రమశిక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

- పార్టీకి నష్టం చేసే వారిని మోయలేం
- పుట్టా మహేశ్ వ్యవహారంపై చంద్రబాబు సీరియస్
- యువతను రాజకీయాల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పుట్టా మహేశ్ కు ఎంపీ టికెట్
- ఆయన ఆ అవకాశాన్ని దుర్వినియోగం చేశారని ఆగ్రహం వ్యక్తం
- పదవిలో ఉండి డ్రగ్స్ పార్టీలకు వెళ్లడం క్షమించరాని తప్పు

## రష్యా నుంచి చైనాకు చమురు ట్యాంకర్.. భారత్ దిశగా మళ్లిన అక్వాటైటాన్

### దక్షిణ చైనా సముద్ర జలాల్లో అది భారత్ దిశ వైపు తిరిగింది



2లో

- భారత ప్రభుత్వం దేశంలో చమురు సంక్షోభం లేకుండా అన్ని రకాల చర్యలు
- అక్వాటైటాన్ ట్యాంకర్ మార్చి 21న కర్ణాటకలోని న్యూమంగళూరుకు చేరుకోనుంది

## రష్యా నుంచి చైనాకు చమురు ట్యాంకర్..
# భారత్ దిశగా మళ్లిన అక్వాటైటాన్

ఢిల్లీ: చైనాకు తరలిస్తున్న రష్యా చమురు ట్యాంకర్ అక్వాటైటాన్ భారత్ వైపు మళ్లింది. దక్షిణ చైనా సముద్ర జలాల్లో అది భారత్ దిశ వైపు తిరిగింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, భారత ప్రభుత్వం దేశంలో చమురు సంక్షోభం లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా రష్యా నుంచి భారత్ దిగుమతులను పెంచింది. ఈ క్రమంలో అక్వాటైటాన్ ట్యాంకర్ మార్చి 21న కర్ణాటకలోని న్యూమంగళూరుకు చేరుకోనుంది. ఈ ఏడాది జనవరి చివరలో బాల్టిక్ సీ పోర్టులో ఈ ట్యాంకర్‌లోకి చమురు లోడ్ అయింది. ఈ నౌక వాస్తవానికి చైనాలోని రిజావో పోర్టుకు వెళ్లాల్సి ఉంది. యుద్ధం నేపథ్యంలో రష్యా చమురును కొనుగోలు చేయాలని భారత్ నిర్ణయించిన నేపథ్యంలో, ఇప్పుడు దిగుమతులు పెరిగాయి. ఈ నేపథ్యంలో భారత రిఫైనరీలు రష్యా నుంచి 30 మిలియన్ల బ్యారెళ్ల చమురును కొనుగోలు చేశాయి. జపాన్, దక్షిణ కొరియా దేశాలు కూడా రష్యా చమురు దిగుమతులను పెంచడంతో ధరలు పెరిగే అవకాశం ఉంది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి చమురు ట్యాంకర్లు సహా 90 నౌకలు హర్మూజ్ జలసంధిని దాటాయి. ఈ నౌకలన్నీ తమ ట్రాకింగ్ వ్యవస్థలను ఆపేసి, డార్క్ మోడ్‌లో పాశ్చాత్య దేశాల ఆంక్షలను దాటుకుని హర్మూజ్ మీదుగా ప్రయాణించాయి.

## 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురుతో
# భారత్ చేరుకున్న 'జగ్ లాడ్కీ'

ఢిల్లీ: భారత జెండా కలిగిన 'జగ్ లాడ్కీ' అనే ముడి చమురు నౌక గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు సురక్షితంగా చేరుకుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుండి వచ్చిన ఈ నౌకలో 80,886 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉంది. ఈ నౌకను ఫుజైరా పోర్టులో లోడ్ చేశారు. 'జగ్ లాడ్కీ' మొత్తం పొడవు 274.19 మీటర్లు, వెడల్పు 50.04 మీటర్లుగా ఉంది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ఆందోళనలు కొనసాగుతున్నాయి. అయితే మనవద్ద ఇంధన నిల్వలు ఉన్నాయని, ఆందోళన అవసరం లేదని ప్రభుత్వం చెబుతోంది. మార్చి 14న ఫుజైరాలోని ఆయిల్ టెర్మినల్‌పై ఇరాన్ దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. 'జగ్ లాడ్కీ' అదే సమయంలో అక్కడ ఇంధనం నింపుకుంటోంది. ఇంధనం నింపుకున్న అనంతరం ఈ నౌక అక్కడి నుంచి బయలుదేరి సురక్షితంగా భారత్ చేరుకుంది. ముర్బన్ క్రూడ్‌తో నిండిన ఈ నౌక మూడు రోజుల ప్రయాణం అనంతరం గుజరాత్ తీరానికి చేరుకుంది. ఇప్పటికే శివాలిక్, నందాదేవి నౌకలు హర్మూజ్ జలసంధిని గుండా ప్రయాణించి సురక్షితంగా భారత్ చేరుకున్నాయి. ఈ నౌకలు ఎల్పీజీ గ్యాస్‌ను తీసుకువచ్చాయి. సముద్రమార్గంలో జరిగే చమురు రవాణాలో ఐదవ వంతు హర్మూజ్ జలసంధి ద్వారా ఉంటుంది.

## కిమ్ మార్క్ ప్రజాస్వామ్యం.. నార్త్ కొరియా ఎన్నికల్లో
# కిమ్ కు 99.93% మంది ఓటేశారట!

ఢిల్లీ: ఉత్తర కొరియాలో ఇటీవల జరిగిన పార్లమెంటరీ ఎన్నికలు ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలిచాయి. దేశాధినేత కిమ్ జోంగ్ ఉన్ నేతృత్వంలోని 'వర్కర్స్ పార్టీ ఆఫ్ కొరియా' ఏకంగా 99.93% ఓట్లతో భూనభోంతరాలన్నీ దద్దరిల్లేలా 'మహా విజయాన్ని' నమోదు చేసింది. ఈ అపురూపమైన విజయంతో కిమ్ వరుసగా మూడోసారి అధికార పగ్గాలు చేపట్టారు. ఉత్తర కొరియాలో ఎన్నికల ప్రక్రియ ఎంత సులువో, ఎంత పారదర్శకమో ఈ ఫలితాలే చెబుతున్నాయి. బ్యాలెట్ పేపర్‌పై కేవలం అధికార పార్టీ అభ్యర్థి పేరు మాత్రమే ఉంటుంది. ఓటర్లు వచ్చి, ఆ పేరుకు మద్దతుగా ఓటు వేసి తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోవడమే. ఒకవేళ ఎవరికైనా అభ్యర్థి నచ్చకపోతే, పేరును కొట్టివేసే 'విశాల హృదయం' కూడా ఎన్నికల సంఘం కల్పించింది. అయితే, అలా చేసిన వారిని దేశద్రోహులుగా పరిగణిస్తారు. వారి భవిష్యత్తు ఏమవుతుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ నేపథ్యంలో, దేశ ప్రజలంతా తమ నాయకుడిపై ఉన్న అచంచలమైన విశ్వాసంతో దాదాపు 100% పోలింగ్‌లో పాల్గొన్నారు. అయితే, ఈ ఎన్నికల్లో అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం 0.07% వ్యతిరేక ఓట్లు. నియంత పాలనలో, ప్రాణాలకు తెగించి కిమ్‌ను వ్యతిరేకించిన ఆ ధైర్యశాలులు ఎవరనే దానిపై ఇప్పుడు అంతర్జాతీయంగా ఆసక్తికర చర్చ నడుస్తోంది. వారి క్షేమ సమాచారాలపై మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఈ ఎన్నికలు కేవలం ఓ బూటకమని, ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారని ప్రపంచ దేశాలు విమర్శిస్తున్నా.. తనకు ప్రజల నుంచి తిరుగులేని మద్దతు లభించిందని కిమ్ ఠీవిగా ప్రకటించుకున్నారు. ఈ చారిత్రాత్మక విజయంతో తన దేశంలోని 'ప్రత్యేకమైన ప్రజాస్వామ్యానికి' ఉన్న బలాన్ని ఆయన మరోసారి ప్రపంచానికి చాటిచెప్పారు.

# క్రమశిక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

అమరావతి: మొయినాబాద్ డ్రగ్స్ కేసు వ్యవహారం తెలుగుదేశం పార్టీలో పెను తుపాను సృష్టిస్తోంది. ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ పేరు ఈ కేసులో ప్రముఖంగా వినిపించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. క్రమశిక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో చంద్రబాబు ఈ అంశంపై స్పందిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. యువతను రాజకీయాల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పుట్టా మహేశ్ కు ఎంపీ టికెట్ ఇస్తే, ఆయన ఆ అవకాశాన్ని దుర్వినియోగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి డ్రగ్స్ పార్టీలకు వెళ్లడం క్షమించరాని తప్పని, ఇలాంటి వారి ప్రవర్తన వల్ల పార్టీ సమాధానం చెప్పుకోవాల్సి రావడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దురలవాట్లతో పార్టీ పరువు తీసే వారిని మోయాల్సిన అవసరం తెలుగుదేశం పార్టీకి లేదని చంద్రబాబు కుండబద్దలు కొట్టారు. టీటీడీ మాజీ చైర్మన్, ప్రస్తుత మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడైన మహేశ్... మంచి రాజకీయ నేపథ్యం ఉండి కూడా ఇలా ప్రవర్తించడం సరికాదని చంద్రబాబు హితవు పలికారు. ఇప్పటికే పార్టీ నుండి షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయని, ఐదు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించామని గుర్తు చేశారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే కఠినమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. నాయకులంతా ప్రజల్లో విశ్వసనీయతను కాపాడుకోవాలని, వ్యక్తిగత ప్రవర్తన విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు.

## మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్
# కేసుపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఈ కేసులో అరెస్టైన వారిలో ఎనిమిది మందికి నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. ఇందులో ముఖ్యమంత్రిగా తన ప్రమేయం ఏమీ లేదని స్పష్టం చేశారు. ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేశామని అన్నారు. ఏపీ ఎంపీ పుట్టా మహేశ్‌కు నిబంధనల మేరకు స్టేషన్ బెయిల్ వచ్చిందని తెలిపారు. 2028లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు రాబోవని జోస్యం చెప్పారు. 2029లో జమిలి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు ముందుగానే వస్తే సంతోషిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతకుముందు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఇతర నాయకులతో కలిసి ఆయన అధిష్ఠానం పెద్దలతో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు పరిచయం చేశారు.

# ఇరాన్‌పై అమెరికా భారీ దాడులు..

మొదటి పేజి తరువాయి

ఈ దాడుల్లో సుమారు 2,268 కిలోల బరువుండే అత్యంత శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులను ఉపయోగించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారికంగా ధ్రువీకరించింది. ఈ బాంబులు భూగర్భంలోని కాంక్రీట్ కట్టడాలను ఛేదించుకుని వెళ్లి, అక్కడ దాచి ఉంచిన నౌకా విధ్వంసక క్షిపణులను పూర్తిగా నాశనం చేశాయని తెలిపింది. అంతర్జాతీయ నౌకాయానానికి ఈ క్షిపణుల నుంచి ముప్పు పొంచి ఉందన్న కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే, ఈ విషయంలో మిత్రదేశాల నుంచి ఆశించిన మద్దతు లభించకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. "మాకు ఎవరి సహాయం అవసరం లేదు, ఒంటరిగానే ఇరాన్‌ను ఎదుర్కోగలం" అని ఆయన స్పష్టం చేశారు. ఫ్రాన్స్ వంటి దేశాలు ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొనడానికి నిరాకరించడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ దాడుల నేపథ్యంలో ప్రపంచ చమురు రవాణాలో 20 శాతం వాటా ఉన్న జలసంధి మార్చి మొదటి వారం నుంచే దాదాపు మూతపడింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో ఇంధన ధరలు భగ్గుమన్నాయి. అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్‌లోని రామత్ గన్ నగరంపై క్షిపణి దాడులు చేయగా, ఇద్దరు పౌరులు మరణించారు. మరోవైపు, ఇరాన్ నుంచి వస్తున్న డ్రోన్లు, క్షిపణులను యూఏఈ, కువైట్, బహ్రెయిన్ తమ రక్షణ వ్యవస్థలతో సమర్థవంతంగా కూల్చివేస్తున్నాయి. ఇరాన్ అణు కార్యకలాపాలను వేగవంతం చేయవచ్చన్న ఆందోళనల నడుమ అమెరికా తన దాడులను అణు ప్లాంట్ల సమీపంలోని క్షిపణి కేంద్రాలపైకి మళ్లించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పార్టీ ఎమ్మెల్యేలు,
# ఎమ్మెల్సీలు వ్యూహాత్మకంగా వ్యవహరించాలి

మొదటి పేజి తరువాయి

సీఎం అధిష్ఠానంతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. పార్టీ అభ్యర్థులుగా బరిలోకి దిగిన వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీలు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి విమర్శలకు తావివ్వకుండా రెండు స్థానాలను గెలుచుకోవడం పట్ల ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌లను వారు అభినందించారు. అనంతరం నూతన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని వెంటబెట్టుకుని రేవంత్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్.. ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వ్యూహాత్మకంగా వ్యవహరించాలని గతంలో జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్.. కేంద్ర మంత్రులతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో కూడా సమావేశమయ్యే అవకాశం ఉంది. మరోవైపు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సైతం ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరగనున్న ఆదివాసీ కాంగ్రెస్ కౌన్సిల్ సమావేశంలో ఆమె పాల్గొననున్నారు. తన పర్యటన ముగించుకుని సీఎం రేవంత్ రెడ్డి నేరుగా హైదరాబాద్ చేరుకుని అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## దివ్యాంగుల గౌరవం పెంచేలా
# ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుంది

అమరావతి: దివ్యాంగుల గౌరవం పెంచేలా ప్రజా ప్రభుత్వం కృషిచేస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభించారు. మంగళగిరి బస్ స్టేషన్ నుంచి పెనుమాక వరకు దివ్యాంగులతో కలిసి ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ ప్రయాణించారు. అనంతరం ఉండవల్లి నివాసంలో 'దివ్యాంగ శక్తి పథకం' లబ్ధిదారులతో జరిగిన ఆత్మీయ విందు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులను ఆత్మీయంగా పలకరించిన మంత్రి లోకేశ్, తన పక్కన కూర్చొన్న శివనాగరాజు, సౌభాగ్య, ఖాశీంబి, అన్నపూర్ణమ్మలతో మమేకమై మాటామంతీ కలిపారు. వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివ్యాంగుల గౌరవం పెంచాలని, వారిలో పట్టుదల ఎక్కువ అని అన్నారు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. వారి నుంచి ఎంతో నేర్చుకోవచ్చని అన్నారు. వికలాంగుల ఆత్మగౌరవం ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. సమాజంలో కూడా మహిళలను కించపరిచే పదాలను అందరూ విడనాడాలని, ఇందుకోసం తాను పోరాడుతున్నానని అన్నారు.

ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల

"కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశాం. ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేస్తున్నాం. ఇకపై ప్రతి ఉగాదికి జాబ్ కేలండర్ విడుదల చేసేలా చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు రావడం ద్వారా ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి కల్పన జరుగుతుంది. అందుకే అనేక కంపెనీలను రాష్ట్రానికి తీసుకువస్తున్నాం. మంగళగిరిలో ప్రభుత్వ భూమి లభ్యత చాలా తక్కువగా ఉంది. అందుకే కాజా వద్ద 75 ఎకరాల భూమి కొనుగోలు చేస్తున్నాం. మంగళగిరికి 4,5 ఐటీ కంపెనీలను తీసుకువస్తాం. సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తుంది" అని లోకేశ్ తెలిపారు.

అమెరికా వెళ్లడం నా జీవితంలో అత్యుత్తమ నిర్ణయం

స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని లోకేశ్ అన్నారు. స్త్రీలు ఎవరిపై ఆధారపడకూడదని అభిప్రాయపడ్డారు. ఇంటర్ తర్వాత అమెరికా వెళ్లడం తన జీవితంలో అత్యుత్తమ నిర్ణయమని తెలిపారు. అందుకే నా సొంత కాళ్లపై నిలబడగలిగానని, దాదాపు 8 ఏళ్లు నేను అమెరికాలో ఉన్నానని వెల్లడించారు. చదువుతో పాటు ఉద్యోగం చేశానని, దీంతో తనకు ఎంతో అవగాహన వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల యోగక్షేమాలను, ప్రభుత్వం నుంచి అందుతున్న లబ్ధిని ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ అందుకున్న తర్వాత ఐవీఆర్ఎస్ కాల్స్, సీఎం సందేశం వస్తున్నాయా అని వాకబు చేశారు. తమ పిల్లలకు ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రిని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వంలో అన్నివిధాల అండగా ఉంటామని మంత్రి లోకేష్ వారికి హామీ ఇచ్చారు. వారితో కలిసి ఫోటోలు దిగారు.

# మూసీ ప్రాజెక్టు
# రూ.1.5 లక్షల కోట్ల స్కామ్

మొదటి పేజి తరువాయి

ఈ అంశంపై శాసనసభలో అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ వైఖరిలో పారదర్శకత లేదని నిరసిస్తూ కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో కేటీఆర్ మాట్లాడుతూ.. మూసీ నది పునరుజ్జీవనానికి తమ పార్టీ వ్యతిరేకం కాదని, కానీ ప్రాజెక్టు పేరుతో జరుగుతున్న భారీ దోపిడీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధమైతే, దానిని ప్రభుత్వం వెంటనే బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. డీపీఆర్ లేకుండానే వేల ఇళ్ల కూల్చివేతకు, భూసేకరణకు ఎలా సిద్ధమవుతారని ప్రభుత్వాన్ని నిలదీశారు. కేటీఆర్ ఆరోపణలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు. ప్రాజెక్టుపై ఎలాంటి దాపరికం లేదని, కేటీఆర్ ఆరోపణలు నిరాధారమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రాజెక్టు మొదటి దశకు సంబంధించిన డీపీఆర్ పూర్తయిందని, దాని అంచనా వ్యయం రూ.6,500 కోట్ల నుంచి రూ.7,000 కోట్ల వరకు ఉంటుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వల్ల 1,435 నిర్మాణాలు ప్రభావితం అవుతాయని, తుది గణన జరుగుతోందని తెలిపారు. బఫర్ జోన్‌లో ఉన్న వారికి బదిలీ చేయగల అభివృద్ధి హక్కులు (టీడీఆర్) ఇస్తామని, భూసేకరణ, పునరావాసం 2013 చట్టం ప్రకారమే జరుగుతుందని హామీ ఇచ్చారు. అయితే, ప్రభుత్వ వాదనను కేటీఆర్ తోసిపుచ్చారు. ముఖ్యమంత్రి బహిరంగ సభల్లో రూ.1.5 లక్షల కోట్ల ప్రాజెక్టు అంటుంటే, సభలో మంత్రులు కేవలం రూ.7,000 కోట్లు అని చెప్పడంలోనే వైరుధ్యం కనిపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ గెజిట్ ప్రకారం 10,000 ఇళ్లు కూల్చివేస్తారని, 3,260 ఎకరాల భూమిని సేకరించనున్నారని పేర్కొన్నారు. సింగపూర్, పాకిస్థాన్ వంటి దేశాల్లో నిషేధానికి గురైన 'మెయిన్ హార్ట్' అనే కంపెనీకి డీపీఆర్ బాధ్యతలు ఎలా అప్పగించారని ఆయన ప్రశ్నించారు. 18 నెలలు పట్టే డీపీఆర్‌ను రెండు నెలల్లోనే ఎలా పూర్తి చేశారని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, స్పష్టమైన ప్రణాళిక కూడా లేదని, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి ఎలాంటి రుణం మంజూరు కాలేదని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ సమాధానంతో సంతృప్తి చెందని ఆయన, పారదర్శకత పాటించడం లేదని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు.

## పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమరానికి
# మమతా బెనర్జీ శంఖారావం

మొదటి పేజి తరువాయి

అందరినీ ఆశ్చర్యపరిచారు. అవినీతి ఆరోపణలు, పనితీరు సరిగా లేని వారిని పక్కనపెట్టి, 'క్లీన్ ఇమేజ్' ఉన్న కొత్త ముఖాలకు ప్రాధాన్యమిచ్చారు. మొత్తం 291 మంది అభ్యర్థులతో టీఎంసీ తొలి జాబితాను విడుదల చేసింది. ఈ ఎన్నికల్లో అత్యంత ఆసక్తికరమైన అంశం మమతా బెనర్జీ నియోజకవర్గం. ఆమె తన కంచుకోట అయిన భవానీపూర్ నుంచే బరిలోకి దిగుతున్నారు. అయితే, బీజేపీ కూడా దీదీని ఆమె సొంత నియోజకవర్గంలోనే కట్టడి చేయాలనే వ్యూహంతో, అక్కడ సువేందు అధికారిని రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. అలాగే ఆయన నందిగ్రామ్ నుంచి కూడా పోటీ పడుతున్నట్టు తెలుస్తోంది. దీంతో బెంగాల్ రాజకీయాల్లో భవానీపూర్ ఇప్పుడు కేంద్ర బిందువుగా మారింది. ఇక, టీఎంసీ ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేశారు. ఇందులో 50 మంది మహిళలు, 79 మంది షెడ్యూల్డ్ కులాల (రాజ), 17 మంది షెడ్యూల్డ్ తెగల (రా), 42 మంది ముస్లిం అభ్యర్థులకు చోటు కల్పించారు. మరోవైపు, టికెట్లు దక్కని పలువురు నేతలు బహిరంగంగానే అసమ్మతి వ్యక్తం చేస్తున్నారు. వీరిలో కొందరు బీజేపీలో చేరే అవకాశాలు కనిపిస్తుండటంతో బెంగాల్ రాజకీయాలు మరింత వేడెక్కాయి.

## 500 కోట్ల భోజనాలు: అక్షయపాత్రకు
# సీఎం చంద్రబాబు ప్రశంసలు

అమరావతి: అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మనస్ఫూర్తిగా అభినందించారు. సంస్థ 25 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో పాటు, 500 కోట్ల భోజనాలు అందించిన అద్భుతమైన మైలురాయిని చేరుకోవడంపై ఆయన ప్రశంసలు కురిపించారు. మానవసేవ ద్వారా, ముఖ్యంగా నిరుపేదలకు అండగా నిలవడం ద్వారా ఉత్తమ ప్రపంచాన్ని నిర్మించగలమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి సమక్షంలో రాష్ట్రపతి భవన్‌లో ఈ మైలురాయిని చేరుకోవడం అభినందనీయం. అక్షయపాత్ర సమాజానికి, ముఖ్యంగా పిల్లలకు అందిస్తున్న సేవలు ఎనలేనివి" అని పేర్కొన్నారు. పీఎం పోషణ్ వంటి కార్యక్రమాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో అన్నా క్యాంటీన్ల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు భోజనం అందించడంలో అక్షయపాత్ర కీలక భాగస్వామిగా ఉందని ఆయన గుర్తుచేశారు. దేశ భవిష్యత్తుకు పోషణ అందిస్తున్న ఈ సంస్థ సేవలు "సుపోషిత్, సుశిక్షిత్, వికసిత్ భారత్" నిర్మాణానికి దోహదపడుతున్నాయని చంద్రబాబు కొనియాడారు. భవిష్యత్తులోనూ అక్షయపాత్ర మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# ఆ ఉత్తర్వులు చూపిస్తే రాజీనామా



హైదరాబాద్: రాష్ట్ర మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం చూపిస్తే తాను తక్షణమే పదవికి రాజీనామా చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళా సంఘాలకు రూ.57 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చినట్లు మంత్రి సీతక్క చెప్పడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 28 నెలలు అవుతున్నా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ ఎగ్గొట్టిందని విమర్శించారు.

కాగితాలపైనే హామీలు

'మహిళలను కోటీశ్వరులను చేస్తామంటూ మభ్యపెడుతున్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదు? కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్ పెంపు, తులం బంగారం వంటి హామీలు అన్నీ కాగితాలపైనే మిగిలిపోయాయి. కేసీఆర్ కిట్ వంటి పథకాలను నిలిపివేయడం వల్ల తల్లీబిడ్డల సంక్షేమం దెబ్బతింటుంది. కేసీఆర్ పేరు ఇష్టం లేకపోతే రాహుల్‌గాంధీ కిట్ అని పేరు పెట్టి అయినా అమలు చేయండి. నిరుద్యోగులకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు పదే పదే అబద్ధాలు చెపుతున్నారు. వాస్తవానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం 11,921 ఉద్యోగాలే ఇచ్చింది. మిగిలినవన్నీ కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లే. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం యువతను మోసం చేస్తోంది. జాబ్ క్యాలెండర్‌లో జాబులు లేవు.. కేవలం తేదీలు మాత్రమే ఉన్నాయి. రైతులకు మూడు సీజన్లలో రైతు భరోసా ఎగ్గొట్టారు. డిసెంబర్‌లో ఇవ్వాల్సిన పెట్టుబడి సాయం పంటలు కోతకు వచ్చే టైంలో కూడా అందలేదు. ఇప్పుడు అసెంబ్లీ ఉందని అప్పుడిస్తాం.. ఇప్పుడిస్తాం అంటూ లీకులిస్తున్నారు. 22 లక్షల మంది కౌలు రైతులకు ఇచ్చిన హామీలను కూడా పూర్తిగా తుంగలో తొక్కారు. ఏ గ్రామంలోనైనా రుణమాఫీ 100 శాతం అమలు జరిగిందని నిరూపిస్తే ఆ ఊరికి వెళ్లి నా రాజీనామా అందజేస్తా..'అని కేటీఆర్ మరో సవాల్ చేశారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం..
# జిల్లాల్లో ఉరుములు, మెరుపుల వాన



హైదరాబాద్: తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక, హైదరాబాద్‌లో మంగళవారం అర్ధరాత్రి భారీ వర్షం కురిసింది. సిటీలోని పలుచోట్ల వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. రహదారులన్నీ జలమయమయ్యాయి. ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ నగరంలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బుధవారం తెల్లవారుజామున ఒంటి గంట నుంచి 2 గంటల సమయంలో వాన దంచికొట్టింది. నగర వ్యాప్తంగా మోస్తరు వర్షం కురిసింది. దీంతో ఉక్కపోత నుంచి ఉపశమనం లభించినట్లు అయింది. ఉరుములు, మెరుపులు మెరిశాయి. చల్లని గాలులు వీచడంతో పూర్తిగా వాతావరణం మారిపోయింది. అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, చింతల్, షాపూర్, జీడిమెట్ల, మహేశ్వరం, షాద్‌నగర్, శంషాబాద్, రాజేంద్రనగర్, బండ్లగూడ జాగీర్, బహదూర్‌పురా, కార్వాన్, కాటేదాన్, బార్కస్, చాంద్రయణగుట్ట, చార్మినార్, ఎల్బీ నగర్, సరూర్ నగర్, వనస్థలిపురం, దిల్‌సుఖ్‌నగర్, సంతోష్‌నగర్, చాదర్‌ఘాట్, కోఠి, నల్లకుంట, రాంనగర్, తార్నాక, హబ్సిగూడ, సికింద్రాబాద్, ఖైరతాబాద్, బేగంపేట్, పంజాగుట్ట, సోమాజిగూడ, మెహిదీపట్నంతో పాటు పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వికారాబాద్, వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోనూ వర్షం కురిసింది. అకాల వర్షానికి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మామిడి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈదురుగాలుల నేపథ్యంలో మామిడి కాయలు నేలరాలాయి. వరి ధాన్యం కూడా అక్కడక్కడ తడిసిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 22వ తేదీ వరకు వర్షాలు కొనసాగే అవకాశం ఉంది.

# ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి

అమరావతి: ఎమ్మెల్యేలు కార్యకర్తలు, ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాబోయే మూడు నెలల్లో సుపరిపాలనతో సానుకూల దృక్పథం మరింత పెరగాలని ఎమ్మెల్యేలకు సూచించారు. తిరుపతి జిల్లా నేతలు, అధికారులతో సీఎం చంద్రబాబు సుమారు 4 గంటలపాటు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. తన దగ్గరున్న వివిధ నివేదికలు, సర్వే రిపోర్టుల ఆధారంగా ఎమ్మెల్యేలు, నియోజకవర్గాలకు ర్యాంకులను సీల్డ్ కవర్‌లో అందించారు. తక్కువ ఖర్చుతో పూర్తి చేసే ప్రాజెక్టులకు వెంటనే నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సమావేశం చివర్లో ఎమ్మెల్యేలు ప్రస్తావించిన పలు సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేశారు. సమీక్షకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, కలెక్టర్, ఎస్పీ హాజరయ్యారు.

సీఎం ప్రధానంగా చర్చించిన అంశాలు

మండల స్థాయి సమస్యలు, తాగు, సాగునీటి ప్రాజెక్టులు, పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు, రోడ్లు, మున్సిపాలిటీల్లో ప్రధాన సమస్యలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే నిర్ణయాలు. ఏ ఎమ్మెల్యే ఎన్నిసార్లు పేదల సేవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు? ఎన్ని స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు? ఎన్ని ప్రజాదర్బార్లు పెట్టారు? ప్రెస్‌మీట్లు, సోషల్ మీడియాలో యాక్టివ్, వైకాపా తప్పుడు ప్రచారాలు తిప్పికొట్టడంలో ఎంత మేర పనిచేస్తున్నారు వంటి అంశాలపై స్పష్టమైన డేటాతో నివేదికలు. ఎమ్మెల్యేలతో పాటు వివిధ విభాగాల్లో జిల్లా అధికారుల పనితీరుపైనా నివేదికలు. ప్రభుత్వ విభాగాల పనితీరు, సిబ్బంది కొరత, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ, బస్సు సౌకర్యం, పారిశుద్ధ్యం, శాంతిభద్రతలు, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్‌లో నియోజకవర్గాల పనితీరు.

# ఇరాన్‌కు భారత్ మానవతా సాయం




ఢిల్లీ: అమెరికా-ఇజ్రాయెల్ దాడులతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌కు భారత్ మానవతా దృక్పథంతో అండగా నిలిచింది. యుద్ధం కారణంగా మందుల కొరతతో అల్లాడుతున్న ఆ దేశానికి అత్యవసర వైద్య సామాగ్రితో కూడిన తొలి విడత సాయాన్ని అందించింది. ఈ సహాయం ఇరాన్‌కు చేరినట్లు ఆ దేశ ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించింది. కష్టకాలంలో ఆదుకున్నందుకు భారత ప్రజలకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఫిబ్రవరి 28 నుంచి కొనసాగుతున్న దాడుల వల్ల ఇరాన్‌లో తీవ్రమైన మానవతా సంక్షోభం నెలకొంది. వేలాది మంది పౌరులు గాయపడగా, ఆసుపత్రుల్లో అత్యవసర మందులకు తీవ్ర కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో స్పందించిన భారత్, తొలి విడత వైద్య సామాగ్రిని పంపింది. ఈ సహాయాన్ని అక్కడి 'ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ' అందుకుంది. ఈ విషయాన్ని న్యూఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం బుధవారం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. "భారత ప్రజలు పంపిన తొలి విడత వైద్య సాయం ఇరానియన్ రెడ్ క్రెసెంట్ సొసైటీకి చేరింది. దయార్ద్ర హృదయులైన భారత ప్రజలకు మా హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొంది. ఇరాన్‌లోని పౌరులకు మానవతా సాయం అందించే విషయంపై చర్చలు జరుపుతున్నట్లు భారత విదేశాంగ శాఖ కొద్ది రోజుల క్రితమే ప్రకటించింది. ఆ చర్చలు ఫలించి, ఇప్పుడు సాయం చేరడం గమనార్హం. భారత్‌తో పాటు చైనా, అజర్‌బైజాన్, రష్యా వంటి దేశాలు కూడా ఇరాన్‌కు సహాయాన్ని అందిస్తున్నాయి. యుద్ధం కారణంగా చిక్కుకుపోయిన భారతీయులను సురక్షితంగా తరలించేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

# పార్టీలకతీతంగా ప్రగతి పరుగులు

అమరావతి: విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ(జీవీఎంసీ) పాలకవర్గం గడువు ముగియడంతో వైఎస్సార్ సీపీ హయాంలో విశాఖ సాధించిన ప్రగతి మరోసారి తెరపైకి వచ్చింది. 2021 ఏప్రిల్ నుంచి 2025 ఏప్రిల్ వరకు నాలుగేళ్ల పాటు మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన గొలగాని హరి వెంకటకుమారి హయాంలో నగరం అనేక రంగాల్లో అభివృద్ధిని సాధించింది. ఎలాంటి రాజకీయ పరిజ్ఞానం లేని విద్యావేత్త అయిన బీసీ సామాజికవర్గానికి చెందిన మహిళను, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నగర ప్రథమ పౌరురాలిగా ఎంపిక చేయడం విశాఖ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయానికి నాంది పలికింది. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం, ప్రజలకు అండగా నిలుస్తూనే నగరాన్ని ప్రగతి పథంలో నడిపించింది. ముఖ్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వ సహకారంతో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశారు. దశాబ్దాలుగా పాతనగరం వాసులను వేధిస్తున్న ఇరుకు రోడ్ల కష్టాలకు చెక్ పెడుతూ, జగదాంబ జంక్షన్ నుంచి పాత పోస్టాఫీసు వరకు రోడ్డు విస్తరణ పనులను విజయవంతంగా పూర్తి చేసి వారి చిరకాల స్వప్నాన్ని నెరవేర్చారు. అంతర్జాతీయ సదస్సులకు వేదికైన విశాఖను సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రధాన కూడళ్లను విద్యుత్ దీపాలు, వాటర్ ఫౌంటైన్లతో ఆకర్షణీయంగా మార్చారు. బీచ్‌లను సుందరంగా మార్చారు. రూ.2.3 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో జగదాంబ జంక్షన్‌లో 20 మీటర్ల క్లాక్ టవర్‌ను నిర్మించారు. పచ్చదనంతో నగరానికి కొత్త అందాలు అద్దారు. మూలకు చేరిన శివాజీ పార్కును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం, స్వర్ణభారతి ఇండోర్ స్టేడియానికి రూ.16.90కోట్లతో నూతన హంగులు తీసుకురావడం పాలకవర్గ పనితీరుకు నిదర్శనంగా నిలిచాయి.



సమగ్రాభివృద్ధే లక్ష్యంగా.. : కేవలం సుందరీకరణకే పరిమితం కాకుండా, ప్రజల కనీస అవసరాలను తీర్చడంలో జీవీఎంసీ వైఎస్సార్ సీపీ పాలకవర్గం విశేష కృషి చేసింది. మధురవాడ జోన్2 భూగర్భ మురుగునీటి వ్యవస్థకు ఏకంగా రూ.553 కోట్లు, రోడ్ల నిర్వహణ, గుంతల పూడ్చివేతకు రూ.770 కోట్లు, సామాజిక భవనాల నిర్మాణం, నిర్వహణకు రూ.700 కోట్లు, మురుగునీటి కాలువల నిర్మాణానికి రూ.159 కోట్లు, 24 గంటల మంచినీటి పథకానికి రూ.140 కోట్లు కేటాయించి నగర మౌలిక రూపురేఖలను మార్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం నాడునేడు ద్వారా నగరంలోని ప్రభుత్వ పాఠశాలలు, పబ్లిక్ హెల్త్ సెంటర్లను కార్పొరేట్ స్థాయిలో ఆధునికీకరించి పేదలకు మెరుగైన విద్య, వైద్యాన్ని చేరువ చేశారు. సింహాచలం వచ్చే భక్తుల కోసం మౌలిక వసతుల కల్పనతో పాటు అడవివరం రోడ్డును విస్తరించారు. ఈ మేరకు భూములు, ఇళ్లు కోల్పోయిన వారికి టీడీఆర్ బాండ్లు అందజేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకున్నారు.

పార్టీలకతీతంగా ప్రగతి పరుగులు

కుల, మత, పార్టీలకతీతంగా అందరినీ కలుపుకుపోతూ.. పారిశుధ్య నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా పగలు, రాత్రి అనే తేడా లేకుండా మేయర్ స్వయంగా పర్యవేక్షించడం నగర స్వచ్ఛతకు ఎంతో దోహదపడింది. నగర ప్రథమ పౌరురాలిగా ఇద్దరు రాష్ట్రపతులు, ఉపరాష్ట్రపతులకు, ముఖ్యమంత్రికి ఆతిథ్యం ఇవ్వడంతో పాటు ఐదుగురు కమిషనర్లు, ఒక స్పెషలాఫీసర్‌తో సమన్వయం చేసుకుంటూ హుందాగా పరిపాలన సాగించారు. మొత్తంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్గనిర్దేశంలో, మేయర్ హరి వెంకటకుమారి నేతృత్వంలో నగరం ఆ నాలుగేళ్లలో ప్రశాంతంగా.. అభివృద్ధిలో దూసుకుపోయిందని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

## అనుమానస్పద వ్యక్తి ఆకలితీర్చి నా ఆర్.కే.పురం యూవత

-అభినందనలు తెలిన సర్పంచ్ మోతి వీరస్వామి



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 17 : కారేపల్లి మండలం రేగులగూడెం పంచాయతీ రామకృష్ణాపురం గ్రామం నందు మంగళవారం సాయంత్రం వేళ సుమారు 8:30 గంటల సమయంలో గుర్తు తెలియనీ వ్యక్తి గ్రామంలో అర్ధ నగ్నంగా తిరుగుతూ గ్రామ ప్రజలను కలవరపెట్టడం జరిగింది. సదరు వ్యక్తిని గ్రామ యూవకులు ప్రశ్నించగా ఆ వ్యక్తి తనది కలకత్తా అనీ మేము తొమ్మిది మందిమి వచ్చామని మార్గం మధ్యలో తప్పిపోయినాను అంటూ వివరణ ఇవ్వడం జరిగింది. అయినాను ఏ మాత్రం కంగారు పడకుండ గ్రామ యూవత ఎవ్వరైతేనేం తర్వాత సంగతి ముందు ఆకలితో ఉన్నాడు అనీ గ్రహించి కడుపునిండా అన్నపెట్టి , వాంటిపైకి చొక్కాను దారింపజేసి అనుమానిత వ్యక్తి నీ స్థానిక కారేపల్లి పోలీస్ స్టేషన్ లో రక్షక భాటులకు అప్పాజెప్పడం జరిగింది . పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆర్. కే పురం యూవత చేసిన మంచి పనికి అభినందనలు తెలిపి, ప్రతీ ఒక్కరూ అనుమానిత వ్యక్తులపట్ల దురుచితన్నగా ప్రవర్తించ కుండా వెంటనే 100 డైల్ చెయ్యడం గానీ నేరుగా తమకు అప్పచెప్పడం చెయ్యాలని ప్రజలకు వి జ్ఞప్తి చేసినారు . ఈ రోజుల్లో అనుమానిత వ్యక్తులను నమ్మవద్దు అన్న భిన్న అభిప్రాయం ఉన్నప్పటికీ , ఏమాత్రం మిస్ భీహేవియర్ చెయ్యకుండా మానవత్వం తో ఆలోచిపజేసి కడుపునిండా అన్నం పెట్టినటువంటి రామకృష్ణాపురం గ్రామ యూవకుల మంచితనానికి గ్రామ పంచాయతీ సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు అడ్డగోడ ఐలయ్య , గ్రామ పంచాయతీ , కారేపల్లి మండల ప్రజలు హర్షన్నీ వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో పిట్టల మధు, అడపా కోటయ్య, పిట్టల నాగేశ్వరరావు, ఎల్లిబోయిన రామారావు, పిట్టల కార్తీక్, చింతకాయల వీరయ్య, దాడిదల సంతోష్, పిట్టల కళ్యాణ్, వంశీ చింతకాయల రాకేష్ (రాఖీ ), అడపా సూర్య ప్రకాష్ , తదితరులు పాల్గొన్నారు .

## 40 సంవత్సరాలుగా సాగు చేసుకున్న భూమిపై అధికారులే న్యాయం చేయాలని

విలేకరుల సమావేశంలో బాధిత రైతులు కొప్పుల రామారావు, జగదీష్ లు డిమాండ్ చేశారు



కుత్బుల్లాపూర్ మార్చి 18( లోకల్ గైడ్ ప్రతినిధి)40 సంవత్సరాలుగా సాగు చేసుకున్న భూమిపై అధికారులే న్యాయం చేయాలని విలేకరుల సమావేశంలో బాధిత రైతులు కొప్పుల రామారావు, జగదీష్ లు డిమాండ్ చేశారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తండ్రి వారసత్వంగా వచ్చిన ఆరు ఎకరాల భూమిని 40 సంవత్సరాల సాగు చేసుకుంటున్న భూమిని మా ఆక్రమం ఆక్రమించేందుకు పుట్ర చేస్తున్నారని బాధ్యత రైతు కొప్పుల రామారావు జగదీష్ వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు ఖమ్మం జిల్లా రూరల్ మండలం మంగా మంగళ గూడెం భూమి గ్రామ సర్వేనెంబర్ 843, 84 6 వారసత్వం గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని వారు తెలిపారు భూమిని ఆక్రమించుకునేందుకు కుట్రలు చేస్తున్నారని, మా అన్నయ్యలు అట్టి భూమిని ఆక్రమంగా ఆక్రమించుకునేందుకు కుట్ర చేస్తున్నారని అవసరమైతే బంధుత్వాన్ని వదిలి దారులు చేసేందుకు కూడా వెనకడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అదే భూమికి రిజిస్ట్రేషన్ చేయించారని అటు రిజిస్ట్రేషన్ అధికారులు గుర్తించి కొప్పుల నాగేశ్వరరావు మందలించి అట్ రిజిస్ట్రేషన్ రద్దు చేశారని తెలిపారు జిల్లా అధికారులు స్పందించి కష్టపడి సాగు చేసుకుంటున్నా భూమిని తమకు అప్పగించాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు

## చిన్న వయసులోనే సుమారు 150-200 ల నాట్య ప్రదర్శనలకి బిరుదులు సాధించిన కౌస్తుభ,కృష్ణ నయన






కుత్బుల్లాపూర్ మార్చి 18 (లోకల్ గైడ్ ప్రతినిధి)గత 7 సంవత్సరాలుగా నిరంతరం సాంస్కృతిక సేవలో ముందంజలో నిలుస్తూ, కళలను ప్రోత్సహిస్తూ విశేష సేవలు అందిస్తున్న శ్రీ రాగ రమ్య కల్చరల్ అండ్ సోషల్ ఆక్టివిటీస్ సంస్థలి మరోసారి ప్రతిభావంతులైన చిన్నారులను ప్రపంచానికి పరిచయం చేసింది. ముఖ్యంగా ఒకే మహిళ ఆధ్వర్యంలో నిరంతరంగా ఈ సంస్థను నడపడం ఆమె అంకితభావానికి నిదర్శనం.ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో బాల ప్రతిభలు లిచిరంజీవి కొమరగిరి దుర్గ శ్రీ కౌస్తుభలి మరియు లిచిరంజీవి కొమరగిరి కృష్ణ నయన శ్రీ మౌక్తుకలి తమ అద్భుత కూచిపూడి నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. చిన్న వయస్సులోనే వారి అభినయం, నృత్య నైపుణ్యం అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా కౌస్తుభకు " నృత్య నందిని", కృష్ణ నయనకు " నాట్య సుధా " అనే ప్రతిష్టాత్మక బిరుదులను ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు శ్రీ రాగ రమ్య కల్చరల్ అండ్ సోషల్ ఆక్టివిటీస్ ఆర్గనైజేషన్. ఈ బిరుదులు వారి ప్రతిభకు గుర్తింపుగా నిలిచాయి.ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయం ఏమిటంటే, ఈ చిన్నారులు ఒకటిన్నర సంవత్సరం వయస్సు నుంచే నృత్య ప్రదర్శనలు ప్రారంభించి, ఇప్పటివరకు 150 నుండి 200 వరకు వివిధ వేదికలపై ప్రదర్శనలు ఇస్తూ తమ కళా ప్రతిభను చాటుకున్నారు.ఈ ఇద్దరు బాలికలకు వారి తల్లి శ్రీమతి పూర్ణిమ మొదటి గురువుగా నిలిచారు. కూచిపూడిలో ఎంఏ,యక్షగానంలో డిప్లొమా పూర్తి చేసిన ఆమె తన అనుభవంతో పిల్లలను తీర్చిదిద్దుతున్నారు.శ్రీ రాగ రమ్య కల్చరల్ అండ్ సోషల్ ఆక్టివిటీస్ సంస్థలి కళల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, సామాజిక సేవలో కూడా రాణిస్తూ,దేశవ్యాప్తంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు, వేదికలు ఏర్పాటు చేస్తూ కొత్త ప్రతిభలను వెలికితీస్తోంది. ఈ సంస్థ ద్వారా అనేక మంది కళాకారులు గుర్తింపు పొందడం విశేషం.కళలను పరిరక్షించడం మాత్రమే కాకుండా, యువతలో సాంస్కృతిక విలువలను పెంపొందించడం, భారతీయ సంప్రదాయాలను నిలబెట్టడం వంటి లక్ష్యాలతో ఈ సంస్థ విశేషంగా పనిచేస్తోంది.ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, కళారంగానికి కొత్త దారులు చూపిస్తున్న ఈ సంస్థ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని, ఇంకా అనేక మంది కళాకారులను ప్రపంచానికి పరిచయం చేయాలని ఆశిస్తున్నాము.

## అక్రమ మట్టి తరలిస్తున్న టిపర్లకు బ్రేక్ వేసిన గ్రామస్తులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 18 : కారేపల్లి మండలం గుట్టకింద గుంపు గ్రామ శివారులో ఉన్న గంగాదేవి గుట్టను అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని యాదేచ్చగా తరలిస్తున్న 4 టిప్పర్ లారీలను ఖమ్మం జిల్లా మైనింగ్ ఏ డీ సాయినాథ్ స్వాధీనం చేసుకున్నారు. గంగాదేవి అడవి గుట్టను కొన్ని రోజులుగా జే సీ బీ లతో భారీగా తవ్వకాలు జరిపి మట్టిని యాదేచ్చగా దండుకొని ముడుపులు గట్టుకుంటున్నారు. గ్రామస్తుల ఆరోపణల ఫిర్యాదు అందగా మైనింగ్ ఏ డీ సాయినాథ్ టిప్పర్ లను స్వాధీనం చేసుకొని, స్థానిక కారేపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి, నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బానోత్ వెంకట్రావు కు పలువురు నేతలు ఘనంగా నీవాళ్లు

## -నగదు వితరణ







ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 18 : సింగరేణి మండలం దుబ్బతండా గ్రామ పంచాయతీ మేకలతండా గ్రామం నందు బానోత్ వెంకట్రావు ( కొండి ) మరణంతో గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి . సరిగ్గా జనవరి 17, 2026 నా వెంకట్రావు భార్య కొండమ్మ ఆరోగ్య రీత్య మరణించాగా కుటుంబ సభ్యులు ఇంటి ఆడదిక్కును కోల్పోయినం అన్నా బాధలో నుండి ఇప్పుడిప్పుడే బైటకు వస్తున్న తరుణంలో వెంకట్రావు కూడా రెండు నెలలా లోపే మరణించడం అటూ కుమారుడు పవన్ కళ్యాణ్ , గ్రామ పంచాయతీ ప్రజలు, బంధువులు కన్నీటి రోధనలతో మిన్నంటినై . ఈ దూరదృష్టకరమైన సంఘటన అటూ కారేపల్లి మండలం లో వివిధ పార్టీ లా రాజకీయ నాయకులున్ని సైతం కన్నీటి నీ తెప్పించే విధంగా ఉన్నా హృదయ విధారక సంఘటన . వెంకట్రావు (కొండి ) వృత్తి రీత్య మేకలతండా హాస్టల్ లో వంట సెక్షన్ లో పనిచేస్తూ ఉంటాడు . ఈ మరణ వార్త తెలుసుకున్న హాస్టల్ వార్డెన్ , తోటి అధ్యాపక సిబ్బంది తో వెంకట్రావు భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా పూల మాలతో నీవాళ్లు అర్పించి, కుమారుడు పవన్ కళ్యాణ్ కు మనోధైర్యాన్ని చేకూర్చి 5,000 / రూపాయల నగదును వితరణ గా అందజేసినాడు.

### ఎల్ ఐ సీ రమేష్ నగదు వితరణ :

మేకలతండా గ్రామ నివాసీ భూక్యా రమేష్ నాయక్ (ఎల్ ఐ సీ ) ఆపద ఉందంటే క్షణల్లో ముందుండి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని , ఇస్తూ ప్రతీ ఒక్క కుటుంబానికి అండగా ఇంటి పెద్ద కొడుకుల ఎంతో అంతా నగదును అందజేయడం జరుగుతుంది. అదే క్రమంలో వెంకట్రావు (కొండి ) మరణ వార్త విన్న క్షణంలోనే కొండి పార్థివా దేహాన్ని సందర్శించి కుమారుడు పవన్ కళ్యాణ్ కన్నీళ్లు చూసి తనుకూడా కన్నీటిని ధీగా మింగుతూ పవన్ ను హోదార్చి మోనోధైర్యాని నింపినాడు .కొండి దహన సంస్కార్ణకై ఎల్ ఐ సీ రమేష్ 3,000 / వేల రూపాయలను అందజేసినాడు.

### కొండికీ " ఇమ్మడి "ఘనంగా నీవాళ్లు :

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కారేపల్లి మండల ప్రధాన అనుచరుడు ప్రజల గుండెల్లో చేరగని ముద్రని సంపాదించుకున్న ఇమ్మడి తిరుపతి రావు , మాజీ దుబ్బతండా సర్పంచ్ పొంగులేటి అనుచరుడు సంతోష్ నాయక్ మేన మామా అయినా వెంకట్రావు పార్థివా దేహాన్ని సందర్శించి ఘనంగా నీవాళ్లు అర్పించినాడు. పవన్ కళ్యాణ్ , సంతోష్ కు మనోధైర్యాన్ని అందించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసినాడు. ఈ కార్యక్రమం లో ఆవుల కృష్ణ సాగర్ ( నూడిల్స్ పాయింట్ ), భూక్యా మోహన్, ఆర్ యం పీ భాష , భూక్యా గణేష్ నాయక్, రవీందర్, హనుమా, రాందాస్ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## వేంసూరు మండలం - కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ పరిశీలన ......



సత్తుపల్లి:లోకల్ గైడ్ :కల్లూరుగూడెం పామాయిల్ ఫ్యాక్టరి నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి పరిశీలించిన .... రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ . సుమారు 100 కోట్ల రూపాయల వ్యయం తో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుంది అని తెలిపారు.. సుమారు ఇప్పటివరకు 60% పనులు పూర్తి కావస్తున్నాయి అని తెలిపారు.. ఆధునిక నూతన మలేషియా టెక్నాలజీ తో నిర్మాణం జరుగుతుంది అని తెలిపారు.. వేంసూరు మండల రైతులకు పంటలు ద్వారా ఎంతో ఆదాయం వస్తుంది అని తెలిపారు.. వేంసూరు మండలం లో మరియు కల్లూరుగూడెం ప్రాంత పరిసరాల్లో భూములు రేటు బాగా పెరిగాయి అని రైతులు సంతోషం గా వున్నారు అని తెలిపారు.. పామాయిల్ ఫ్యాక్టరీ వలన



ఏటువంటి కాలుష్యం జరగకుండా టెక్నాలజీ వాడాలి అని కాంట్రాక్టర్ కు సూచించారు.. లూరు గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ వలన ఉద్యోగ అవకాశాలు మరియు రోజువారి పనులు వేతనం దొరుకుతుందని తెలియజేశారు... అతి త్వరలో వింసూరు మండలంకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందుతాయని వేంసూరు మండలం పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయని తెలియజేశారు . రాగమయి దయానంద్ ఈ సందర్భంగా రైతులందరూ తరపున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , ఉప ముఖ్య మంత్రి శ్రీ బట్టి , రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు... డాక్టర్ మట్టా దయానంద్ . ఈ కార్యక్రమం లో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు సోమిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ గొర్ల సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు వెల్ది జగన్ మోహన్ రావు, గంగాధర్ రావు, కుక్కపల్లి శ్రీను, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ సంబంధిత అధికారులు మరియు వెంసూరు మండల గ్రామ సర్పంచులు, రైతు సోదరులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు....

## సన్న బియ్యం స్టాక్ పంపిణీ సకాలంలో జరిగేలా చూడాలి.. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

బఫర్ గోదాంలకు అలాట్మెంట్ చేసిన జిపిఓలు, సంబంధిత అధికారులతో బియ్యం స్టాక్ పంపిణీపై సమీక్షించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, మార్చి -18: లోకల్ గైడ్ :సన్న బియ్యం స్టాక్ పంపిణీ సకాలంలో జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, బఫర్ గోదాంలకు అలాట్మెంట్ చేసిన జిపిఓలు, సంబంధిత అధికారులతో 3 నెలల బియ్యం స్టాక్ పంపిణీపై సమీక్షించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి జూన్- 2026 వరకు గల 3 నెలల రేషన్ ను ఒకేసారి అందించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. మూడు నెలల రేషన్ సరఫరాకు సంబంధించి 12 బఫర్ గోదాములకు 12 మంది జిపిఓ లను ఇంచార్జి లుగా నియమించడం జరిగిందని, 3 నెలల రేషన్ లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు వీలుగా రేషన్ షాపుల వారీగా స్టాక్ పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు.బఫర్ గోడౌన్ నుంచి స్టేజి 1 ద్వారా ఎం.ఎల్.ఎస్. పాయింట్ లకు రేషన్ సరఫరా సకాలంలో పంపిణి చేయాలని, మన జిల్లా అవసరాలకు 25 వేల మెట్రిక్ టన్నులు, ఇతర జిల్లాల కోసం పంపిణి చేసే బియ్యం క్వాంటిటి కూడా సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. బియ్యం పంపిణీ ప్రతి రోజూ ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని అన్నారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలింపు కూడా ఉదయం 9 గంటలకు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. హమాలీలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇంచార్జి, స్టేజి 1 కాంట్రాక్టర్, గోడౌన్ ఇంచార్జి లు, జిపిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ నిరుపేదలకు చేయూత - విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ

-సర్పంచ్ జీ. కృష్ణవేణి -వీరబాబు





ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 18 : కారేపల్లి మండలం పేరేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ కృష్ణవేణి వీరబాబు పలు రకాల అభివృద్ధి పనుల్లో ముందడుగు వేస్తూ గ్రామ పంచాయతీ ప్రజల గుండెల్లో చేరగని ముద్ర గా నిలుస్తున్నారు . అదేసేవా దృక్పథం తో బుధవారం నాడు గ్రామంలో ఘనంగా రిచ్ ఔట్ లైఫ్ సెంటర్ సోషల్ ఎన్ జీ ఓ సంస్థ తరఫున గ్రామానికి చెందిన నీరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది . అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ , జియామెట్రీ బాక్సులు అందజేసి విద్యార్థుల్లో చదువు పై ఆసక్తిని పెంపొందించేలా ప్రోత్సహించారు . అలాగే ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టి , గ్రామ అభివృద్ధి కై కొనసాగాలని గ్రామ ప్రజలు సర్పంచ్ కృష్ణవేణి వీరబాబు కు అభినందనలు తెలిపినారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్ , వార్డ్ సభ్యులు నాగమణి , శారద , మలక్ , పాఠశాల హెడ్ మాస్టర్ , అంగన్‌వాడీ టీచర్, సిబ్బంది , గ్రామ పెద్దలు , వివిధ పార్టీలా నాయకులు పాల్గొన్నారు.

## వందేమాతరాన్ని అవమా మించిన మజ్లిస్ ఎమ్మెల్యే లను భర్తరఫ్ చేయాలి రఘువీర్ యాదవ్



నారాయణపేట మార్చి 18లోకల్ గైడ్,: అసెంబ్లీ సమావేశం ప్రారం భంలో జాతీయ గేయం వందేమాతరం ఆలాపించే సమయంలో బయటకు వెళ్లి వందే మాతర గీతాన్ని అవ మానించిన ఎంఐఎం ఎమ్మె ల్యేలను బర్తరఫ్ చేయాలనీ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రక టనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు 150 సంవ త్సరాల వందేమాతర చరిత్ర సందర్భంగా అసెంబ్లీ సమా వేశాల ప్రారంభంలో వందేమా తర గీతాన్ని ఆలపించి అసెం బ్లీ సమావేశాలు ప్రారంభిం చాల్సి ఉంది.కానీ తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారం భంలో వందే మాతర గీతం ఆలపిస్తుండగా అదే సమ యంలో కేంద్ర ప్రభుత్వ ఆదే శాలకు వ్యతిరేకంగ మజ్లిస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీని బహిష్కరించి బయటకు వెళ్లి పోవడం కేంద్ర ప్రభుత్వం నిర్ణ యాలను, జాతీయ భావన ను వ్యతిరేకించడం దేశ చట్టాలను అవమానించ డమేననిఅన్నారు.శాసనసభా స్పీకర్ వెంటనే స్పందించి మజ్లిస్ శాసనసభ్యుల ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రధాని ఖేల్ సంసద్ క్రీడలను విజయవంతం చేయాలి:బి జె వి ఎం అద్యక్షుడు మణిశంకర్



నారాయణపేట మార్చి18:లోకల్ గైడ్,భారతదేశపు అతిపెద్ద క్రీడా వేదిక " ప్రధానమంత్రి ఖేల్ సంసద్ మహోత్సవ్ " వచ్చేనెల ఏప్రిల్ 9 నుండి 24 తేదీ వరకు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్,వార్డువైజు టోర్నమెంట్లు నిర్వహించ బడతాయనీ నారాయణపేట పట్టణ బి జె వై ఎం అధ్యక్షుడు మణిశంకర్ తెలిపారు.బుధవారం ఆయన పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, కౌన్సిలర్ కమలాపూర్ ప్రభా కర్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతు దేశమంతటా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న యువకులు ఆసక్తిగల క్రీడల్లో నైపుణ్యత గల మట్టిలో మాణిక్యాలను వెతికి తీయా లనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభు త్వం చొరవతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ డీకే అరుణమ్మ ఈ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింద న్నారు. దేశమంతా నిర్వహిం పబడే ఈ క్రీడల ద్వారా మం చి ప్రదర్శన ను కనబరిచే క్రీడాకారులను ఎంపిక చేసి వారిని జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీలకు పంపి రాబోవు 15 సంవత్సరాల కాలంలో ఒలం పిక్స్ లాంటి ప్రపంచ స్థాయి క్రీడాకారులను మన దేశం తరపున ఆడించి తదితర క్రీడాల్లో భారత్ సత్తా చాటాల నేదే ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. నారాయణపేట పట్టణంలో తదితర క్రీడల్లో ఆసక్తిగల యువకులు క్రీడాకారులు ఈనెల 24వ తేదీ వరకు ఇట్టి కార్యక్రమ సంబంధిత క్యూఆర్ కోడ్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకొని క్రీడల్లో పాల్గొని విజయవం తం చేయాలని కోరారు.

## ఆలయాల్లో అమావాస్య శోభ...అన్నదానాలు



నారాయణపేట మార్చి 18లోకల్ గైడ్,నారాయణపేట పట్టణం లోని వివిధ ఆలయాల్లో బుధ వారం అమావాస్య సందర్భం గా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.పట్టణంలోని అయ్యప్పస్వామిఆలయంలో,తాయమ్మదేవి ఆలయంలో, అలాగే శక్తి పీఠం అమ్మవారి ఆలయంలో భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా ఆలయా ల్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంనిర్వహించారు.శక్తి పీఠం లో కోడ్లి పార్వతమ్మ జ్ఞాపకార్థము విజయలక్ష్మి ఉమాకాంత్, శశికాంత్ వారి కుటుంబ సభ్యులు శక్తి పీఠంలో అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.

## మక్తల్ నియోజక వర్గం గ్రాముల రోడ్లకు మహర్దశ

### కోటి55లక్షల నిధులు

### మంజూరు చేసిన ఎంపీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



నారాయణపేట మార్చి 18:లోకల్ గైడ్,:మక్తల్ నియోజకవర్గం లోని నర్వ,ఉట్కూర్,మక్తల్,మాగనూర్, కృష్ణా మండలాలకు ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లు వేయడానికి అడిగిన వెంటనే కోటి 55 లక్షల నిధులను పాలమూరు ఎంపీ డి కే అరుణ మంజూరు చేయించారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి తెలిపా రు.ఈ సందర్భంగా ఆయన ఎంపీ డి కే అరుణ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ పనులను వీలైనంత త్వరలో పూర్తిచేయించాలని,పూర్తయిన సీసీ రోడ్లకు వెంటనే నిధు లు విడుదల చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారని తెలిపారు.సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఇచ్చిన మాటను నిలబెట్టుకు ని మక్తల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు కలిపి సీసీ రోడ్లు వేయడానికి రెండు కోట్ల రూపాయలకు పైగా విడుదల చేసిన అరుణమ్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గీతంలో ముగిసిన పౌర రక్షణ వాలంటీర్ల శిక్షణ

-విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు గుర్తింపు కార్డు, ప్రశంసా పత్రాల ప్రదానం





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వారం రోజుల పాటు నిర్వహించిన పౌర రక్షణ వాలంటీర్ల శిక్షణా కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ శాఖల సహకారంతో, తెలంగాణ అగ్నిమాపక విపత్తు స్పందన అత్యవసర, పౌర రక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైమానిక దాడులు, రసాయన సంఘటనలు, అణు ధార్మికత పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల వంటి అత్యవసర పరిస్థితులలో సమర్థవంతంగా స్పందించడాని కి అవసరమైన నైపుణ్యాలను ఈ ఆచరణాత్మక శిక్షణ ద్వారా ఇందులో పాల్గొన్న విద్యార్థులకు అందించారు. సహాయక చర్యలు, అగ్నిమాపక పద్ధతులు, ప్రథమ చికిత్స, జన సమూహ నిర్వహణ, సహాయక సామగ్రి పంపిణీలో అనుసరించాల్సిన వ్యూహాలపై వాలంటీర్లు ఆచరణాత్మక శిక్షణ పొందారు. సంక్షోభ పరిస్థితులలో సువ్యవస్థితమైన, సకాలంలో స్పందించేలా తీర్చిదిద్దడంతో పాటు పోలీసు శాఖ, అగ్నిమాపక సేవలు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) వంటి కీలక అత్యవసర ప్రతిస్పందన సంస్థలతో సమన్వయం చేసుకునేందుకు కూడా విద్యార్థి స్వచ్ఛంద సేవలకు మార్గదర్శనం చేశారు. తక్షణ సహాయం అందించగల శిక్షణ పొందిన కమ్యూనిటీ వాలంటీర్ల బలమైన నెట్ వర్కును నిర్మించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని, తద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడటానికి, నష్టాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని శిక్షణను పర్యవేక్షించిన ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన గీతం విద్యార్థి స్వచ్ఛంద సేవకులకు, జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా విలువైన గుర్తింపు కార్డు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ విశిష్టమైన, ప్రభావవంత మైన శిక్షణా కార్యక్రమంలో భాగమైనందుకు గీతం విద్యార్థులు ఒకింత గర్వాన్ని, సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమాన్ని మార్చి 12న గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, సంగారెడ్డి జిల్లా అగ్నిమాపక శాఖాధికారి బి.నాగేశ్వరరావు, పఠాన్ చేరు అగ్నిమాపక శాఖాధికారి కె.వి. నాగేంద్ర, ఇతర అధికారుల, సిబ్బంది సమక్షంలో లాంఛనంగా ప్రారంభించిన విషయం విదితమే.

## గీతంలో ఘనంగా జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవం





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ప్రొఫెసర్ ఎం.ఎల్. ష్రాఫ్ 124వ జయంతి సందర్భంగా జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. 'ఔషధశాస్త్రంలో కృత్రిమ మేధస్సు' అనే ఇతివృత్తంతో కార్యక్రమం జరిగింది. ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ సిస్లా రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, ఫార్మసిస్టులు సంప్రదాయాలకు అతీతంగా ఆలోచించి, అంతర్-విభాగ అభ్యసనంతో వినూత్న దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఆత్మీయ అతిథి సాయి లైఫ్ సైన్సెస్ డాక్టర్ వంశీ మాడుగుల ఫార్మాస్యూటికల్ పరిశోధనలో ఏఐ పాత్ర, డీఎంపీకే ప్రాముఖ్యత, డ్రగ్ అభివృద్ధిలో సవాళ్లు, ఏఐ ద్వారా సాధ్యమయ్యే ముందస్తు అంచనాలపై వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులతో ప్యానెల్ చర్చ నిర్వహించి, ఫార్మసీ రంగంలో తాజా ధోరణులు, భవిష్యత్ అవకాశాలపై చర్చించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను స్వాగతించి, ఏఐ ఆధారిత ఫార్మసీ విద్యలో అవకాశాలను వినియోగించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని డాక్టర్ గటాడి శ్రీకాంత్, డాక్టర్ ప్రియాసింగ్ సమన్వయం చేయగా, బి.ఫార్మా, ఎం.ఫార్మా, పీహెచ్.డీ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై వ్యాసరచన పోటీ



మిర్యాలగూడ మార్చి 18 (లోకల్ గైడ్ తెలంగాణ)ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని బండమీదిగూడెం సెక్టార్ లో గల జడ్.పి.హెచ్.ఎస్ తడకమళ్ళమిర్యాలగూడ నందు సిడిపిఓ రేఖల మమత మేడం ఆదేశాల మేరకు బుధవారంబేటీ బచావో బేటి పడావోలికార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా బాల్యవివాహాల పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు .పోటీలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులను సర్పంచ్ గారు మేక, సైదులు గారు అందజేశారు మరియు కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ వి.హేమదేవి మాట్లాడుతూ.ఆడపిల్లల కు 18 సంవత్సరాల వయసు నిండకుండా మగపిల్లలకు21 సంవత్సరాలు నిండకుండా చేసే వివాహం బాల్యవివాహం అని అనేక కారణాల వలన ఈ బాల్యవివాహాలు చేస్తున్నారు తల్లిదండ్రుల కు పిల్లల పైఅభద్రతా భావం, వరకట్నం కారణంగా కట్నం తీసుకొనకుండా పెళ్ళిచేసుకునే మంచి పెళ్ళి సంబంధం వచ్చింది అని ఈ విధమైనకారణాల వలన పెళ్ళిళ్లు చేయుటకు సిద్ధపడుతున్నారు.బాల్యవివాహాల వలన అనేక నష్టాలు ఉన్నాయి భవిష్యత్తు లో బాలికల ఆరోగ్యాని తీవ్రంగా దెబ్బతీస్తాయి.చిన్నవయసులోనే గర్భాధారణ, మాతృ శిశు మరణాలకు దారితీస్తుంది,ఆరోగ్యసమస్యలు మానసిక ఒత్తిడి కుటుంబహింసకు దారితీస్తుంది కనుక బాల్యవివాహ నిరోధ చట్టం 2006 ను సమాజం లోకి తీసుకువెళ్లాలని అయితే బాలికలు చక్కగా చదువులో మంచి ప్రతిభను కనబరచాలని తల్లితండ్రులలో తమ పిల్లలపై అభద్రత భావం తగ్గించేలా ఆడపిల్లలు ఉండాలని సోషల్ మీడియావలనఆడపిల్లలు ఎన్నో మోసాలకు గురి అవుతున్నరూ దీనికి కారణం తెలిసి తెలియని వయస్సులో అవతలి వ్యక్తి చెప్పే మాయమాటలను నమ్మి లొంగిపోవడం జరుగుతుంది. ఇలాంటి క్రైమ్స్ కుఆడపిల్లలు దూరంగ ఉండాలని ఎవరైనా తెలియని వ్యక్తి మీ వివరాలు అడిగినట్లయితే వారికీ ఎటువంటి వివరాలు ఇవ్వకుండా 100 కు కాల్ చేయాలనీ ఆడపిల్లల్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత, అలాగే ఆడపిల్లలు చదువుకోవడానికి ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తుంది. ఆడపిల్లలకి ఎలాంటి ఆపద వచ్చినా అక్కున చేర్చుకోవడానికి బాలసదనాలు ఉన్నాయి. ఆడపిల్లలు వద్దు అనుకున్న వాళ్లు ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటుచేసిన ఉయ్యాలలో వేయగలరు అంతేగాని అక్రమ దత్తత ఇవ్వకూడదు అని తెలియజేయడం జరిగింది. టోల్ ఫ్రీ నెంబర్లు 1098 , 100 లకు కాల్ చేసి తెలియపరచాలని సురక్షితమైన స్పర్శ& అసురక్షితమైన స్పర్శ ను గురించి ఆడపిల్లల చదువు గురించి, ఆడపిల్లల భద్రత గురించి, అక్రమ దత్తత గురించి ,పిల్లలు డ్రాప్ ఔట్ కాకుండా, అందరూ చదువుకోవాలి అందరూ చదువుకొనేల చూడాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ : వి. హేమదేవి జడ్.పి.హెచ్.ఎస్ తడకమల్ల: ఇంచార్జీ హెడ్ మాస్టర్ అంకిరెడ్డి, టీచర్స్ శ్రీనివాసరెడ్డి, కవిత , శోభారాణి స్కూల్ స్టాఫ్ అంగన్వాడీ టీచర్స్ మెహరనిస ,అభేద అంతమ్మ, మాధవి స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# 196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్...

# జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి -18:లోకల్ గైడ్ :196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ లో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అత్యంత ముఖ్యమైన కార్పొరేషన్ ఖమ్మం మాత్రమేనని అన్నారు. 196 కోట్లతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని, ఈ నిధులతో నగరవాసులకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్పోరేషన్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మంచి సంస్కరణలు తీసుకొని వచ్చి చాలా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించి నందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్పోరేషన్ ప్రతి రోజు పని ఉంటుందని, చెత్త సేకరణ, డ్రైయిన్ క్లీన్ చేయడం, స్ట్రీట్ లైట్ నిర్వహణ, నీటి సరఫరా వంటి పనులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుందని అన్నారు.నగరం పరిధిలో ఉన్న స్ట్రీట్ లైట్ మానిటరింగ్ కోసం సెంటర్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం కాని పక్షంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి లెటర్ తీసుకొని అర్హులైన ఇతర లబ్ధిదారులకు కేటాయింపులు జరిగేలా ఏఈ హౌసింగ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పురోగతి ఆధారంగా ఎప్పటికప్పుడు బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ మొదటి వారం నాటికి ఖమ్మం జిల్లా పరిధిలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి అవుతాయని కలెక్టర్ తెలిపారు. 43వ డివిజన్ పరిధిలో చేపట్టిన విధంగా కార్పొరేషన్ వ్యాప్తంగా ఆస్తుల విలువలు మరొక్కసారి పరిశీలించి ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ సూచించారు. నగరంలో ఉన్న భవనాలు, ఇతర నిర్మాణాలను మరొక్కసారి పునః పరిశీలించి వసూలు చేయాల్సిన ఆస్తి పన్ను సవరించాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సొంత ఆదాయాలను పెంచుకోవడంపై దృష్టి సారించాలని అన్నారు. నగరంలో డార్క్ ఏరియా గమనించి ఎక్కడ చీకట్లు ఉండకుండా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి దీపాల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. విలీన ప్రాంతంలో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన చర్యలు చేపట్టవచ్చని అన్నారు. నీటి కనెక్షన్ ఇతర పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు వాటి మరమ్మత్తుకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.వివిధ అభివృద్ధి పనుల కోసం రోడ్ల తవ్వకాలు చేపట్టినప్పుడు మళ్లీ పూర్వపు స్థితికి రోడ్డును తీసుకువచ్చే బాధ్యత తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా ఉన్న గుంతలను పూడ్చి వేసినందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. బైపాస్ రోడ్డు వద్ద ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు పూర్తి చేశామని అన్నారు.నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అధికంగా జరుగుతుందని, దీని వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున సాంకేతికత ఆధారంగా వీటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్ ను గుర్తించి జరిమానాలు వెంటనే విధించేలా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అమృత్ పథకం ద్వారా త్రాగునీటి సరఫరా పనులు, ఎస్.టి.పి. నిర్మాణం , ఖమ్మం ఖిల్లాకు రోప్ వే వంటి అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణ వేగవంతం చేసేందుకు రెవెన్యూ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. డంప్ యార్డ్ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.సమావేశంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ, నగర ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా కార్పొరేటర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.బడ్జెట్ 2026-27 అంచనాలను సభకు నగరపాలక సంస్థ పరిపాలన అధికారి సిహెచ్. శ్రీనివాస్ వివరించారు. పన్నుల వనరుల క్రింద 50.43 కోట్లు, పన్నేతర వనరుల ద్వారా 96.94 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ ల ద్వారా 7.90 కోట్లు, మొత్తంగా 104.84 కోట్ల ఆదాయ అంచనా ఉందన్నారు. ఖర్చుల క్రింద చార్జ్ ఖర్చులు 63.44 కోట్లు, నిర్వహణ ఖర్చులు 18.03 కోట్లు, విలీన గ్రామాలు, పబ్లిక్ ఏమిటెన్స్, వార్డ్ బడ్జెట్ క్రింద 16.01 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్స్ లు, రుణాల క్రింద 7.90 కోట్లు, క్యాపిటల్ ప్రాజెక్ట్ ఫండ్స్ క్రింద 91.02 కోట్లు గా అంచనా వేశారు. సాధారణ కౌన్సిల్ సమావేశంలో 4రూ. 74.09 కోట్లకు సంబంధించి 22 అంశాలను కౌన్సిల్ ఆమోదం కొరకు నగరపాలక సంస్థ మేనేజర్ జి. శ్రీనివాసరావు సమర్పించారు. ఇందులో 984 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్ల వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు, 20 మంది డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది వేతనములు మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు ఇద్దరు మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గౌరవ వేతనం మంజూరుకు, నలుగురు టెక్నికల్ అసిస్టెంట్స్ వేతనాలు మంజూరుకు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ గౌరవ వేతనం మునిసిపల్ సాధారణ నిధుల నుండి మంజూరుకు, ఒక తహసీల్దారూ సేవలు ఔట్ సోర్సింగ్ పద్దతిపై వినియోగించుకొనుటకు, పారిశుద్ధ్య, మల్టిపర్పస్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున ప్రస్తుత వేతనానికి అదనంగా చెల్లించుటకు, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన ఔట్ సోర్సింగ్ కార్మికుడు మల్లెపాక శివకుమార్ కుటుంబానికి పరిహారం క్రింద 2 లక్షలు చెల్లింపులు ఉన్నాయి. సమావేశంలో కార్పొరేటర్లు తీగల వంతెన నిర్మాణం ద్వారా షాపులు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్షేమ పథకాల శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలకు ప్రతిపక్ష కార్పొరేటర్లను పిలవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న వారి విడతల వారి విచారణ త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. నగరంలో ఇఎస్ఐ ఆసుపత్రి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యం, వీధిలైట్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలని, జిపిఎస్ ద్వారా పన్నుల అసెస్మెంట్ చేయాలని అన్నారు. పబ్లిక్ తాయిలెట్ల నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. సిసి రోడ్ల నిర్మాణం తర్వాత సైడ్ మట్టి పనులు చేయట్లేదని, దీనితో ప్రమాదాలు జరుగుతున్నాయని, సదరు కాంట్రాక్టర్ తో పనులు పూర్తి చేయించాలన్నారు. కరంట్ పోల్ వేసేప్పుడు సమాచారం ఇవ్వాలని, సంబంధిత అధికారులు సమన్వయం చేయాలని తెలిపారు. నగరంలో పెయిడ్ పార్కింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. తమ తమ డివిజన్లలో సమస్యలను ఈ సందర్భంగా కార్పొరేటర్లు అధికారుల దృష్టికి తెచ్చారు. త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భూస్వామ్య కుటుంబంలో పుట్టినా.
## పీడిత ప్రజల కొసం పోరాటా లు చేసిన వీరవనిత స్వరాజ్యం.

మాజీ ఎమ్మెల్యే జూలకంటి.



మిర్యాలగూడ మార్చి 18 (లోకల్ గైడ్ తెలంగాణ ) భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పీడిత ప్రజల కొరకు అహర్నిశలు పోరాటాలు చేసిన వీరవనిత మల్లు స్వరాజ్యం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మల్లు స్వరాజ్యం నాలుగో వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో సభ జరిగింది. మొదట ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం భు త్తి కోసం మానవాళి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె నిజాముకు రజాకార్లకు భూస్వాములకు వ్యతిరేకంగా తుపాకీ పట్టి పోరాటాలు చేసి పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత వారికి దక్కిందన్నారు. వారు సల్పిన పోరాటం ఫలితంగానే 10 లక్షల ఎకరాలు పేదలకు పంచడం జరిగిందని వెట్టిచాకిరిని రద్దు చేయించారని అలాంటి పోరాటాలు మరువలేని నేటి యువతకు ఆదర్శమని ఆయన అన్నారు. ఎత్తిన జెండాను దించకుండా ఆ జెండా దేశవ్యాప్తంగా రెపరెపలాడాలని ఆశించిన రోజు రావ ని అన్నారు. ప్రపంచ సంపదను కొందరికే దోచుకోవడం కోసం ఈనాటి పాలకులు పెట్టుబడిదారులకు గులాగిరి చేస్తున్నారని అలాంటి పాలకులను పారదోలి పేదలకు న్యాయం చేయాలన్నది ఆమె ఆశయమని వివరించారు. అందుకు ఆమె ఎంచుకున్న మార్గం మార్క్సిజమేనని ఆ సిద్ధాంతం వల్లనే మానవాళికి విముక్తి అని తెలిపారు. మతాల పేరుతో ఈనాటి మతోన్మాదులు చేస్తున్న కుట్రలను వారి రెచ్చగొట్టే ప్రసంగాలను యువత వినకుండా సరైన మార్గాన్ని ఎంచుకోవాలని ఆమె ఆశించారన్నారు. తుది శ్వాస వరకు ఆమె పోరాటాలు చేసిందని ఆ పోరాటాలు సఫలీకృతం అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు మంగారెడ్డి, పట్టణ కార్యదర్శులు గౌతమ్ రెడ్డి భావండ్ల పాండు జగదీష్ చంద్ర పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు 'రంజాన్ తోఫా' పంపిణీ

-ముఖ్య అతిథిగా తుమ్మల పాండురంగారెడ్డి

-కైండ్ హార్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమీన్‌పూర్‌లో రేషన్ కిట్ల పంపిణీ






పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్‌పూర్ పరిధిలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని 'కైండ్ హార్ట్ ట్రస్ట్' (రిజిస్టర్ నెంబర్ 186/2025) వాహీద్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు 'రంజాన్ తోఫా' పేరుతో రేషన్ కిట్లను పంపిణీ చేశారు. లింగమయ్య కాలనీలోని ఆటో స్టాండ్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రంజాన్ మాసంలో పేదలకు సహాయం చేయడం ఎంతో పుణ్యకార్యమ ని పేర్కొన్నారు. సమాజం పట్ల బాధ్యతతో కైండ్ హార్ట్ ట్రస్ట్ నిర్వాహకులు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరూ తోటివారికి సహాయం చేయాలనే భావన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ యూసుఫ్ పాల్గొని పంపిణీ కార్యక్రమంలో సహకారం అందించారు. ట్రస్ట్ సభ్యులు ఉపవాస దీక్షలు ఆచరించే పేద కుటుంబాలకు బియ్యం, పప్పులు, ఇతర నిత్యావసర వస్తువులతో కూడిన రేషన్ కిట్లను అందజేశారు. ముఖ్య అతిథి చేతుల మీదుగా రంజాన్ తోఫా అందుకున్న ముస్లిం సోదరులు ట్రస్ట్ సభ్యులకు, తుమ్మల పాండురంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఇంచార్జి బాధ్యతలు త్వరలో?
## -బీఆర్ఎస్ ఇంచార్జి రేసులో రవి యాదవ్ ముందంజ?

-శేరిలింగంపల్లిలో ఉత్కంఠ



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఇంచార్జి నియామకంపై ఆసక్తికర చర్చ సాగుతోంది. ఇటీవల మాజీ కార్పొరేటర్ పార్టీ కార్యకలాపాల నుంచి దూరమవడంతో స్థానికంగా నాయకత్వంపై ఖాళీ ఏర్పడినట్టు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీని కష్టకాలంలో ముందుండి నడిపించిన నాయకుడికే బాధ్యతలు అప్పగించాలని కార్యకర్తలు, స్థానిక ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. మసీద్‌బండ ప్రాంతానికి చెందిన రాష్ట్ర సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ పేరు ప్రస్తుతం ప్రధానంగా వినిపిస్తోంది. ఇటీవలి కాలంలో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం, ఇతర పార్టీల నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించడంలో కీలక పాత్ర పోషించడం వంటి అంశాలు ఆయనకు అనుకూలంగా మారినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రవి యాదవ్‌కు ఇంచార్జి బాధ్యతలు అప్పగించే అవకాశముందని చర్చ జరుగుతోంది. దీనిపై పార్టీ అధిష్టానం త్వరలోనే అధికారిక ప్రకటన చేయనున్నట్టు సమాచారం. శేరిలింగంపల్లి నియోజకవర్గం రాజకీయంగా కీలకమైన ప్రాంతం కావడంతో, ఇక్కడి ఇంచార్జి ఎంపికపై పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టింది. స్థానికంగా బలమైన నెట్‌వర్క్, కార్యకర్తల మద్దతు, పార్టీ పట్ల నిబద్ధత వంటి అంశాలు నిర్ణయంలో కీలకంగా మారనున్నాయి. రవి యాదవ్ పేరు ముందుకు రావడం ఆయన గ్రౌండ్ లెవెల్ యాక్టివిటీకి నిదర్శనం కాగా, తుది నిర్ణయం మాత్రం పార్టీ వ్యూహాత్మక లెక్కలపై ఆధారపడి ఉండనుంది.

## పరీక్ష కేంద్రంల వద్ద అప్రమ త్తంగా ఉండాలి
## టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



నారాయణపేట మార్చి 18 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ)::పది తరగతి పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రం లోని పరీక్ష కేంద్రాలను టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆకస్మికం గా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రా ల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బం ది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎస్సై మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు పోలీసులు పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున అనవసరంగా గుంపులుగా చేరకూడదని, పరీక్షల సమ యంలో కేంద్రాల వద్దకు సంబంధం లేని వ్యక్తులు రాకూడదని హెచ్చరించారు.విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పోలీసులు ప్రతి ఒక్కరి క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించాలని, పరీక్ష కేంద్రం లోనికి సెల్ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదనితెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అక్రమాలు, మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం ఇవ్వబో మని స్పష్టం చేస్తూ, అనుమా నాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమా చారం అందించాలని తెలిపారు.

## జిల్లా ప్రజలకు ఎస్పీ వినీత్ ఉగాది పండగ శుభాకాంక్షలు



నారాయణపేట మార్చి 18: (లోకల్ గైడ్ ప్రతినిధి ):ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ప్రజలకు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగను ప్రజలంతా ఉత్సా హంగా, ఆనందంగా జరుపు కోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాం క్షించారు.జీవితంలో తీపి, చేదు, కష్టాలు, సుఖాలు సహజమని, వాటిని సమా నంగా స్వీకరించి ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి ఉగాది పండుగను ఆనందంగా జరు పుకోవాలని కోరారు.ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సిరి సంపదలతోసుఖసంతోషాలతో ఉండాలనిఆకాంక్షించారు.జిల్లా ప్రజలు శాంతి భద్రత లను పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవా లని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరఫున తగిన బందోబస్తు ఏర్పాటు చేయబడిందని ఎస్పీ తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (మార్చి 18). లోకల్ గైడ్:గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని గ్రామపంచాయతీ కార్మికులకు సపరేట్ గ్రాంట్ ఏర్పాటుచేసి వేతనాలు ఇవ్వాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో నలగొండ మండల కేంద్రంలో భాస్కర టాకీస్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బట్టలతో నిరసన తెలియజేశారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను సిఐటియు నాయకులను అక్రమంగా అరెస్టులు చేసి నిర్బంధించడాన్నీ నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళుతున్న నాయకులను , కార్మికులను అరెస్టు చేయడం నిర్బంధించడం సరైన పద్ధతి కాదని, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, అర్హత కలిగిన కారోబర్లను, బిల్ కలెక్టర్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కార్మికులకు వేతనాల కోసం ప్రత్యేక గ్రాంట్ ఏర్పాటు చేసి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ పంచాయితీ ట్రాక్టర్ డ్రైవర్లకు గ్రామపంచాయతీ నిధులతోనే డ్రైవింగ్ లైసెన్స్ లు ఇప్పించాలని అన్నారు. నూతనంగా గెలుపొందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు వేతనాలు చెల్లించమని అడిగితే వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొద్దున్నే లేచి గ్రామాలను శుభ్రంగా ఉంచి గ్రామానికి అవార్డు రావడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పై కక్ష సాధింపులు ఆపాలని, ఈ బడ్జెట్ సమావేశాలలోనే కార్మికులకు వేతనాల కొరకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రావలసిన బట్టలు సబ్బులు నూనెలు గ్రామపంచాయతీ నిధులనుండి చెల్లించాలని గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలనిలేనిపక్షంలో కార్మికులు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నల్గొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సోషల్ మీడియా బాధ్యులు ఇరిగి ఎల్లేష్, మండల నాయకులు బోగరి సైదులు, కాశీమల్ల రవి, భీమనపల్లి మల్లయ్య, బక్కతోళ్ళ ప్రణయ్, కాసర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి సభలను జయప్రదం చేయండి

..... పివైఎల్ పిలుపు గోడ పోస్టర్ ఆవిష్కరణ



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో విప్లవ వీరులుగా వెలుగొందిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ ల 95వ వర్ధంతిని పురస్కరించుకొని, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో అశ్వారావుపేటలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మార్చి 23 నుండి 30 వరకు వాడవాడలా వర్ధంతి సభలు నిర్వహించి, విప్లవ వీరుల ఆశయాలను చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు బాడిశ లక్ష్మణరావు, వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ, 1931 మార్చి 23న బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి చిరునవ్వుతో ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ ల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ అడుగుజాడల్లో నేటి యువత నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెడుతోందని, విద్యను వ్యాపారం చేస్తోందని ఆరోపించారు. దేశంలో ఏటా 70 లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, నిరుద్యోగ భారతంతో యువత భవిష్యత్తు అంధకారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2020 నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, విద్య, ఉద్యోగ అవకాశాల కోసం యువత ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు కుంజ అర్జున్, కారం సీతారాములు, కంగాల వంగారావు, కారం తులసి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా జరిగే ఈ స్మారక వారోత్సవాల్లో మేధావులు, ప్రజాస్వామికవాదులు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మొక్కజొన్న రైతులకు మద్దతుగా అసెంబ్లీ ముందు బీఆర్ఎస్ ధర్నా

-రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన కేటీఆర్, హరీష్ రావు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మొక్కజొన్న రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసెంబ్లీ ముందు అమరవీరుల స్థూపం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నిరసనలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొని రైతుల సమస్యలపై తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య నాయకులు, రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు తక్షణమే మద్దతు ధర ప్రకటించి, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన వారు, "రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది" అన్న ప్రాథమిక భావన కూడా ప్రభుత్వానికి లేదని విమర్శించారు. రైతు సమస్యలను పట్టించుకోని ప్రభుత్వానికి ప్రజలే త్వరలో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. మొక్కజొన్న రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ ధర్నా ద్వారా బీఆర్ఎస్ పార్టీ రైతు సమస్యలను రాజకీయంగా బలంగా ప్రస్తావించే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా మద్దతు ధర అంశాన్ని కేంద్రంగా తీసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని లక్ష్యంగా కనిపిస్తోంది. రాబోయే ఎన్నికల నేపథ్యంలో రైతు వర్గాల మద్దతు కీలకమవుతుండటం తో ఈ అంశంపై రాజకీయ పోటీ మరింత వేడెక్కే అవకాశముంది.

## తెలంగాణ బ్రాహ్మణ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 18. (లోకల్ గైడ్).యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య గౌరవాధ్యక్షులుపెద్ది సుధాకర్ శర్మ ఆధ్వర్యంలో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో శ్రీ సీత రామాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళీ, ధర్మకర్తలుకామశెట్టిచంద్రశేఖర్,వరకాలరవి,తమిశెట్టి నరసింహ, రోహిత్ దీపక్ శుక్ల, పెద్ది కృష్ణ, కిషోర్ శర్మ, ఆసీస్ కుమార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చకిలం నరసింహారావు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు జాలిగామా నాగరాజరావు పాల్గొన్నారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కు శతాధిక బాల కవిసమ్మేళనం




అశ్వారావుపేట, లోకల్ గైడ్ :భానూదయ సాహిత్య సంస్థ, అశ్వారావుపేట మండల విద్యాశాఖ అశ్వారావుపేట వారి సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులచే నిర్వహించిన శతాధిక బాలకవి సమ్మేళనం కార్యక్రమం తెలుగువారి ఘనతను ప్రపంచానికి చాటే తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదుకు ఎంపికైనట్లు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ సి.ఇ.ఒ చింతపట్ల వెంకటాచారి మండల విద్యాశాఖకు సమాచారాన్ని పంపారు. 110మంది పాఠశాల విద్యార్థులతో ఇంతవరకు ఎవరూ ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించనందున ఈ కార్యక్రమ నిర్వహణను పరిశీలించి రికార్డుగా నమోదు చేయనున్నామని త్వరలో సంస్థ ధృవీకరణ పత్రాన్ని నిర్వాహకులకు అందచేయనున్నట్లు తెలిపారు. ఈమేరకు సమాచారాన్ని అందుకున్నట్లు మండల విద్యాశాఖాధికారి పి.ప్రసాదరావు, భానూదయ సంస్థ అధ్యక్షులు సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు తెలిపారు. ప్రపంచ రికార్డుగా శతాధిక బాలకవి సమ్మేళనం నమోదు కావడం పట్ల ఉపాధ్యయులు ,సాహితీవేత్తలు హర్షం వెలిబుచ్చారు.


## నానో ఎరువుల వినియోగం పై రైతులకు అవగాహన కార్యక్రమం.




మిర్యాలగూడ మర్చి 18 (లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామపంచాయతీలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఏటీఎం ఏ ఆధ్వర్యంలో రైతులకు నానో ఎరువుల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ ఏ డి ఏ ఇంచార్జ్ రైతులకు నానో ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా, నానో డీఏపీ ఎరువుల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు.నానో యూరియా వాడకం ద్వారా భూసారం మెరుగుపడి, పంటలకు అధిక దిగుబడులు లభిస్తాయని, రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. అదేవిధంగా పంటలకు రోగనిరోధక శక్తి పెరిగి, చీడపీడల ప్రభావం తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇతర రసాయన మందులతో కలిసి నానో యూరియాను స్ప్రే చేయవచ్చని కూడా సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర్య నాయక్ ఏఈవోలు మాలావత్ రమేష్ షఫీ మాజీ సర్పంచ్ సైదా నాయక్, సంద్రాల వెంకన్న శ్రీనివాస్, మంగ్త నాయక్ లింగయ్య,శంకర్ నాయక్ రైతులు పాల్గొన్నారు.

## రావోజి తండా జీ.పీ రికార్డులు తనిఖీ చేసిన ఎం పీ వో

-మల్లెల రవీంద్ర ప్రసాద్



ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, మార్చి 18 : సింగరేణి మండలం రావోజీ తండా గ్రామ పంచాయతీనీ ఆకస్మికంగా తనిఖీ చేసి పంచాయతీ రికార్డులను పరిశీలించిన మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్. రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకొని ఉండాలని ఆదేశించడం జరిగింది . గ్రామ పంచాయతీ లో వసూలు చేసిన పన్నులు ట్రెజరీ నందు జమ చేయాలని చెప్పటం జరిగింది. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇన్సూరెన్స్ , రెన్యువల్ చేసిన ఇన్సూరెన్స్ పత్రాలు , ట్రాక్టర్ డ్రైవర్ కు ఇవ్వడం జరిగింది. ట్రాక్టర్ కు సంబంధించిన అన్ని పత్రాలు దెగ్గర ఉంచుకోవాలని వీధి నిర్వహణలో జాగ్రత్తలు వహించాలని ట్రాక్టర్ డ్రైవర్ కు చెప్పటం జరిగింది . 99 రోజుల ప్రణాళిక రికార్డులు , ఆఫ్టర్ బిఫోర్ తయారు చేసి ఉంచుకోవాలని పంచాయతీ సెక్రెటరీ కీ చెప్పడం జరిగింది . " ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక " కార్యాచరణ 99 రోజుల ప్రణాళిక లో భాగంగా గ్రామపంచాయతీ లో విధిగా చేయవలసిన పనులు దెగ్గరుండి నిర్వహించాలని సర్పంచ్ బీ. బాలు కు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి , ఎంపీడబ్ల్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సారపాకకు చేరుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు ఘన స్వాగతం




బూర్గంపాడు/భద్రాచలం : లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం సారపాకలోని బీపీఎల్ గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు.ఈ సందర్భంగా గెస్ట్ హౌస్ వద్దకు చేరుకున్న చైర్మన్ బక్కి వెంకటయ్యకు డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీమతి శ్రీలత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఉపేందర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు తహసీల్దార్ రామకృష్ణ ప్రసాద్, దమ్మపేట ఏటిడీఓ చంద్రమోహన్, భద్రాచలం ఏఎస్‌డబ్ల్యూవో హనుమంతరావు, పాల్వంచ హెచ్‌డబ్ల్యూఓ సి హెచ్ అక్షయ్‌తో పాటు గిరిజన సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ అతిపెద్ద క్రీడా వేదిక ప్రధాని ఖేల్ సంసద్: బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య



నారాయణపేట మార్చి18:లోకల్ గైడ్ :భారతదేశపు అతిపెద్ద క్రీడా వేదిక " ప్రధానమంత్రి ఖేల్ సంసద్ మహోత్సవ్ అని బిజెపి రాష్ట్ర నాయకుడు బి.కొండయ్య అన్నారు. వచ్చేనెల ఏప్రిల్ 9 నుండి 24 తేదీ వరకు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్,వార్డువైజు టోర్నమెంట్లు నిర్వహించ బడతాయనీ తెలిపారు.బుధవారం ఆయన మాగనూర్ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం లో బిజెపి నాయకులతో కలిసి వాల్ పోస్టర్ విడుదల చేశారు.అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతు దేశమంతటా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న యువకులు ఆసక్తిగల క్రీడల్లో నైపుణ్యత గల మట్టిలో మాణిక్యాలను వెతికి తీయా లనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం చొరవతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ డీకే అరుణమ్మ ఈ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింద న్నారు. దేశమంతా నిర్వహిం పబడే ఈ క్రీడల ద్వారా మం చి ప్రదర్శన ను కనబరిచే క్రీడాకారులను ఎంపిక చేసి వారిని జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీలకు పంపి రాబోవు 15 సంవత్సరాల కాలంలో ఒలం పిక్స్ లాంటి ప్రపంచ స్థాయి క్రీడాకారులను మన దేశం తరపున ఆడించి తదితర క్రీడాల్లో భారత్ సత్తా చాటాల నేదే ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. నారాయణపేట పట్టణంలో తదితర క్రీడల్లో ఆసక్తిగల యువకులు క్రీడాకారులు ఈనెల 24వ తేదీ వరకు ఇట్టి కార్యక్రమ సంబంధిత క్యూఆర్ కోడ్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకొని క్రీడల్లో పాల్గొని విజయవం తం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మక్తల్ మాజీ మున్సిపల్ చైర్మన్ బి.మల్లికార్జున్,కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి,ఉమ్మడి మండల అధ్యక్షులు జయానంద్ రెడ్డి, నల్ల నర్సప్ప,కార్యదర్శులు అశోక్ గౌడ్,తిమ్మప్ప,రాఘవేంద్ర,నాయకులు శ్రీనివాసులు,నారాయణ,లింగప్ప,సుదర్శన్,అన్జప్ప,మల్లేష్,హుసేనప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉగాదితో ప్రజల జీవితాల్లో వసంతం వెల్లివిరియాలి



బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ

నారాయణపేట మార్చి 18లోకల్ గైడ్ ::ఉగాది పండుగ ప్రజల జీవితాల్లో వసంతం వెల్లివిరియాలి అని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ కోరుతూ ప్రజలకు పరాభవ నామ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.నారాయణపేట జిల్లా ప్రజల కు, ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండు గను ప్రజలంతా ఉత్సా హంగా, ఆనందంగా జరుపు కోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.జీవితంలో తీపి, చేదు, కష్టాలు, సుఖాలు సహజమని, వాటిని సమా నంగా స్వీకరించి ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి ఉగాది పండుగను ఆనందంగా జరు పుకోవాలని కోరారు.ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సిరి సంపదలతోసుఖసంతోషాలతో ఉండాలనిఆకాంక్షించారు.జిల్లా ప్రజలు శాంతి భద్రత లను పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవా లని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరఫున తగిన బందోబస్తు ఏర్పాటు చేయబడిందని ఎస్పీ తెలిపారు.

## త్రివేణి లో ఘనంగా పంచాంగ శ్రవణం



ఖమ్మం: లోకల్ గైడ్:త్రివేణి పాఠశాలలో ఉగాది పండుగ సందర్భంగా ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఉదయమే పాఠశాల ఆవరణలో పూజానంతరం పురోహితులు మరియూ గణితశాస్త్ర అధ్యాపకులు మరింగంటి కాశ్యపాచార్యులు పంచాంగ శ్రవణం చేయించారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ఉగాది పచ్చడి ప్రసాదంగా ఇచ్చారు ఈ సందర్భంగా పురోహితులు ఉగాది పండుగ యొక్క ప్రాశస్త్యం మరియు షడ్రుచులు ఏ విధంగా మానవ జీవితానికి ప్రతీకలుగా ఉంటాయి అనే అంశాలను వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఉగాది పండుగ మన పండుగలలో



మొదటిదని ఉగాది పచ్చడి స్వీకరించడం ద్వారా జీవితంలో వచ్చే అన్ని ఒడిదుడుకులను సానుకూల దృక్పథంతో స్వీకరించి ఉన్నత మానవులుగా ఎదగాలని విద్యార్థుల పట్ల ఆయన ఆకాంక్షను వ్యక్తం ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని,అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ,ఈ ఉగాది అందరి జీవితంలో అద్భుతమైన ఫలితాలను ఇవ్వాలని ఆకాంక్షిస్తూ అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ట్రాన్స్ పోర్ట్ ఇంచార్జి సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన..మిర్యాల రాఘవరావు, మిర్యాల ప్రీతం

-తెలుగు నూతన సంవత్సరం ప్రతి ఇంటా సుఖశాంతులు, ఐశ్వర్యాలు నింపాలని ఆకాంక్ష




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖ బిల్డర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ యూత్ ఐకాన్ మిర్యాల ప్రీతం కలిసి తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉగాది పండుగ కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలకు నాంది పలికే శుభదినమని పేర్కొన్నారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబం సుఖశాంతులతో జీవిస్తూ, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజల జీవితాలలో ఆనందం, శాంతి నెలకొని, సమాజం మరింత అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. ఈ ఉగాది ప్రతి ఇంటా సంతోషాన్ని తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. మీ జీవితంలో ప్రతి రోజు ఉగాది లాంటి కొత్త ఆరంభంగా మారాలని, సుఖశాంతులు, ఐశ్వర్యాలు ఎల్లప్పుడూ మీ వెంట ఉండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.

## భద్రాచలం ఇసుక ర్యాంపు వద్ద 52 కిలోల ఎండు గంజాయి పట్టివేత నిందితుడు అరెస్ట్



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం ఇసుక ర్యాంపు వద్ద ఎక్సైజ్ అధికారులు భారీగా ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్ మరియు ఈఎస్ కె. తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై సీహెచ్ శ్రీహరి రావు నేతృత్వంలో సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వస్తున్న నెంబర్ లేని ఒక కారును ఆపి తనిఖీ చేయగా, అందులో 52 కిలోల ఎండు గంజాయి పట్టుబడింది. ఈ గంజాయిని మిథున్ రాయ్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రంలోని మల్కాన్‌గిరి జిల్లా నుంచి జహీరాబాద్‌కు తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని, గంజాయితో పాటు ఒక కారు, ఒక సెల్‌ఫోన్, రూ.5,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.41 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.ఈ కేసులో స్వాధీనం చేసిన వస్తువులను ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుళ్లు సుధీర్, వెంకట్, విజయ్, హనుమంతరావు, వీరబాబు పాల్గొన్నారు. గంజాయి అక్రమ రవాణా లేదా నిల్వలపై ఏవైనా సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నంబర్ 18004252523 కు సమాచారం అందించాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్ ఐ శ్రీహరి రావు తెలిపారు.

# మల్లు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయం

ప్రతియేటా ఉచిత మోకాలు చిప్ప ఆపరేషన్లు చేయడం అభినందనీయం.
మీనయ్య

ఆమె స్ఫూర్తిని కొనసాగించేందుకే సేవా కార్యక్రమాలు .
డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి

ఎంవిఎన్ ట్రస్ట్ సేవలను వినియోగించుకోవాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 18. (లోకల్ గైడ్)తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత మల్లు స్వరాజ్యం జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆమె అందించిన పోరాట స్ఫూర్తిని, మానవత విలువలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య అభిప్రాయపడ్డారు. మల్లు స్వరాజ్యం 4వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆమె మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో సత్యవతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో సూర్యాపేట జిల్లాకు చెందిన ఒక నిరుపేద కుటుంబానికి జుట్టుకొండ వీరయ్య గారికి ఉచిత మోకాలు చిప్ప మార్పిడి ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం జీవితమంతా త్యాగాలమాయం అంటూ జీవితాంతం నిరుపేదల కోసం అభ్యున్నతి కోసం పరితపించారని గుర్తు చేశారు. ఆమె చరిత్రను మర్చిపోకుండా భవిష్యత్ తరాలకు అందించేందుకు ఆమె పేరుతో నిర్వహించే సేవా కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ప్రతీ యేటా వర్ధంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఉచిత మోకాలు మార్పిడి ఆపరేషన్ ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. మల్లు స్వరాజ్యం మనవడు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు మల్లు అరుణ్ రెడ్డి మాట్లాడుతూసాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం తన జీవితాన్ని అట్టడుగు వర్గాల కోసం ధరపోసిన గొప్ప వనిత అన్నారు. మహిళా హక్కులు, ప్రజల హక్కులు, పేదల భూముల కోసం చివరి వరకు జీవించారని గుర్తు చేశారు. స్వరాజ్యం గారూ మూడు సంవత్సరాల కిందట చనిపోయారని, ఆమె పేరుతో ప్రతీ యేటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గొప్ప వ్యక్తుల స్ఫూర్తిని ముందుకు తీసుకు పోయందుకు ఇలాంటి కార్యక్రమం దోహద పడతాయని భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ లోనూ మరింత ముందుకు తీసుకుపోతామని, ఇందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్న సత్యవతి హాస్పిటల్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. సత్యావతి హాస్పిటల్ ఎండి డాక్టర్ రాంమనోహర్ మాట్లాడుతూ స్వరాజ్యం స్ఫూర్తిగా ఎన్నో కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం చేయడం చాలా సంతోషకరమన్నారు. అందులో మా సత్యవతి హాస్పిటల్ భాగస్వామ్యం కావడం ఇంకా సంతోషంగా ఉన్నదని, మేము కూడా అనేక సేవా కార్యక్రమల్లో పాల్గొంటున్నామని చెప్పారు. ఉచిత మెడికల్ క్యాంపు లు, నిరుపేదలకు ఉచిత సర్వీస్ కూడా అందిస్తున్నామని వివరించారు. ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పీ నర్సిరెడ్డి మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతినెల మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అలాగే మల్లు వెంకట్ నరసింహా రెడ్డి మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా పేద ప్రజలకు ఉచిత మోకాలు చిప్ప మార్పిడి నల్లగొండలోని సత్యవతి హాస్పిటల్ లో వారి మనవడు మల్లు అరుణ్ కుమార్ రెడ్డి చేస్తున్నారని చెప్పారు. డాక్టర్ అరుణ్ కి సత్యవతి హాస్పిటల్ యజమాన్యానికి ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రం తరఫున ప్రత్యేకమైన




ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. వైద్య సేవలు కాకుండా విద్యార్థులకు కరాటే ఉచిత కంప్యూటర్ శిక్షణ మహిళలకు టైలరింగ్ , క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. మా సంస్థ చేస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వర్ధంతి పురస్కరించుకొని సామాజిక సేవకు కృషి చేస్తున్న ఎంజియు తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిత, చర్లపల్లి రెసిడెన్షియల్ కాలేజీ ఎకనామిక్స్ లెక్చరర్ షేక్ సుల్తానా గార్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ సంపద, సత్యవతి వైద్యశాల ఎండి సత్యనారాయణ, కంప్యూటర్ శిక్షణ కేంద్రం ప్యాకల్టీ శంకర్ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసిన బిజెపి

-హాఫీజ్‌పేట్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పణ





శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ నాయకత్వం ఆధ్వర్యంలో, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రవి కుమార్ యాదవ్ సూచనల మేరకు హాఫీజ్‌పేట్ డివిజన్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. హాఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన ఈ నిరసన అనంతరం శేరిలింగంపల్లి మండల ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవి కుమార్ యాదవ్, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి తోపుకొండ మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కైతాపురం జితేందర్ మాట్లాడుతూ..రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, పేదలకు గృహ నిర్మాణ పథకం, ఒంటరి మహిళల పింఛన్లు వంటి పలు హామీలు నిలిచిపోయాయని పేర్కొన్నారు.అలాగే నివాస, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుందని, ప్రభుత్వ పథకాల అమలుకు ఇవి కీలకమైన పత్రాలు కావడంతో సమయానికి జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో బీజేపీ తరఫున మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి, మాజీ కౌన్సిలర్ రమణయ్యతో పాటు హాఫీజ్‌పేట్ డివిజన్‌కు చెందిన పలు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం: లోకల్ గైడ్:న్యూ ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, ఇతర ఎంపీలతో వెళ్లి బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తగా రాజ్యసభకు ఎంపికైన వేం నరేందర్ రెడ్డిని పరిచయం చేశారు. పార్టీ మరో అగ్రనేత ప్రియాంక గాంధీని కూడా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురితో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.

## అధికారులు ప్రత్యేక ప్రార్థన జమా మస్జిద్ కమిటీ ఆత్మీయ స్వాగతం



భద్రాచలం : లోకల్ గైడ్ :రంజాన్ మాసం సందర్భంగా జమా మస్జిద్‌లో నిర్వహించిన ఇఫ్తార్ దావత్ కార్యక్రమం ఘనంగా జరిగింది. జమా మస్జిద్ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసిన అధికారులకు ఆత్మీయంగా స్వాగతం పలికారు. పవిత్ర ఉపవాస దీక్ష 27వ తేది సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, జుడీషియల్ మేజిస్ట్రేట్ శివ నాయక్, ఐటీడీఏ అధికారి రాహుల్ ఐఏఎస్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, అసిస్టెంట్ కలెక్టర్ సౌరభ్, సీఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమా మస్జిద్ కమిటీ సభ్యులు, ముస్లిం సహోదరులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అల్లా ఆశీర్వాదాలు అందరికీ లభించాలని కోరుకున్నారు.

## రంజాన్ సందర్భంగా 200 కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లు..మిరియాల ప్రీతం

-మిరియాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ






చందానగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రంజాన్ పండుగను పురస్కరించుకుని మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిరియాల ప్రీతం తన నివాసంలో ముస్లిం సోదరులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 కుటుంబాలకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన రంజాన్ కిట్లను అందజేశారు. ప్రతి కిట్‌లో గోల్డ్ డ్రాప్ ఆయిల్ (1 లీటర్), బియ్యం (2 కిలోలు), చక్కెర (1 కిలో), బాదం, జీడిపప్పు, కిస్మిస్ (ప్రతి ఒక్కటి 100 గ్రాములు), టీ ప్యాకెట్, పసుపు, కారం, సేమియా (అర కిలో) వంటి అవసరమైన వస్తువులను చేర్చారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ..“రంజాన్ పండుగ సేవ, త్యాగం, సహనానికి ప్రతీక. ఈ పవిత్ర సమయంలో ప్రతి కుటుంబం ఆనందంగా పండుగను జరుపుకోవాలని మా లక్ష్యం. సమాజంలో ఎవరూ కష్టాలలో ఉండకూడదనే ఉద్దేశంతో ఈ చిన్న సహాయం చేస్తున్నాం. సేవా కార్యక్రమాలు కొనసాగించడం మన బాధ్యత అని పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా నిర్వహించిన ఈ విధమైన సేవా కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. పండుగల సమయంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం చేయడం ద్వారా సమాజంలో పరస్పర సహకారం, సహానుభూతి పెరుగుతాయి. మిరియాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మిరియాల ప్రీతం చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికంగా మంచి స్పందన పొందుతూ, సేవా భావనకు మంచి ఉదాహరణగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు తో పాటు రఘునాథ్ రెడ్డి, అక్బర్ ఖాన్, హమ్జాద్ యూసఫ్, మొయిష్, అనీఫ్, మహమ్మద్ మొయిష్ ఖాసిం, పరదేశి నాయుడు, చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు పొందిన లబ్దిదారులు తమకు కేటాయించిన ఇండ్లలోనే నివసించాలి-జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.

పూర్తై నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను లబ్దిదారులకు కేటాయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

టూబిహెచ్‌కే ఇళ్లను తీసుకోని ఆయా ఇళ్లలో నివసించని వారికి నోటీస్ ఇచ్చి రద్దు చేయండి-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): అర్హులైన లబ్ధిదారులకు మార్చి 31లోపు ఎంపిక పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరం నుంచి హౌసింగ్ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పూర్తి అయిన, నిర్మాణ దశలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్దిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. సంబంధిత ఆర్డీఓలు, డిప్యూటీ కమిషనర్లు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎల్2 లిస్ట్ నుండి పేదవారిని ఎంపిక చేయాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీల సహాయంతో ఎంపిక చేసిన లిస్ట్ ను జిల్లా మంత్రి గారి ఆమోదం తీసుకొని గజిటెడ్ ఆఫీసర్ ద్వారా ధృవీకరణ చేసి మంజూరు చేస్తారని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్దిదారులు వాటిలో నివాసం ఉండని లబ్దిదారులందరు ఈ నెల 31వ తేదీ వరకు తమకు కేటాయించిన ఇండ్లలో నివసించాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే వ్రాతపూర్వకంగా తెలియజేయాలని, లేని యెడల ఏప్రిల్ మొదటి వారంలో వారికి కేటాయించిన ఇండ్లను రద్దు చేసి కొత్త వారికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అన్నీ హౌసింగ్ కాలనీలలో అవసరమైన మౌలిక సదుపాయాలైన విద్యుత్ సరఫరా, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, పరిశుధ్యం పనులు చేపట్టాలని సంబంధిత విద్యుత్, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్ , మిషన్ భగీరథ అధికారులకు సూచించారు.ఇప్పటి వరకు వచ్చిన ఎల్2 లిస్ట్ ఇంకా మిగిలి ఉంటే దగ్గరలో ఉన్న ఎకరం కంటే ఎక్కువ ఉన్న స్థలాలను గుర్తించి మంజురి నిమిత్తం ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా డబల్ బెడ్ రూమ్ ల కాలనీలలో ఉన్న దుకాణాలను వేలం వేయడం జరుగుతుందని, వేలం వేయడం ద్వారా వచ్చిన మొత్తాన్ని కాలనీల అభివృద్ధి నిమిత్తం ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులందరూ నిర్లక్ష్య ధోరణి అవలంభించకుండా పూర్తి బాధ్యతో పని చేసి నిర్దేశించిన లక్ష్యాన్ని సమన్వయంతో సమిష్టిగా పని చేసి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె.శ్రీనివాస్, జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.చాంప్లా నాయక్, ఆర్డీఓలు అనంత్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సరిత, పార్థసింహ రెడ్డి, తహసీల్దార్లు, హౌసింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో గంజాయి విక్రేత అరెస్ట్.

- నిందితుడి నుంచి 3.660 కిలోల ఎండు గంజాయి స్వాధీనం.
- వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ అధికారులు.



లోకల్ గైడ్/ తాండూర్: ప్రభుత్వం నిషేధించిన గంజాయిని విక్రయిస్తున్న ఓ వ్యక్తిని తాండూర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం వెలుగు చూసింది. తాండూర్ ఎక్సైజ్ పోలీసులు తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....జిల్లా మద్యనిషేధ అబ్కారీ అధికారి కె. విజయభాస్కర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో గంజాయి విక్రేతను అరెస్ట్ చేశాము.విశ్వసనీయ సమాచారం మేరకు, గౌతాపూర్ గ్రామంలోని అజ్వా స్టోన్ పాలిషింగ్ ఫ్యాక్టరీ సమీపంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిసింది. వెంటనే డిప్యూటీ ఎక్సైజ్ ఎస్ హెచ్ఓ తాండూర్ బృందం అక్కడికి చేరుకుని సోదాలు నిర్వహించింది. ఈ దాడుల్లో బీహార్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ ముస్తాకీం అనే వ్యక్తిని పట్టుకుని, అతని వద్ద నుండి 3.660 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. కాగా ప్రభుత్వం నిషేధించిన మాదకద్రవ్యాలు ఎవరైనా విక్రయిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అక్రమంగా గంజాయి విక్రయం చేయడం, కలిగి ఉండటం చట్టవిరుద్ధమని అన్నారు. మాదకద్రవ్యాలపై ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.మాదకద్రవ్యాల నియంత్రణలో వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నాయని, అందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ఓ ఎన్. రాణి, ఎస్సై రవికుమార్, సిబ్బంది భీమయ్య, రవికిశోర్, రమేష్, రాజేందర్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా ముస్లిం మహిళలకు తోఫాల పంపిణీ.



లోకల్ గైడ్/బంట్వారం:పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి, మరియు అసెంబ్లీ స్పీకర్, గడ్డం ప్రసాద్ కుమార్, ఆదేశాల మేరకు బంట్వారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం మహిళలకు 'ఈద్ కా తోఫా'లను బుధవారం స్థానిక మసీదు వద్ద పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ..రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం 'ఈద్ కా తోఫా' (రంజాన్ కానుక) పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పేద ముస్లిం కుటుంబాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పోచారం వెంకటేశం, మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్, పోచారం యాదగిరి, జంగం సిద్ధి రాములు, జనగమ ప్రభాకర్, నుర్నంపల్లి నర్సింలు, దొరేటి సుధాకర్,తదితరులు, పాల్గొన్నారు.

# అకాల వర్షం.. రైతన్న ఆగం.
## - ఈదురు గాలులకు నేలకొరిగిన మొక్కజొన్న.

- సుమారు 6 ఎకరాల్లో పంట నష్టం.
- ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు వినతి.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండలంలో మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షానికి రైతులు ఆగమాగం అయ్యారు. ముఖ్యంగా మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి అనే రైతు ఆరు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు రావడంతో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో ఆరు ఎకరాల్లో సాగు చేస్తున్న మొక్కజొన్న పూర్తిగా నేలకొరిగి రైతుకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చిన దశలో ఇలా అకాల వర్షాలకు నేలకొరకడం తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మండల వ్యవసాయ అధికారులు ప్రభుత్వానికి నివేదికను పంపించాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వేడుకున్నారు.

# డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి.
## - డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ముందుకెళ్లాలి.

- పెద్దేముల్ మండల కేంద్రంలో డ్రగ్స్ నిర్మూలనపై ర్యాలీ.




లోకల్ గైడ్/తాండూర్: డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.బుధవారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు,పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 'సే నోట టూ డ్రగ్స్ 'అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ...డ్రగ్స్ వాడకం వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయని, ఇది సంస్కృతి, సమాజ భద్రతను దెబ్బతీస్తుందని అన్నారు. అంతేకాకుండా కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. కావున ప్రభుత్వం నిషేధించిన మాదకద్రవ్యాలను సంపూర్ణంగా నియంత్రించేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఏఎంసి వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, తట్టేపల్లి సొసైటీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, ఏ బ్లాక్ అధ్యక్షులు నర్సింలు, మండల అధ్యక్షుడు గోపాల్, ఇందూర్ సర్పంచ్ వెంకటేష్, సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, ఎల్లారెడ్డి, రియాజ్, గోపాలకృష్ణ, డివై నరసింహులు, ఇందూరు బాలు, ఆనందచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోపినగర్ బీసీ హాస్టల్ స్థలం కబ్జా నుండి కాపాడాలి
## -డిప్యూటీ కలెక్టర్‌కు బేరి రామచంద్ర యాదవ్ వినతి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గోపి నగర్ బీసీ హాస్టల్ ప్రాంగణం, ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడాలని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో డిప్యూటీ కలెక్టర్, ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములకు ప్రహరీ గోడ నిర్మించి రక్షణ కల్పించాల ని, బీసీ హాస్టల్ స్థలాన్ని సంరక్షించాలని కోరారు. కొంతమంది ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా పేదల కోసం కళ్యాణమండపం (ఫంక్షన్ హాల్) నిర్మాణానికి ఇప్పటికే హామీ ఉన్నదని, దానిని త్వరగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ భవన్, బీసీ హాస్టల్ మధ్య ఖాళీ స్థలాన్ని అభివృద్ధి చేయాలని, పక్కనే ఉన్న పాఠశాల విస్తరణకు కూడా స్థలం అవసరమని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు ఎక్కడా కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సాయన్న ముదిరాజ్, బట్టు రాజు, రామకృష్ణ గౌడ్, హరికృష్ణ చారి, రవీంద్ర చారి, సుభాష్, రవి చారి, సతీష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ రెడ్డిపై డ్రగ్స్ కేసు ఓ పెద్ద కుట్ర

- ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేక కక్ష సాధింపు.
- మనోహర్ రెడ్డి ఐదు సంవత్సరాల క్రితం నీవు ఏ పార్టీలో ఉన్నావు?
- రేవంత్ రెడ్డికి డబ్బులు ఇచ్చి టికెట్ తెచ్చుకున్న చరిత్ర నీది.
- రోహిత్ రెడ్డి ఎక్కడ గన్ను పట్టుకోలేదు.
- 0.26 గ్రాముల డ్రగ్స్ సాకుతో కక్ష సాధింపు చర్యలు.
- 2028లో మనోహర్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారు.
- మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్.




లోకల్ గైడ్/తాండూర్: వికారాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి వచ్చే ఆదరణ, ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, రోహిత్ రెడ్డి పై డ్రగ్స్ కేసు ఓ పెద్ద రాజకీయ కుట్ర అని... అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను తప్పిదోవ పట్టించేందుకు కాంగ్రెస్ పార్టీ ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడుతుందని వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రాజు గౌడ్ ధ్వజమెత్తారు. బుధవారం తాండూర్ పట్టణ పరిధిలోని శ్రీ కన్వెన్షన్ హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజు గౌడ్, పలువురు మాట్లాడుతూ... రోహిత్ రెడ్డి పైన కేసులు పెట్టడం కాదు, తాండూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్యాయాలు,అక్రమాల పైన దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి సవాల్ చేశారు. రెండున్నర సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ చేసిన అవినీతి, అక్రమాలు అంతా ఇంత కాదు. పూర్తి చిట్టా మా దగ్గర ఉందని అన్నారు.ముఖ్యంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయడం చేతకాదు కానీ... రోహిత్ రెడ్డిపై బురదజల్లే రాజకీయాలు చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.అంతే కాకుండా కొంతమంది కాంగ్రెస్ నాయకులు మాటిమాటికి డ్రగ్స్ డ్రగ్స్ అని అంటున్నారు. డ్రగ్స్ ఉందని తెలిసినప్పుడు, దానిని కట్టడి చేయకుండా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇదిలా ఉంటే, మొయినాబాద్ ఫామ్ హౌసులో ఈ నెల 15వ తేదీన ఘటన జరిగినా మాట వాస్తవమే,కానీ 14వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఇది ముమ్మాటికి ముందస్తు కక్ష సాధింపు అని వ్యాఖ్యానించారు. టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన శోకాజ్ నోటీసులు ఏవైతే ఉన్నాయో, తప్పకుండా వివరణ ఇస్తామని అన్నారు.కాగా రోహిత్ రెడ్డి కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారని, తాండూర్ ప్రజలు అందరము రోహిత్ రెడ్డికి అండగా ఉన్నామని స్పష్టం చేశారు.గాంధీ చౌక్ నుంచి గాంధీభవన వరకు.కల్వ సుజాత స్థాయికి మించి మాట్లాడుతున్నారు.గత చరిత్రను మరిచి, చైర్మన్ కాగానే స్థాయికి మించి మాట్లాడడం విడ్డూరం. గతంలో రూ.300 కోసం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ వెనుక ప్రచారం చేసిన అనుభవాలు మర్చిపోయినట్టున్నారు. ఈరోజు గాంధీ చౌక్ నుంచి గాంధీభవన్ కి వెళ్ళగానే, కేటీఆర్ ను విమర్శించే స్థాయికి ఎరిగినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. వ్యక్తిగత దూషణలు మానుకోవాలి. రాజకీయంగా విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. దానిపైన మాట్లాడాలి తప్ప, చరిత్ర గురించి మాట్లాడొద్దు. ఎవరి చరిత్ర ఏంటో మాకు తెలియదా అని అన్నారు.

### దారాసింగ్ నీవు ఏ జాతిలో పుట్టినావు?

వికారాబాద్ జిల్లా డిసిసి చైర్మన్ దారాసింగ్ నీవు ఏ జాతిలో పుట్టావు అని రాజు గౌడ్ పేర్కొన్నారు.గత 30 సంవత్సరాల నుంచి తాండూరులో రాజకీయాలు చేస్తున్నారు. ఏ ఒక్కనాడైనా తన జాతి ప్రజల అభ్యున్నతికి పాటుపడ్డారా.

గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవలల్ మహారాజు. కనీసం తాండూర్ పట్టణంలో ఆయన విగ్రహం పెట్టడానికి చేతకాలేదు.

అసలు నీ జాతి ప్రజలకు నువ్వు ఏం చేసినావ్?. మీ సొంత తమ్ముడినీ గెలిపించుకోలేకపోయావు.

అదేవిధంగా నీ సొంత గ్రామం పెద్దేముల్ లో సర్పంచ్ ను గెలిపించడం చేత కాలేదు. కానీ, ఈరోజు మా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిని విమర్శించే స్థాయికి ఎదిగావా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 ను పకడ్బందీగా అమలు చేయాలి... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

5 కోట్ల 16 లక్షలతో 540 యూనిట్లు ఖమ్మం జిల్లాకు మంజూరు

ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 పై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, మార్చి -18:లోకల్ గైడ్ :ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 ను పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 అమలుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఎస్సీ యాక్షన్ ప్లాన్ క్రింద ఖమ్మం జిల్లాకు 5 కోట్ల 16 లక్షలతో 540 యూనిట్ లను మంజూరు చేసిందని తెలిపారు. 90 శాతం సబ్సిడీతో లక్ష రూపాయల విలువ గల 256 ఎలక్ట్రిక్ టూ వీలర్ వాహనాలు, 70 శాతం సబ్సిడీతో 3 లక్షల రూపాయల విలువ గల 128 ఎలక్ట్రిక్ త్రీ వీలర్ వాహనాలు, 60 శాతం సబ్సిడీ (5 లక్షల వరకు)తో 3 నుండి 7 లక్షల రూపాయలు విలువ గల 27 సోలార్ పంప్ కంట్రోల్ యూనిట్ లు, 40 వేల రూపాయల గల వేజ్ ఉపాధి శిక్షణ 103 మంది అభ్యర్థులకు, 15 వేల రూపాయల స్వయం ఉపాధి శిక్షణ 26 అభ్యర్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 క్రింద ఆసక్తి, అర్హత గల ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులు మార్చి 24 లోపు తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మార్చి 25న ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులను ఈడీ ఎస్సి కార్యాలయం నోటీస్ బోర్డుపై అంటించి ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మార్చి 26న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గల జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, అట్టి అభ్యర్థుల వివరాలను బ్యాంకులకు మార్చి 27 లోపు సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ పోను మిగిలిన సొమ్ము బ్యాంకు రుణం ద్వారా ఏర్పాటు చేసి సంబంధిత యూనిట్లను గ్రౌండ్ చేసి ఏప్రిల్ 16 లోపు యుటిలైజేషన్ సర్టిఫికెట్ సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ.వీ. వాహనాలు, వ్యవసాయ సోలార్ పంప్ సెట్ల యూనిట్లకు సంబంధించి బ్యాంకు లింకేజీతో అమలు చేయడం జరుగుతుందని అన్నారు.ఏప్రిల్ 4 లోపు బ్యాంకు నుంచి రుణం మంజూరీకి అవసరమైన ప్రక్రియ పూర్తి చేయాలని, ఏప్రిల్ 7న ఎంపిక చేసిన అభ్యర్థులకు జిల్లా సొసైటీలు మంజూరి పత్రాలు జారీ చేయాల్సి ఉంటుందని, ఏప్రిల్ 9న ఎంపిక చేసిన అభ్యర్థులకు సంబంధించి ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు.అభ్యర్థులకు అవసరమైన శిక్షణ కూడా క్షేత్ర స్థాయిలో అందించేందుకు చర్యలు చేపడతామని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా రవాణ అధికారి శ్రీనివాసరావు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ఎల్డిఎం రవిప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# మహిళలు అద్భుతంగా రాణిస్తూ జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు..
## . జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి 18:లోకల్ గైడ్ :గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అనేక విభాగాలు, రంగాలలో మహిళలు రాణిస్తూ ఖమ్మం జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కొంత ఆలస్యం జరిగినప్పటికీ పండుగ వాతావరణంలో నేడు మహిళా దినోత్సవ వేడుకలు జరుపు కోవడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అనేక విభాగాలలో మహిళలు బాగా రాణిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ అనేక అంశాలలో ఖమ్మం జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచుతున్నారని తెలిపారు.మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, షీ టీమ్స్, భరోసా, ఇందిరా మహిళా శక్తి వంటి అనేక కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్య,




వైద్యం అన్ని రంగాలలో ఖమ్మం జిల్లా ముందుండేలా ఉద్యోగినులు, సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిపాలనలో మహిళా ఉద్యోగినులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మహిళా శిశు సంక్షేమ శాఖలో అనేక నూతన కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. మంచి పనితీరుతో విధులు నిర్వహిస్తున్న మహిళ సిబ్బందికి నేడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు భద్రత కల్పించే విధంగా సఖి కేంద్రం పనిచేస్తుందని అన్నారు. అనంతరం డి.ఆర్.ఓ. పద్మశ్రీ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో మహిళా ఉద్యోగినులు, జిల్లా అధికారులు, సిడిపిఓ., డి.హెచ్.ఈ. డబ్ల్యూ సమీన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి -18:లోకల్ గైడ్ :అటవీ, రెవెన్యూ సరిహద్దు భూ వివాదాలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల డి.ఎఫ్.ఓ. లతో కలిసి అటవీ, రెవెన్యూ భూముల సరిహద్దులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ, అటవీ భూమి సరిహద్దులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కనకగిరి ఘాట్ అటవీ ప్రాంతం సంబంధించి కొంత భాగం భూమి రికార్డ్, సరిహద్దులు సరిగ్గా నమోదు కాలేదని తెలిపారు. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలో సమాంతరంగా సర్వే




నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. అటవీ, రెవెన్యూ శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సిబ్బందితో కూడిన బృందాలను ఏర్పాటు చేయాలని, వీరు 15 రోజులలో సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. కోర్టు కేసులు మినహాయించి రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూ వివాదాల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. పరిష్కారమయ్యే సర్వే నెంబర్ వివాదాలను రెవెన్యూ, అటవీ అధికారులు మండలాల వారీగా ఎంపిక చేయాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ సర్వే చేపట్టే ముందు అటవీ, రెవెన్యూ అధికారులు కూర్చొని గైడ్ లైన్స్ ఫ్రేమ్ చేసుకొని సులభంగా పరిష్కారమయ్యే సర్వే నెంబర్లను ఎంపిక చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రక్రియ ప్రారంభించడమే క్లిష్టమైన సమస్యలతో ప్రారంభిస్తే ఎటువంటి పురోగతి ఉండదని కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కనకగిరి ఘాట్ అటవీ ప్రాంతం సంబంధించి ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలో కల్వకుండా కొంత భాగం మిగిలి పోయిన భాగాన్ని సర్వే చేసి రెవెన్యూ బౌండరీ క్షేత్ర స్థాయిలో ఫిక్స్ చేసుకోవాలని, నాలుగు బృందాల ద్వారా సర్వే నిర్వహించి ఖమ్మం జిల్లా బౌండరీలో గల అటవీ, రెవెన్యూ భూములు మన పరిధిలో రికార్డు నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రం సింగ్, కొత్తగూడెం డిఎఫ్ఓ కృష్ణా గౌడ్, ఖమ్మం ఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామివారి దర్శనం చేసుకున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కుటుంబ సభ్యులు



భద్రాచలం/దుమ్ముగూడెం(లోకల్ గైడ్):తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సభ్యులు దుమ్ముగూడెం మండలం పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు. బుధవారం పర్ణశాలలో స్వామివారి దర్శనానికి వచ్చిన ఆయన కుటుంబ సభ్యులకు దేవస్థానం అర్చక స్వాములు సాంప్రదాయం ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి పట్టు వస్త్రాలు అందజేసి ఆలయ విశిష్టతను వివరించారు. అలాగే తీర్థప్రసాదాలను అందించారు.తరువాత కుటుంబ సభ్యులు పర్ణశాలలోని గోదావరి నదిలో బోటు విహారం చేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగులు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# షాపింగ్ మాల్స్‌లో బంగారు రింగుల దొంగతనం..నిందితుడు అరెస్ట్





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కూకట్‌పల్లి పరిధిలో జనవరి, ఫిబ్రవరి 2026 నెలలలో ప్రముఖ షాపింగ్ మాల్స్‌లో జరిగిన బంగారు రింగుల దొంగతనాలపై పోలీసులు విజయవంతంగా చర్యలు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేశారు. 2026 జనవరి 23న సాయంత్రం సుమారు 7.00 గంటల సమయంలో కూకట్‌పల్లి ఏ.ఎస్.రాజు నగర్‌లోని సిఎంఆర్ షాపింగ్ మాల్‌లో, అలాగే 2026 ఫిబ్రవరి 02న రాత్రి సుమారు 8.00 గంటల సమయంలో మలబార్ గోల్డ్ షాపింగ్ మాల్‌లో జరిగిన రెండు వేర్వేరు ఘటనలపై ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు క్రైమ్ నంబర్లు 229/2026, 230/2026 కింద బిఎన్‌ఎస్ చట్టంలోని సెక్షన్లు 318(2), 303(2) ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అదేవిధంగా పంజగుట్ట సిఎంఆర్ మాల్‌లో జరిగిన మరో ఘటనపై క్రైమ్ నెంబర్ 177/2026 కింద కేసు నమోదైంది. ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం, నిందితుడు షాపింగ్ మాల్‌లో రింగ్ కొనుగోలు చేస్తానని చెప్పి సేల్స్ సిబ్బందిని మభ్యపెట్టి, ట్రేలో ఉన్న అసలు బంగారు రింగులను దొంగిలించి, వాటి స్థానంలో నకిలీ (రోల్డ్ గోల్డ్) రింగులను పెట్టి పారిపోయేవాడు. ఈ కేసును కూకట్‌పల్లి సిఐ కె.సుబ్బారావు ఆదేశాల మేరకు క్రైమ్ సిబ్బంది సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించి, సాంకేతిక ఆధారాలు సేకరించి, ఫీల్డ్ స్థాయిలో దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు చురుకైన చర్యలు తీసుకొని నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడి వివరాలు ఇలా ఉన్నాయి, మేరుగు సాగర్ (30 సంవత్సరాలు), తండ్రి: మేరుగు రవి, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి. నివాసం: జై లక్ష్మీ నగర్ కాలనీ, బీరంగూడ, అమీన్ పూర్ మండలం, సంగారెడ్డి జిల్లా. స్వగ్రామం: రాజీవ్ నగర్, పెద్దపల్లి జిల్లా. జప్తు చేసిన బంగారు రింగులు: పంజగుట్ట కేసు (క్రైమ్ నెంబర్ 177/2026):10 రింగులు, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 229/2026): 14 రింగులు, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 230/2026): 8 రింగులు, మొత్తం 32 బంగారు రింగులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో ఎస్ఐ పి.రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ రవీందర్, అమృత్ రావు, కానిస్టేబుల్స్ కృష్ణ, అజామ్, నాగార్జున కీలక పాత్ర పోషించారు.

# శ్రీ రాందాస్ అగర్వాల్ జయంతి సందర్భంగా వైశ్య ఏక్తా దివాస్

**వైశ్య సమాజానికి రాందాస్ అగర్వాల్ సేవలు ఎనలేని**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్**



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి :వైశ్య రత్న,గొప్ప సామాజిక సేవకులు, ఆర్యవైశ్యుల ఐక్యత కోసం జీవితాంతం కృషి చేసిన శ్రీ రాందాస్ అగర్వాల్ జయంతి సందర్భంగా ఈ రోజు 10 దేశాల్లో నిర్వహిస్తున్న వైశ్య ఏక్తా దివాస్ కార్యక్రమాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైశ్యులను ఏకతాటి పైకి తీసుకు రావడం కోసం శ్రీ రాందాస్ అగర్వాల్ జీవితాంతం కృషి చేయడం జరిగిందని వారి జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆర్యవైశ్యులు రాజకీయంగా సామాజికంగా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడం కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైశ్యులందరినీ ఏకం చేయడం కోసం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి వైశ్య సమాజాభివృద్ధికి ఎంతగానో పాటుపడడం జరిగిందని,వారి జయంతి సందర్భంగా గోశాలలో గోవులకు పశుగ్రాసాన్ని,దానాను అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్ కోశాధికారి కస్వ వెంకన్న ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ ఎల్లంకి సుదర్శన్ సభ్యులు మందుల రామచంద్రం,నిర్వాహకులు బచ్చు విజయ్ లు పాల్గొనడం జరిగింది.

# ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు అండగా ఎమ్మెల్యే మదన్ మోహన్

**తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నసరిత కి 2,60,000 ఆర్థిక సహాయం**




లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ, అవసరమైన వేళల్లో వెంటనే స్పందించే నాయకత్వం ఎలా ఉండాలో మరోసారి నిరూపించారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ ఎల్లారెడ్డి మండలం , మాచాపూర్ గ్రామానికి చెందిన పెద్దమ్మగారి సరిత గారు అనారోగ్యంతో బాధపడుతూ అత్యవసర శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. సాధారణ కుటుంబానికి చెందిన సరిత కుటుంబం ఇప్పటికే వైద్య ఖర్చులతో ఆర్థికంగా చితికిపోయి తీవ్ర ఆందోళనలో పడింది. కుటుంబ సభ్యులు ఆశ్రయించడానికి మార్గం లేక ఎమ్మెల్యే మదన్ మోహన్ గారిని సంప్రదించారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు, ఆలస్యం చేయకుండా ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా ₹2,60,000 రూపాయల ఎల్.ఓ.సి మంజూరు చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆర్థిక సహాయం అందడంతో సరిత గారి చికిత్సకు మార్గం సుగమమైంది.ఇలాంటి క్లిష్ట సమయంలో మా కుటుంబానికి దేవుడిలా నిలిచారు" అంటూ సరిత గారి కుటంబ సభ్యులు భావోద్వేగంతో ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఎమ్మెల్యే గారి తక్షణ స్పందనను ప్రశంసించారు. ప్రజా సేవనే ధ్యేయంగా తీసుకుని, ప్రతి కుటుంబానికి భరోసాగా నిలుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి సేవా భావం నియోజకవర్గంలో విశేషంగా చర్చనీయాంశమైంది.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశం

**నల్లగొండ జిల్లా కలెక్టర్,**

**జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 18 . (లోకల్ గైడ్) అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు కావాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశమని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. బుధవారం తన చాంబర్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం షెడ్యూల్ ను జారీచేయనున్నదని, ఇందులో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ వారిగా ఏజెంట్లను నియమించాలని కోరారు. 2002 లో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, 25 సంవత్సరాల తర్వాత తిరిగి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. ఇందులో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎస్ ఐ ఆర్ లో మ్యాపింగ్ కానీ వారిని తప్పనిసరిగా మ్యాపింగ్ చేసుకోమని చెప్పాలన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ భాగంగా ఓటర్ గా నమోదయ్యేందుకు ఉన్న అర్హతలు తెలియజేస్తూ భారత పౌరుడై ఉండి ,18 సంవత్సరాలు పూర్తి చేసి, సంబంధిత నియోజకవర్గంలో నివాసి అయి ఉండాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సవ్యంగా నిర్వహించేందుకుగాను అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఈఆర్వోలు, మండల స్థాయిలో ఏఈఆర్ఓ, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు ఉంటారని కలెక్టర్ వెల్లడించారు. దీన్ని దృష్టి లో ఉంచుకొని అన్ని రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఏజెంట్లు పారదర్శకంగా ఉండాలని, వీరి ద్వారా ఓటర్లకు ముఖ్యంగా మ్యాపింగ్ కాని వారికి మ్యాపింగ్ చేసేలా అవగాహన కల్పించాలని, ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ గురించి అందరికి తెలియజేయాలని ఎన్యుమరేషన్ కానీ వారు తప్పనిసరిగా ఎన్యుమరే షన్ చేయించుకునేలా చూడాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లు మ్యాపింగ్ కాని వారందరూ మ్యాపింగ్ అయ్యేలా అవగాహన కల్పించాలని, ఎన్యుమరేషన్ విషయంలో బిఎల్ఏ లను నియమించడంతో పాటు, బిఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు సహకరించాలని, ఎన్యుమరేషన్ దరఖాస్తులను అందరు ఓటర్లకు ఇప్పించేలా చూడాల్సిన బాధ్యత బిఎల్ఏ, బిఎల్ ఓ లపై ఉందని ఆయన చెప్పారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ లు గృహాలను సందర్శించడం జరుగుతుందని ఇంకా మ్యాపింగ్ కానీ వారు మ్యాపింగ్ చేయించుకోవాలని, ఎన్యుమరేషన్ కై ఎన్నికల సంఘం సూచించిన 12 డాక్యుమెంట్లలో ఏదో ఒకటి ఆధారంగా చూపించాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు.స్థానిక సంస్థల ఇంచార్జీ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ముంతాజ్ అలీ, బిజెపి నుండి లింగస్వామి, టిడిపి నుండి రఫీ, ఏపిపి నుండి అద్దంకి రవి, సిపిఐఎం నుండి నర్సిరెడ్డి, బి ఎస్ పి నుండి యాదగిరి, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, ఎన్సీపీ నుండి రఫీ, ఎం ఐ ఎం నుండి బషీరుద్దీన్ ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యా

# ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ




మాగనూర్ మార్చి 18(లోకల్ గైడ్) ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ముస్లింలకు ఇచ్చే పండుగ తోఫా ను బుధవారం మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మాగనూర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో నిరుపేదలైనటువంటి ముస్లిం లకు మండల తహశీ ల్దార్ ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాగనూరు సర్పంచ్ జనార్ధనమ్మ కాంగ్రెస్ నాయకులు శివరామరెడ్డి,కృష్ణయ్య ఉప సర్పంచ్ పి.రాజు మాగనూరు మండల మైనార్టీ నాయ కుడు మౌలాలి, కాంగ్రెస్ నాయకులు, మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మైనారిటీ సోదరులు, లబ్ధిదారులు ప్రజలు తదితరులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆర్ & బి గెస్ట్ హౌస్‌లో మీడియా సమావేశం నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



లోకల్ గైడ్ తెలంగాణ కామిరెడ్డి ప్రతినిధి:కామారెడ్డిలో అంతర్జాతీయ స్థాయి క్రీడా వసతుల అభివృద్ధి: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ కామారెడ్డి పట్టణంలోని ఆర్ & బి గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ గారు స్పోర్ట్స్ మరియు పబ్లిక్ హెల్త్ అధికారులతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు.ఇఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కామారెడ్డిని క్రీడల హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు.ఇందిరాగాంధీ స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు రూ. 8 కోట్ల నిధులు కేటాయించామని వెల్లడించారు.అదేవిధంగా, స్టేడియాన్ని ఇండోర్ స్టేడియంగా అభివృద్ధి చేయడానికి అదనంగా ఒక ఎకరా స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి స్థలం కోరగా, వెంటనే ఆమోదం తెలిపి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఆ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్‌కు అందజేసినట్లు వెల్లడించారు.ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధి పనులను మరియు ప్రతిపాదిత ఇండోర్ స్టేడియం స్థలాన్ని అధికారులు కలిసి పరిశీలించినట్లు పేర్కొన్నారు. స్టేడియం అభివృద్ధికి టెక్ మహీంద్రా సంస్థ సుమారు రూ. 70 లక్షల వరకు సహకారం అందించినట్లు తెలిపారు.స్టేడియంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలు తెలియజేశారు అంతర్జాతీయ ప్రమాణాలతో రన్నింగ్ ట్రాక్ ఏర్పాటుఆధునాతన డ్రైనేజీ వ్యవస్థగ్యాలరీలు మరియు ప్రేక్షకుల సౌకర్యాలుప్రతిపాదిత స్థలంలో అత్యాధునిక ఇండోర్ స్టేడియం నిర్మాణంఅదనంగా క్రీడాకారులకు అవసరమైన జిమ్, 8 లైన్ల వాకింగ్ ట్రాక్, రైఫిల్ షూటింగ్ సౌకర్యం, టెన్నిస్ కోర్టులు, వాలీబాల్ కోర్టులు, టేబుల్ టెన్నిస్ వంటి ఆధునిక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్టేడియానికి సంబంధించిన భూమి రికార్డులను సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి ఆక్రమణలు లేకుండా హద్దులను స్పష్టంగా నిర్ణయించాలని అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వాలు క్రీడలను నిర్లక్ష్యం చేశాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ వేదికలపై రాణించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కామారెడ్డి యువతకు మెరుగైన శిక్షణ అందించేందుకు ఈ స్టేడియం కీలక వేదికగా మారుతుందని అన్నారు.నిధుల మంజూరు ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. పట్టణ నడిబొడ్డున ఉన్న ఇందిరాగాంధీ స్టేడియం రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఉమాశ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, పాత రాజు, సుతారి రమేష్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఐరేనీ సందీప్ ,గుడుగుల శ్రీనివాస్,పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# బీసీలను అవమానపరిచే విధంగా మాట్లాడిన. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుండి తొలగించాలి

**బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



మిర్యాలగూడ మార్చి 18 (లోకల్ గైడ్ తెలంగాణ )జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలను అడుగడుగునా అవమానిస్తూ,ఆత్మగౌరవాన్ని, ధెబ్బతీస్తు బీసీల ద్రోహిగా మారి, కులగజ్జితో వ్యవహరిస్తున్న రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రి పదవి నుండి తక్షణమే తొలగించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. నిన్న అసెంబ్లీ లాబీలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షుడిగా జగ్గారెడ్డి అయితే 100 సీట్లు గెలుస్తామని,పార్టీ రాష్ట్రంలో ఇంకా పుంజుకుంటుందనీ మాట్లాడడం చూస్తే బీసీలపై ఆయనకు బిసిల పట్ల పచ్చి వ్యతిరేకత ఉన్నట్లు స్పష్టం అవుతుందని లింగంగౌడ్ అన్నారు.ఆ విధంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడటాన్ని నిరసిస్తూ పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు.టీపిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ నియమాకం జరిగిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన జరగడం,కాంగ్రెస్ పార్టీ పదవుల నియామకాలు 70 శాతం బహుజనులకు కేటాయించడం, డిసిసి అధ్యక్షులు నియామకాలలో బీసీలకు ప్రాధాన్యత కల్పించడం, ఎమ్మెల్సీ పదవులలో బీసీ ఎస్సీ ఎస్టీ మహిళ కేటాయించడం, నిన్న మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలలో బీసీలు పెద్ద ఎత్తున గెలవడంతో, ఇది జీర్ణించుకోలేని కోమటిరెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను తొలగిస్తే రెడ్డి రాజ్యం కు అడ్డు ఉండదని ఉద్దేశంతో కోమటిరెడ్డి బలుపెక్కిన మాటలు మాట్లాడుతున్నాడని లింగంగౌడ్ మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానశీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మంత్రి కోమటిరెడ్డిని మంచి వర్గం నుండి తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, దోనేటి శేఖర్,సత్య ప్రకాష్, నాయుడు, సురేష్ యాదవ్, మురళీకృష్ణ,ప్రశాంత్, రవితేజ, హేమంత్,ఆర్యన్ తదితరులు పాల్గొన్నారు.

# కళాభారతిలో మెడికల్ విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ




లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కళాభారతిలో నిర్వహించిన మెడికల్ కళాశాల విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ పూర్తి చేసిన విద్యార్థులను ఘనంగా సన్మానించి, వారికి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ప్రసంగించిన షబ్బీర్ అలీ గారు, వైద్య విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఈ రోజు మీ జీవితంలో ఒక కీలక మైలురాయి. మీరు సాధించిన విజయం మీ కుటుంబ సభ్యులు, గురువులు మరియు కామారెడ్డి జిల్లాకు గర్వకారణం అని పేర్కొన్నారు.డాక్టర్ అంటేనే ప్రజలకు కనిపించే దైవం. రోగి బాధలో ఉన్నప్పుడు అతనికి ముందుగా కనిపించేది డాక్టర్ ముఖమే. కాబట్టి మీరు కేవలం ఉద్యోగం చేయడం కాదు, సమాజానికి సేవ చేసే మహోన్నత వృత్తిలోకి అడుగుపెడుతున్నారు అని అన్నారు. వైద్యులు తమ వృత్తిలో సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని, పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. "ఒక చిరునవ్వుతో ఇచ్చే సేవ, ఒక మంచి మాటతో ఇచ్చే ధైర్యం అనేక ప్రాణాలను కాపాడగలవు" అని అన్నారు.కామారెడ్డిలో చదివిన విద్యార్థులు ప్రపంచస్థాయికి ఎదగగల సామర్థ్యం కలవారని, తమ ప్రతిభతో జిల్లాకు దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.స్థానికంగా ప్రాక్టీస్ చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ నాగేశ్వరరావును ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.అలాగే వైద్య విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉండాలని, వైద్య శాస్త్రంలో మారుతున్న పరిజ్ఞానాన్ని అలవరచుకోవడం అవసరమని తెలిపారు.తల్లిదండ్రుల త్యాగాలు, గురువుల మార్గదర్శకత్వాన్ని మరువకుండా, వారికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యాబోధన చేసిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించిన ఆయన, వారి కృషి వల్లే విద్యార్థులు ఈ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు.ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యంగా వైద్య విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక సౌకర్యాలు మరియు సంక్షేమ పథకాలను అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ, వారు చదివిన కళాశాల పేరు దేశవ్యాప్తంగా వినిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వాల్య రాథోడ్, మున్సిపల్ చైర్మన్ ఉమాశ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, పాత రాజు, సుతారి రమేష్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఐరేనీ సందీప్ ,గుడుగుల శ్రీనివాస్, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ మార్చి 18 (లోకల్ గైడ్ తెలంగాణ)మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పర్వదినం అని ఆయన పేర్కొన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ, ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలని కోరుకున్నారు. రైతన్నలు, సబ్బండ వర్గాల సంక్షేమం దిశగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టి, ప్రజల జీవితాల్లో మరింతగా గుణాత్మక మార్పును తీసుకురావాలని ఆశించారు. ఉగాది పచ్చడి మాదిరి, జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతీ సందర్భాన్ని వివేచనతో ఎదుర్కోవడం ద్వారానే మంచి చెడులు అర్థమై జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో సాగునీరు తాగునీరు పుష్కలంగా లభించి, సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని నల్లమోతు భాస్కర్ రావు ఆకాంక్షించారు.

## జక్కుల సత్యనారాయణకు ధార్మిక సేవా రత్న పురస్కారం

## శ్లోక వాన్టన్ ఫౌండేషన్- హైదరాబాద్ ఆధ్వర్యంలో



కుత్బుల్లాపూర్ మార్చి 18 ( లోకల్ గైడ్ ప్రతినిధి) శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలుఉగాది పురస్కారాలు 2026 ఘనంగా రవీంద్ర భారతి లోనిర్వహించారు. ఈ సందర్భంగా జక్కుల సత్యనారాయణ వారికి ఉగాది వేడుకలు -2026 పురస్కరించుకొని ధార్మిక సేవా రత్న పురస్కారము ప్రధానం చేశారు ఈ సందర్భంగా చెక్కులపూడి సత్యనారాయణ ఈ అవార్డురాటం నాకు చాలా సంతోషంగా ఉందని మునుముందు నాకు ఎంతో బాధ్యతను పెంచిందని వారు అన్నారు. వారిని సభలో పాల్గొన్న భర్తలు ప్రముఖులు బంధుమిత్రులు స్నేహితులు వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. సేవ్ ఎర్త్ ఫౌండేషన్-హైదరాబాద్ ఇండియా, శ్లోక వాన్టన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జస్టిస్ బి.చంద్రకుమారైకోర్టు ప్రధాన న్యాయమూర్తి(విశ్రాంత) - ముఖ్య అతిథులు డా. టి. సురేందర్ అయ్యళ్వార్ సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మర్రి కృష్ణారెడ్డి, పొన్న కృష్ణమూర్తి, నరసయ్య తాత, అమల, సురేష్, సంగారెడ్డి, సహస్ర, డాక్టర్ లకావత్ సిల్మా నాయక్, ఖ్యాతి, రామానుజయ్య, సత్యనారాయణ, కోటయ్య, రామచంద్ర వర్ధన్, గంగాధర్ గుప్తా, రమణాచార్యులు, కవితా శ్రీ, శ్రీలత రాణి తదితరులు పాల్గొన్నారు.""""""

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల పై ఉద్యమం చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు.



లోకల్ గైడ్ తెలంగాణ కామారెడ్డి ప్రతినిధి:బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, రైతు వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, స్కాలర్ షిప్ లు, ఫీజు రియాంబర్స్ మెంట్ సకాలంలో మంజూరు చేయటం లేదని, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలని, అర్హులైన వృద్ధులు, వికలాంగుకి, వితంతువులకు పింఛన్లు చెల్లించాలని, ఇల్లు లేని వారికి ఇళ్లు ఇవ్వాలని, రైతు భరోసా సకాలంలో క్రమం తప్పకుండా చెల్లించాలని, బీజేపీ ఆధ్వర్యంలో గత సోమవారం అన్ని మండల కార్యాలయాలలో ధర్నా నిర్వహించి, వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, 20 వ తేదీన జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని, 23 రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులు అసెంబ్లీ ముట్టడి చేస్తామని అన్నారు. రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ ఉద్యమం ఆగదని అన్నారు.

# గోపినగర్ బీసీ హాస్టల్ భూమిపై అక్రమంగా కబ్జా యత్నం

-అప్రమత్తమైన స్థానికులు అడ్డుకట్ట

-యువకులు, పెద్దల చొరవతో స్థలం రక్షణ..ఎమ్మార్వో, జేసీ, కార్పొరేటర్‌కు ఫిర్యాదు




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గోపినగర్‌లోని బీసీ హాస్టల్‌కు సంబంధించిన ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణానికి యత్నం జరిగిన ఘటన స్థానికంగా ఆందోళనకు దారితీసింది. కొంతమంది వ్యక్తులు కాంపౌండ్ ప్రాంతంలో చొరబడి నిర్మాణ పనులు ప్రారంభించే ప్రయత్నం చేసినట్లు సమాచారం. ఈ విషయం




గమనించిన గోపినగర్ ప్రాంత పెద్దలు, యువకులు వెంటనే స్పందించి ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. హాస్టల్‌కు కేటాయించిన స్థలం ప్రజా ప్రయోజనాలకు సంబంధించినదని పేర్కొంటూ, ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగనివ్వబోమని వారు స్పష్టం చేశారు. ఈ ఘటనపై స్థానికులు వెంటనే సంబంధిత అధికారుల కు ఫిర్యాదు చేశారు. ఎమ్మార్వో, జాయింట్ కలెక్టర్ (జేసీ), స్థానిక కార్పొరేటర్ దృష్టికి విషయం తీసుకెళ్లి, భూమిని రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, గోపినగర్ ఘటన మరో ఉదాహరణగా నిలిచింది. ప్రజల అప్రమత్తత వల్ల ఈసారి స్థలం రక్షించబడినప్పటికీ, అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే భూముల రికార్డులను కచ్చితంగా పర్యవేక్షించడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, రెగ్యులర్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించడం అత్యవసరం. ప్రజలు, అధికారులు కలిసి పనిచేసినప్పుడే ఇలాంటి అక్రమాలను పూర్తిగా అరికట్టవచ్చు అని విశ్లేషకులు అంటున్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రామంచ మహేందర్ రెడ్డి,

అక్కన్నపేట బిజెపి మండల అధ్యక్షులు



హుస్నాబాద్ మార్చి 18, లోకల్ గైడ్: ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అక్కన్నపేట బిజెపి మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన , అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన కందుకూరి అరుణాచారి కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యువజనపథకం ద్వారా లబ్ధి పొందాలని తెలిపారు. కందుకూరి అరుణాచారి మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యువజన పథకంలో తనకు ఈ కిట్టూ వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మేము మోడీ గారి విశ్వకర్మ యోజన పథకంలో అప్లై చేసుకుని, సిద్దిపేటలో క్లాసు అటెండ్ చేసుకొని మాకు కేంద్ర ప్రభుత్వం ద్వారా రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. చేతు వృత్తుల వారికి చేయూతను అందిస్తూ కులాలను నూతన పద్ధతిలో కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారికి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి, అలాగే మాకు కిట్టును అందించిన అక్కన్నపేట మండల బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు, మండల ప్రధాన కార్యదర్శిలు చెరుకు సంపత్, మడక రవికుమార్ బిజెపి మహిళా మోర్చా మాజీ ఉపాధ్యక్షురాలు మేడమైన సరూప బిజెపి ఎస్టీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, సంజీవరెడ్డి, జగదీశ్వర చారి, పల్లె ప్రభాకర్ రెడ్డి, నేరెళ్ల రమేష్, బొంకురి రజినీకాంత్, గంపల మధు, మిట్టపల్లి సత్యనారాయణ, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాను ఒకే దఫాలో ఇవ్వాలి, రెండు లక్షలకు పైగా ఉన్న రుణమాఫీని వెంటనే అమలు చేయాలి-

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్)' రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ.



రంగారెడ్డి జిల్లా బ్యూరో,(లోకల్ గైడ్ ):రైతు భరోసాను ఒకే దఫాలో ఇవ్వడంతో పాటు రెండు లక్షలకు పైగా ఉన్న రుణమాఫీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు ( ఏఐకేఎస్ ) సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ డిమాండ్ చేశారు. బుధవారం రైతు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు రైతు భరోసా ఒకే దఫాలో రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు. పంటల బీమా పథకం రాష్ట్ర స్థాయిలో రూపొందించి అమలు చేసి రుణమాఫీ (రెండు లక్షలకు పైగా ఉన్న) పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. మొక్కజొన్న పంటను మార్క్ఫెడ్ ద్వారా క్యింటాలు కు 2400 రూపాయలకు కొనుగోలు చేసి యూరియాను రైతులకు యాప్ ద్వారా అందించే విధానంలో లోపాలను సరిదిద్ది సక్రమంగా సులభతరంగా అందించాలని కోరారు. అదే విదంగా కౌలు రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని, మహిళా రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని , సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, భూ భారతి మార్గదర్శకాలలో సాదా బైనామా కు సంబంధించి అమ్మిన వారి అంగీకారం -ఈ నిబంధనను తొలగించి సాదా బైనామా మార్గదర్శకాలను సవరించి అమలు చేయాలని, దీనివల్ల 9 లక్షల మంది రైతులకు న్యాయం జరుగుతుందని పశ్యపద్మ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ప్రభు లింగం, ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు , రంగారెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్, సుభాన్ రెడ్డి ,మొయినాబాద్ మండల రైతు సంఘం నాయకులు యాదయ్య, శంషాబాద్ మండలం రైతు సంఘం నాయకులు శివారెడ్డి, మహిళా రైతు మహిళా నాయకురాలు వజ్రాల అరుణ, హరిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.హామీలను నెరవేర్చాలని , రైతు భరోసా ఒకే దఫాలో రైతుల ఖాతాలో జమ చేయాలని,పంటల బీమా పథకం రాష్ట్ర స్థాయిలో రూపొందించి అమలు చేయాలని రుణమాఫీ (రెండు లక్షలకు పైగా ఉన్న) పూర్తి స్థాయిలో అమలు చేయాలని , మొక్కజొన్న పంటను మార్క్ఫెడ్ ద్వారా క్యింటా కు ఉన్న 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని , యూరియాను రైతులకు యాప్ ద్వారా అందించే విధానంలో లోపాలను సరిదిద్ది సక్రమంగా సులభతరంగా అందించాలని, కౌలు రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని, మహిళా రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని , సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, భూ భారతి మార్గదర్శకాలలో సాదా బైనామా కు సంబంధించి అమ్మిన వారి అంగీకారం -ఈ నిబంధనను తొలగించి సాదా బైనామా మార్గదర్శకాలను సవరించి అమలు చేయాలని, దీనివల్ల 9 లక్షల మంది రైతులకు న్యాయం జరుగుతుందని పశ్యపద్మ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ప్రభులింగం, ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పర్వతాలు , రంగారెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్, సుభాన్ రెడ్డి ,మొయినాబాద్ మండల రైతు సంఘం నాయకులు యాదయ్య, శంషాబాద్ మండలం రైతు సంఘం నాయకులు శివారెడ్డి, మహిళా రైతు మహిళా నాయకురాలు వజ్రాల అరుణ, హరిత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో మెరిసిన చైతన్య విశ్వభారతి స్కూల్ విద్యార్థి




పెద్దపల్లి , మార్చి 18:(లోకల్ గైడ్) నవోదయ విద్యాలయ సమితి 2026 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో జిల్లా స్థాయిలో హనుమంతునిపేటకు చెందిన విద్యార్థి గన్నబోయిన శ్రీ వాత్సవ 10వ ర్యాంకు సాధించి సత్తా చాటిండు. అత్యుత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని చైతన్య విద్యా భారతి హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ తిరునహరి లక్ష్మణస్వామి, ప్రిన్సిపల్ జ్యోతి మరియు ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు అభిలాషించారు.

# పారా క్వాట్ విషం సేవించిన యువతికి పునర్జన్మనిచ్చిన మలక్ పేట యశోద డాక్టర్లు

నిపుణుల బృందం సమన్వయంతో అత్యవసర చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన బహుళ వైద్య నిపుణులు..

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 18. (లోకల్ గైడ్)పారా క్వాట్ అనే అత్యంత ప్రమాదకరమైన విష పదార్థాన్ని సేవించి ప్రాణప్రాయస్థితిలో ఉన్న యువతిని మలక్ పేట యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బహుళ వైద్య నిపుణులు అత్యాధునిక వైద్య చికిత్స అందించి ప్రాణాలు కాపాడారని సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జి. సుధాకర్, కన్సలెంట్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ గుత్తా శశిధర్ రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని శాలిని రెసిడెన్సిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల ఒక ఘటనలో 28 ఏళ్ల మహిళ సుమారు 10,15 మిల్లీలీటర్ల పారా క్వాట్ విషపదార్థాన్ని సేవించిందని ఆమెను మొదట స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడ







గ్యాస్ట్రిక్ లావేజ్ చేసి ఒకసారి హీమోపర్ఫ్యూషన్ చికిత్స అందించారని తెలిపారు . అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం ఆమెను మలక్ పేట యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి తరలించారని ప్రాణప్రాయ స్థితిలో ఉన్న ఆ యువతికి వైద్య నిపుణులు సమయానికి అందించిన అత్యాధునిక వైద్య చికితతో ప్రాణాలు కాపాడగలిగారని అన్నారు. పారా క్వాట్ విషపూరితం శరీరంలోని కిడ్నీలు, కాలేయం, ఊపిరితిత్తులు జీర్ణాశయ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదకరమైన రసాయనం అని సమయానికి చికిత్స అందించకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. ఆమెను మొదట స్థానిక ఆసుపత్రికి తరలించగా అక్కడ గ్యాస్ట్రిక్ లావేజ్ చేసి ఒకసారి హీమోపర్ఫ్యూషన్ చికిత్స అందించారని తెలిపారు. అక్కడ జనరల్ మెడిసిన్, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ పుల్మనాలజీ నిపుణుల బృందం సమన్వయంతో ఆమెకు అత్యవసర చికిత్స ప్రారంభించడం జరిగిందన్నారు.ఆసుపత్రిలో చేర్చిన తరువాత చేసిన వివరణాత్మక వైద్య పరీక్షల్లో ఆమెకు తీవ్రమైన కిడ్నీ దెబ్బతినడంతో పాటు జీర్ణాశయ శ్లేష్మక పొర దెబ్బతిన్నట్లు గుర్తించారని తెలిపారు. గ్యాస్ట్రోఎంటరాలజీ నిపుణుల సూచన మేరకు చేసిన యూపర్ జీ ఐ ఎండోస్కోపీ పరీక్షలో ఈరోసివ్ గ్యాస్ట్రిటిస్ గ్రేడ్, డి ఈసోఫగైటిస్ ఉన్నట్లు తేలిందని ఇది విషపూరితం కారణంగా కడుపు, ఆహారనాళంలో తీవ్రమైన వాపు ఏర్పడినట్లు సూచిస్తుందని ల్యాబ్ పరీక్షల్లో వైట్ బ్లడ్ సెల్స్ పెరగడం కిడ్నీ పనితీరు క్రమంగా తగ్గడం గమనించారని తెలిపారు . యూరిన్ డైథియోనైట్ పరీక్ష పాజిటివ్ రావడంతో పారా క్వాట్ విషపూరితం నిర్ధారణ అయిందని పారా క్వాట్ విషపూరితం అనుమానంఈరోసివ్ గ్యాస్ట్రిటిస్‌గ్రేడ్ డి ఈసోఫగైటిస్అక్యూట్ కిడ్నీ ఇంజరీ హీమోపర్ఫ్యూషన్ అనంతరంహెపటైటిస్చేసిన చికిత్సలు కీలక వైద్య నిర్వహణ జనరల్ ఫిజీషియన్ డా. గుత్తా శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో వైద్య బృందం చేపట్టిన చికిత్సలుశరీరంలో ఉన్న విషపదార్థాన్ని తొలగించేందుకు రెండు సార్లు హీమోపర్ఫ్యూషన్ కిడ్నీ పనితీరును మెరుగుపర్చేందుకు రెండు సార్లు డయాలసిస్ఇన్‌ట్రావీనస్ యాంటీబయాటిక్స్ మరియు సహాయక మందులుఈసోఫగైటిస్ గ్యాస్ట్రిటిస్‌కు ప్రత్యేక గ్యాస్ట్రోప్రొటెక్టివ్ చికిత్సకిడ్నీ కాలేయ పనితీరుపై నిరంతర పర్యవేక్షణ తో చికిత్సకు రోగి క్రమంగా స్పందించింది కిడ్నీ పనితీరు మెరుగుపడుతూ రావడంతో పాటు హెపటైటిస్ లక్షణాలు కూడా తగ్గాయన్నారు.ఆమెకు సాఫ్ట్ డైట్ ఇవ్వగా బాగా సహించిందని రైల్స్ ట్యూబ్, ఫోలీస్ క్యాథెటర్ తొలగించడంతో క్రమంగా ఆమె శారీరకంగా కోలుకొని స్వయంగా నడిచే స్థితికి వచ్చిందని దీంతో పరిస్థితి మెరుగుపడడంతో అవసరమైన మందులు ఫాలోఅప్ సూచనలతో కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు.యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందనఈ కేసు ద్వారా అత్యంత ప్రమాదకరమైన పారాక్వాట్ విషప్రయోగాలను సమర్థంగా నిర్వహించడంలో మలక్‌పేట్‌లోని యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉన్న ఆధునిక క్రిటికల్ కేర్ సదుపాయాలు మరియు మల్టీ-డిసిప్లినరీ వైద్య నైపుణ్యం మరోసారి వెల్లడయ్యాయి. విషప్రయోగం వంటి అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన నిర్ధారణ, హీమోపర్ఫ్యూషన్ మరియు డయాలసిస్ వంటి అధునాతన చికిత్సలు, అలాగే జనరల్ మెడిసిన్, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ మరియు పల్మనాలజీ నిపుణుల సమన్వయంతో అందించిన వైద్య సేవలు రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడడంలో కీలక పాత్ర పోషించాయి. యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్, హైదరాబాద్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, యశోద హాస్పిటల్స్ అన్ని శాఖల్లో హీమోపర్ఫ్యూషన్, డయాలసిస్, అత్యాధునిక క్రిటికల్ కేర్ యూనిట్లు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మరియు 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండి పారాక్వాట్ వంటి అత్యంత విషపూరిత పదార్థాల వల్ల కలిగే సంక్లిష్ట కేసులను కూడా సమయానికి సమగ్ర వైద్య సేవలతో విజయవంతంగా నిర్వహించగలమని తెలిపారు ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్లు డి ఉగంధర్,డా. కిషన్ నున్సవాతా, కే శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ చిదుర, ఏ. వాసు కిరణ్ రెడ్డి తదితరులున్నారు.

# హైదరాబాద్‌లోని ట్రాన్స్‌జెండర్, ఇంటర్‌సెక్స్ మరియు క్వీర్ వర్గాలు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) సవరణ బిల్లు, 2020ని ఖండిస్తున్నాయి

కుబ్బులాపూర్ మార్చి 18 ( లోకల్ గైడ్ ప్రతినిధి)ఐక్యరాజ్యసమితి సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్, 2026 మార్చి 13వ తేదీ సాయంత్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (విచారణల పిటిషన్) సవరణ బి 2525ను లాంఛనంగా ఆమోదించడానికి, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు, సంఘాలు మరియు ప్రతినిధులు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సంఘం, తమ హక్కుల కోసం పాకులాడే ట్రాన్స్‌జెండర్ల ముఠాను బహిర్గతం చేసే ప్రమాదమున్న ఈ బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న ఖండన స్వరంలో గొంతు కలిపింది.రాజ్యాంగ హక్కుల విషయంలో ఒక అడుగు వెనక్కిబ్రైడెన్స్‌ప్యాడ్‌లోని ట్రాన్స్‌జెండర్, ఇంటర్‌సెక్స్, జెండర్ కన్‌ఫార్మింగ్ మరియు క్వీర్ కమ్యూనిటీలు దీనిని నిస్సందేహంగా ఖండిస్తున్నాయి, కానీ ఇది ఉన్నత వర్గాల గుర్తింపులను తుడిచివేస్తుంది, భారీ వైద్య ప్రక్రియలను తప్పనిసరి చేస్తుంది, కమ్యూనిటీ మద్దతు నెట్‌వర్క్‌లను కనుమరుగు చేస్తుంది మరియు చట్టపరమైన ఉనికి శస్త్రచికిత్స అందుబాటుపై ఆధారపడి ఉండే ద్విముఖ లింగ వ్యవస్థను నిర్దేశిస్తుంది. ఇది సంస్కరణ కాదు, ఇది సుప్రీంకోర్టు యొక్క నాల్సా ( ఎన్ ఏ ఎల్ బి ఏ) తీర్పుకు, 2018 చట్టానికి మరియు కష్టపడి సాధించిన రాజ్యాంగ రక్షణల ఆదేశాలకు విరుద్ధం.ఈ సవరణ స్వీయ గుర్తింపు స్థానంలో, ప్రభుత్వం నియమించిన జిల్లా వైద్య అధికారి ద్వారా తప్పనిసరి వైద్య ధృవీకరణను ప్రవేశపెట్టాలని ప్రతిపాదిస్తోంది. దీనికి నిర్దిష్టమైన అధికార పరిధి, గుర్తింపు లేదా జవాబుదారీతనం ఉండవు. వైద్యపరంగా, ట్రాన్స్‌జెండర్ గుర్తింపును నిర్ధారించడానికి లేదా తిరస్కరించడానికి ఎటువంటి రోగనిర్ధారణ సూచిక లేదు. ఈ పత్రం ఇంకా ఒక నిబంధనను ప్రవేశపెడుతుంది, దీని ప్రకారం లింగ నిర్ధారణ శస్త్రచికిత్స చేయించుకున్న వ్యక్తి జిల్లా మేజిస్ట్రేట్‌కు నివేదించాల్సి ఉంటుంది. ఇది రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక గోప్యతా హక్కును ఉల్లంఘిస్తుంది. తమ లింగాన్ని నిరూపించుకోవడానికి శారీరక పరీక్షల ద్వారా వ్యక్తులను బలవంతం చేయడం శాస్త్రీయంగా సమర్థనీయం కాకపోవడమే కాకుండా, తీవ్రమైన మానసిక క్షోభను మరియు అస్థిరతను కలిగిస్తుంది.ఎవరు వెనుకబడిపోతారుహైదరాబాద్‌లోని సమాజం ఈ బిల్లు వల్ల ముఖ్యంగా ఆందోళన చెందుతోంది. ట్రాన్స్‌జెండర్ వ్యక్తి అనే నిర్వచనాన్ని కొన్ని సామాజిక-సాంస్కృతిక గుర్తింపులు మరియు ఆసక్తులకు పరిమితం చేయడం ద్వారా, ఈ బిల్లు భారతదేశం అంతటా ఉన్న వివిధ సాంస్కృతిక వర్గాలలో భాగం కాని ట్రాన్స్‌జెండర్ వ్యక్తులను, లింగభేదం లేని వారిని మరియు



జెండర్-వర్స్ వ్యక్తులను మినహాయిస్తుంది. ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు ఈ చట్టం ద్వారా గుర్తించబడిన సామాజిక-సాంస్కృతిక నేపథ్యాల కారణంగా పూర్తిగా అశక్తులుగా పరిగణించబడతారు. వారు పుట్టుకతోనే ఆడవారిగా గుర్తించబడటం వలన ఇప్పటికే తీవ్రమైన వివక్షను ఎదుర్కొంటున్నారు మరియు ఒక మహిళగా తప్పనిసరిగా ప్రవర్తించాల్సిన భారాన్ని మోస్తున్నారు, అలాగే అనేక సందర్భాల్లో సురక్షితంగా బయటకు రాలేకపోతున్నారు. ఈ బిల్లు వారి వాస్తవాలను మరింత తీవ్రతరం చేస్తుంది.లింగభేదం లేని వ్యక్తులను పురుష లింగ గుర్తింపులతో కలిపి చూడటం అనేది, విభిన్న గుర్తింపులను ఒకే సమూహంగా చేర్చడం ద్వారా ఇంటర్‌సెక్స్ మానవ హక్కుల ఆందోళనలను తొలగిస్తుంది.బలవంతపు అనుపాలన, బలవంతపు గుర్తింపుఈ బిల్లు చట్టపరమైన గుర్తింపు ఇవ్వాలంటే వైద్య జోక్యం తప్పనిసరి. ఇది వ్యక్తులను, వారికి ఇష్టం లేని, అందుబాటులో లేని లేదా వైద్యపరంగా చేయించుకోలేని శస్త్రచికిత్సల వైపు బలవంతంగా నెడుతుంది. చాలా మంది యువ ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు తమ సొంత కుటుంబాలు మరియు సామాజిక వలయాలలోనే యుక్తవయస్సుకు వచ్చారన్న వాస్తవాన్ని విస్మరిస్తూ, ఇది ప్రజలను వారి ఇష్టానికి విరుద్ధమైన సామాజిక-సాంస్కృతిక సమాజ నిర్మాణాలలోకి నెడుతుంది. తమ సొంత అంతర్గత అధికార నిర్మాణాలను కలిగి ఉన్న ఈ సమాజాలలోకి బలవంతంగా ప్రవేశించడం ప్రజలను వెట్టిచాకిరి, పేదరికం మరియు దోపిడీకి గురిచేయడమే అవుతుంది.వైద్యపరంగా సహకరించలేని వారికి చట్టపరమైన గుర్తింపు ఉండదు. ఇది ఒక రకమైన అస్తిత్వరహిత పౌరసత్వాన్ని సృష్టిస్తుంది, దీనిలో హక్కుల లభ్యత శస్త్రచికిత్స లభ్యతపై ఆధారపడి ఉంటుంది. ఈ బిల్లు ప్రకారం మిగిలినవి అసలు ఉనికిలోనే ఉండవు.నేరం రక్షణ కాదుఈ బిల్లు సెక్షన్ 18 కింద ఒక నేర నిబంధనను ప్రవేశపెడుతుంది, దీని ప్రకారం ఒకరిని ట్రాన్స్‌జెండర్‌గా మారడానికి "ఆకర్షించినా" లేదా "ప్రలోభపెట్టినా" ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చు. అటువంటి ప్రవర్తన ఒక సామాజిక ధోరణిగా ఉందనడానికి విశ్వసనీయమైన ఆధారాలు లేవు. వాస్తవానికి ఉన్నది మరియు ఈ నిబంధన దేనికి ముప్పు కలిగిస్తుందంటే, ట్రాన్స్‌జెండర్ వ్యక్తులు ఆధారపడే విస్తృతమైన సామాజిక మద్దతు నెట్‌వర్క్‌కు. ఇందులో నిధుల సేకరణ, తాత్కాలిక గృహ సహాయం, హింసాత్మక కుటుంబాల నుండి తప్పించుకోవడానికి సహాయం, థెరపీకి ప్రాప్యత మరియు లింగ నిర్ధారణ ఆరోగ్య సంరక్షణ వంటివి ఉన్నాయి.చారిత్రాత్మకంగా ట్రాన్స్‌జెండర్ వ్యక్తులను రక్షించి, పోషించిన లింగ ధృవీకరణ సంరక్షణను అందించేవారు, వారికి మద్దతునిచ్చే తల్లిదండ్రులు మరియు సమాజ సభ్యులు ఇప్పుడు నేరారోపణ అనే ముప్పును ఎదుర్కొంటున్నారు. ఇది 1871 నాటి క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ మరియు 1919 నాటి తెలంగాణ యూనక్స్ యాక్ట్ వంటి వలసవాద కాలం నాటి చట్టాల వారసత్వాన్ని ప్రతిధ్వనిస్తుంది. ఈ చట్టాలు లింగ వైవిధ్యం గల వర్గాలను సహజంగానే వక్రబుద్ధి గలవారిగా మరియు నేరస్థులుగా పరిగణించాయి. ఈ సవరణ ముందు భారతీయ చట్టాలను వలసవాద రహితం చేస్తామన్న ప్రభుత్వ నిబద్ధత డొల్లగా మారింది.మా డిమాండ్ ట్రాన్స్ జెండర్స్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) సవరణ బిల్లు, 2026ను తక్షణమే, ఎటువంటి షరతులు లేకుండా ఉపసంహరించుకోవాలని హైదరాబాద్ సమాజం రాజకీయ నాయకులకుపిలుపునిచ్చింది.భవిష్యత్తులో చేసే ఏ సవరణ అయినా, 2010 చట్టంలో స్థాపించబడిన "ట్రాన్స్‌జెండర్ వ్యక్తి" నిర్వచనాన్ని నిలుపుకోవాలి, నల్సా (2014) వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా మరియు కె. ఎస్. పుట్టస్వామి (రిటైర్డ్) మరియు యాంట్. వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2017) తీర్పుల ద్వారా ధృవీకరించబడిన స్వీయ-గుర్తింపు హక్కును సమర్థించాలి, మరియు భారతదేశవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌జెండర్ వర్గాలతో అర్థవంతమైన, ప్రజాస్వామ్య సంప్రదింపుల ద్వారా మాత్రమే దీనిని అభివృద్ధి చేయాలి. కాశి ట్రాన్స్ జెండర్ ఉమెన్, తెరిసా స్వేచ్ఛ తదితరులు పాల్గొన్నారు

## రేపే రైతు మేళా ప్రారంభం ఏర్పాట్లలో అధికారుల బిజీ

### 150 స్టాళ్లను పరిశీలించిన కలెక్టర్ హైమావతి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి18(లోకల్ గైడ్ తెలంగాణ):నంగునూరు మండలం నర్మెట్టలో నిర్మితమైన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం మరియు రైతు మేళా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ నెల 22న ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఫ్యాక్టరీ ప్రారంభం జరగనుండగా, 19న రాష్ట్ర మంత్రులు రైతు మేళాను ప్రారంభించనున్నారు.బుధవారం సంబంధిత అధికారులతో కలిసి ఫ్యాక్టరీ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్ హెలిప్యాడ్, బహిరంగ సభ వేదికతో పాటు రైతు మేళా కోసం ఏర్పాటు చేస్తున్న 150 స్టాళ్లను పరిశీలించారు.వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మార్క్‌ఫెడ్, ఫిషరీస్, నాబార్డ్, విజయ డైరీ, బ్యాంకులు,



సహకార సంస్థలు తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ స్టాళ్లలో రైతులకు ఉపయోగపడే పరికరాలు, నమూనాలు, లైవ్ స్టాక్ ప్రదర్శనలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.19 నుంచి 22 వరకు నిర్వహించే ఈ రైతు మేళాను ప్రతిరోజూ 3,0005,000 మంది రైతులు సందర్శించే అవకాశముండటంతో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారాణి, ఉద్యానవన అధికారి సువర్ణ, పశుసంవర్ధక శాఖ అధికారి కొండల్ రెడ్డి, డిఆర్డీఓ జయదేవ్ ఆర్య, ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, ఆర్ అండ్ బి, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు తదితరులు పాల్గొనారు

## సర్పంచ్‌ల శిక్షణలో అదనపు కలెక్టర్ మార్గదర్శనం మానవ అభివృద్ధికి ప్రాధాన్యం




సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి18:(లోకల్ గైడ్ తెలంగాణ) మందపల్లిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (చీూజ)లో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) జిల్లా పంచాయతీ అధికారితో కలిసి సందర్శించి మార్గదర్శకాలు అందించారు.గ్రామ అభివృద్ధి కేవలం మౌలిక వసతులకే పరిమితం కాకుండా, విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, త్రాగునీటి వంటి మానవ అభివృద్ధి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని తెలిపారు.మహిళా సర్పంచ్‌లు రిజర్వేషన్ అవకాశాన్ని సమర్థంగా వినియోగించుకోవాలని, రాజకీయ విభేదాలను పక్కనబెట్టి గ్రామ అభివృద్ధి



కోసం కలిసి పనిచేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.గ్రామాల్లో మద్యపానం, మాదకద్రవ్యాల నిర్మూలనతో పాటు పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, చెట్ల పెంపకం, ప్లాస్టిక్ నియంత్రణపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్‌ల కోసం ఏర్పాటు చేసిన "గ్రామ జీవన చక్రం" ఎగ్జిబిషన్‌ను కూడా పరిశీలించారు.

## కారేపల్లి మంటిసోరి స్కూల్ లో ఉగాది సంబరలు ఘనంగా

### -స్కూల్ ప్రిన్సిపాల్ మీనీ జోజో




ఖమ్మం జిల్లా, కారేపల్లి :లోకల్ గైడ్, మార్చి 18 : కారేపల్లి మండల కేంద్రంలోని మంటిసోరి స్కూల్ లో ఉగాది సంబరలు పిల్లలాల కేరితాలతో, పంచ్చని మావిడాకుల తోరణాలతో అంబరాన్ని అంటిన్నాయి. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మీనీ జో జో ఉగాది విశిష్టతను పిల్లలకు వివరణ ఇస్తూ మాట్లాడుతూ ఇది తెలుగు వారి నూతన సంవత్సరం . చైత్ర శుద్ధ పాడ్యమి నాడు బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించాడని నమ్మకం. వసంత రుతువు ప్రారంభంలో, ప్రకృతి కొత్త చిగుర్లతో పచ్చదనంతో ఉట్టిపడుతుండగా, షడ్రుచుల పచ్చడితో ఈ పండుగను జరుపుకుంటారు, ఇది జీవితంలోని కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని సూచిస్తుంది అనీ ఉగాది విశిష్టతాను తెలిపినారు . అలాగే ఉగాది పచ్చడి (షడ్రుచులు): ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు జీవితంలోని వివిధ అనుభవాలను ప్రతిబింబిస్తాయి.వేపపువ్వు (చేదు): బాధ్యతలు, కష్టాలు.బెల్లం (తీపి): సంతోషం.చింతపండు (పులుపు): సవాళ్లు, వికారం.ఉప్పు (ఉప్పదనం): ఆసక్తి, జీవన రుచి.కారం: కోపం, అసహనం.మామిడికాయ (వగరు): కొత్త ఆశలు, కొత్త పనులు.ఆచారాలు: ఇళ్లను శుభ్రం చేసుకోవడం, కొత్త బట్టలు ధరించడం, పచ్చడి ఆస్వాదించడం, మరియు పంచాంగ శ్రవణం (వచ్చే ఏడాది ఫలితాలు వినడం) ఈ పండుగలో ప్రధాన భాగాలు.ప్రకృతి పండుగ: ఇది రైతులు కొత్త వ్యవసాయ పనులను ప్రారంభించే సమయం, దీనిని 'ఏరువాక' అని కూడా పిలుస్తారు అన్నారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలతో ఉగాది పచ్చడి తినిపించి, వివిధ సంస్కృతికా నృత్యలను విద్యార్థులతో ప్రదర్శిపాజేసినారు. ఈ కార్యక్రమం స్కూల్ అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భోసి పాఠశాలలో ఉగాది సంబరాలు. ఉగాది పచ్చడి చేసి పంచిన విద్యార్థులుఉగాది విశిష్టతను ప్రాముఖ్యతను తెలియజేసిన ఉపాధ్యాయులు.



నిర్మల్ :లోకల్ గైడ్:గత ఉగాది విశ్వావసునామ సంవత్సరముకు బాయ్ బాయ్ చెప్పి నూతన ఉగాది పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ తానూర్ మండలంలోని భోసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు సంవత్సరాది సందర్భంగా ముందస్తుగా ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది.విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా సంప్రదాయబద్ధంగా ప్రకృతిలో లభించే షడ్రుచులు (వగరుకై)మామిడికాయ చేదుకై వేప పూత పులుపు కోరకు చింతపండు కారం ఉప్పు బెల్లం సేకరించి ఉగాది పచ్చడి తయారు చేశారు. ఉత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి



ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి సహ ఉపాధ్యాయులు సంజయ్ రావు,గణేష్ లు మొత్తం 60 తెలుగు సంవత్సరాలు ల గురించి సంక్షిప్తంగా విద్యార్థులకు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఉగాది నుండి ప్రకృతిలో జరిగే ఎన్నో రకాల మార్పుల గురించి తెలియజేస్తూఉగాది సమయం నుంచి వసంత ఋతువు ప్రారంభమవుతుందని. ఈ సమయంలో ప్రకృతిలో అనేక అందమైన మార్పులు కనిపిస్తాయని, కొత్త ఆకులు మొలకెత్తడం,పూల వికాసం:పక్షుల కిలకిలారావం,పంటల పెరుగుదల,ఉష్ణోగ్రత పెరగడం, సువాసనైన గాలులు,పూల సువాసనతో గాలి తీయగా అనిపిస్తుందని వివరిస్తూ ఈ మార్పులు ఉగాది పండుగతో కొత్త ఆరంభాన్ని, ప్రకృతి పునరుజ్జీవాన్ని సూచిస్తాయని తెలియజేశారు. మన భారతదేశంలో చాలామంది ఆంగ్ల సంవత్సరమును జనవరిని కొత్త సంవత్సరమన మనీ మురిసిపోతుంటారని అది కరెక్ట్ కాదని తెలిపారు నిజమైన నూతన సంవత్సరం అంటే ఉగాది అని గుర్తు చేశారు ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల ప్రాముఖ్యతను వారు వివరిస్తూ,జీవితం లోని సుఖదుఃఖాలను సూచిస్తాయని తెలియజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఉగాది పండుగ విశిష్టత, తెలుగు సంవత్సరాది ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం విద్యార్థులు తోటి విద్యార్థులతో సహా ఉపాధ్యాయులను సైతం ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి సహఉపాధ్యాయులు సంజయ్ రావు, వందన,సుధాకర్, గంగాధర్, దూర్పత్ రెడ్డి,శ్రీధర్ (పి.డి.),గణేష్, శ్రీదేవి, సంగీత,నీల, నవీన్ కుమార్, రవి, శంకర్ లు విద్యార్థులు పాల్గొన్నారు

## 15వ వార్డులో రంజాన్ కానుకలు పంపిణీ...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 15వ వార్డు టేకులబస్తిలో వార్డు కౌన్సిలర్ చింతల వసంత స్థానిక ముస్లింలకు రంజాన్ పండుగ కానుకలు బుధవారం పంపిణీ చేశారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముస్లింల పవిత్ర రంజాన్ పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సరఫరా చేస్తున్నటువంటి ఈద్ ముబారక్ కానుకలను అందజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతు ముస్లిం కులస్తుల పవిత్ర రంజాన్ మాసంలో భక్తిశ్రద్ధలతో ఎంతో పవిత్రతో కఠినంగా ఉపవాస రోజును కొనసాగిస్తు నెలరోజుల తర్వాత ఎంతో ఘనంగా రంజాన్ పండుగను జరుపుకుంటారని,వారు సంపాదించే దానిలో 10శాతం పేదవారి కోసం సహాయం చేయాలని ఒక సంకల్పంతో ముస్లిం కుటుంబాలు అందరు కూడా ఈ ఆచారాన్ని పాటిస్తుండడం హర్షణీయం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఇస్తున్న కానుకలను ప్రతి ముస్లిం పేద కుటుంబాలకు అందజేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే పూర్తి సహాయ సహకారాలతో కానుకలు సకాలంలో ముస్లిం కుటుంబాలకు అందేవిధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న కానుకల ద్వారాముస్లింలు అందరు పవిత్ర రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సోషల్ మీడియా మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ దేవసాని ఆనంద్,వార్డు ఇంచార్జి కన్నూరి వెంకటేష్,నాయకులు దెబ్బెటి రమేష్,ఎస్ కె గౌస్,కన్నూరి రాజలింగు,నక్క శంకర్,బొల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినది . ఇట్టి సమావేశంలో నూతన కార్యవర్గం అధ్యక్షులుగా జిటి గోపాల చార్యులు , సెక్రెటరీ ఆర్ వెంకటేశ్వరరావు , ట్రెజరర్ వి కోటేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐఆర్ఎఫ్ అనుబంధంగా ఉన్నది , కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సంస్థ నుండి విడిపోయి ప్రస్తుతం ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ కు అనుబంధంగా మారుటకు అందరూ సభ్యులు ఆమోదంతో ఈ సంస్థలో చేరడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు .

## ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్



ఖమ్మం, మార్చి 18:లోకల్ గైడ్ :ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ సుగ్గులవారి తోటలో రమజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు హాజరై, ప్రభుత్వం ముస్లిం సోదరీమణులకు అందజేస్తున్న రమజాన్ తోఫాను తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రమజాన్ పర్వదినం పరస్పర సౌహార్దం, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు.



ముస్లిం మహిళలకు తోఫాలు అందజేస్తూ వారి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి, సుఖసంతోషాలు అందరికి కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, రామయ్య, బుజ్జి, వల్ల బుజ్జి ప్రసాద్, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి జీవితమంతా పోరాడిన మహా నాయకుడు యనమాల వెంకటయ్య.



తొర్రూరు (లోకల్ గైడ్ )తను నమ్మిన సిద్ధాంతం కోసం తన జీవితాంతం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు యనమల వెంకటయ్య అని, కామ్రేడ్ యనమల వెంకటయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తొర్రూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, గోపలగిరి సర్పంచ్ యనమాల సావిత్ర-శ్రీనివాస్, వైవి ఆప్త మిత్రుడు బిఆర్ఎస్ నాయకులు చామకూర ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య, న్యూ డెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న లు అన్నారు. బుధవారం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ యనమాల వెంకటయ్య 4వ వర్ధంతి సందర్భంగా మండలంలోని గోపలగిరి గ్రామంలో వారి స్వగృహం వద్ద వై వి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి సభలో ముందుగా సిపిఎం పార్టీ జెండాను మండల కార్యదర్శి ఎండి యాకూబ్ ఆవిష్కరించి కామ్రేడ్ వెంకటయ్య స్థూపానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు ఎండి యాకూబ్, బొల్లం అశోక్ లు మాట్లాడుతూ పగలు రాత్రి అనే తేడా లేకుండా ప్రజా సమస్యలపైనే ఎప్పుడు దృష్టి సారించే వారిని వారు చూపిన బాటలోనే మేము పయనిస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. గ్రామ సర్పంచ్ యనమాల సావిత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ మా మామయ్య ఆశయాలను పునికి పుచ్చుకొని గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు ఎలాంటి కష్టనష్టాలు రాకుండా నిత్యం కృషి చేస్తానని అన్నారు. కామ్రేడ్ యనమాల వెంకటయ్య జీవితమే చూపించిన మార్గమే మాకు ఆదర్శమని వారి ఆశయ సాధనకు నిత్యం కృషి చేస్తామన్నారు. అనంతరం చామకూర ఐలయ్య, పెరుమాండ్ల గుట్టయ్యలు మాట్లాడుతూ పార్టీలు ఏవైనా చివరిదాకా కమ్యూనిస్టుగా బ్రతకడం ఎంతో కష్టమని ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తట్టుకొని తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎం పార్టీలోనే ఉంటూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిత్యం చివరిదాకా ఎర్రజెండా నీడలోనే ప్రాణాలు విడిచిన యనమాల వెంకటయ్య జీవితం ఎందరికో ఆదర్శమని ప్రస్తుత తరుణంలో వైవి లాంటి నాయకులు రావాలని ఆకాంక్షించారు. మా పార్టీలు వేరైనా వామపక్ష భావాలు ఉండడంతో అందరం ప్రజా సమస్యల పట్ల నిత్యం పోరాడేవారిమని గుర్తు చేసుకున్నారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు యనమాల రవి, యనమాల క్రాంతి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ ఆసుపత్రులలో నీటి సమస్య తలెత్తకూడదు..!

- అధికారులను ఆదేశించిన మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

- మహబూబ్నగర్ జిల్లా కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం



మహబూబ్నగర్ మార్చ్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాలు,హాస్టళ్లుఏరియా ఆసుపత్రిపి. హెచ్.సి.లు,సబ్ సెంటర్ లలో వేసవి లో త్రాగు నీరు,పారిశుధ్యం,డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.బుధవారం మిషన్ భగీరథ ,వైద్య ఆరోగ్య శాఖ,పంచాయతీ రాజ్,విద్యా శాఖ,మహిళా,శిశు సంక్షేమ శాఖ ల అధికారులతో నిర్వహించిన జిల్లా త్రాగు నీరు,పారిశుధ్య కమిటీ సమావేశంలోజిల్లా కలెక్టర్ త్రాగు నీరు,వర్షపు నీరు నిల్వ,టాయిలెట్ లు,తదితర సమస్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, పి.హెచ్.సి లలో ప్రాధాన్యత నిచ్చి విద్య,వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు.వేసవిలోత్రాగు నీటి సమస్య,,డ్రైనేజీ,పారిశుధ్యం చర్యలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాలల్లో త్రాగు నీరు సమస్య,టాయిలెట్ సమస్య లపై చర్చించారు.జడ్చర్ల ఏరియా ఆసుపత్రి లో పారిశుధ్య,డ్రైనేజీ సమస్య పరిశీలించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.పాఠశాలల్లో ఈ.జి.ఎస్.ద్వారా మంజూరైన 139 టాయిలెట్ లలో 58 ప్రగతి లో ఉన్నట్లు,3 పూర్తి అయినట్లు డి.ఆర్.డి. ఓ, తెలిపారు.ఈ పనులన్నీ ప్రాధాన్యత నిచ్చి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.1163 అంగన్వాడి లలో 44 చోట్ల త్రాగు నీరు సమస్య ఉందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి తెలిపారు.మిషన్ భగీరథ ఈ ఈ త్రాగు నీటి సమస్య పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్వచ్ఛ భారత్ మిషన్ కింద సిటిజన్ పోర్టల్ ద్వారా,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వాటికి వ్యక్తిగత మరుగు దొడ్లు మంజూరు చేస్తున్నట్లు డి.ఆర్.డి.ఓ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లకు 594 కు గాను173 వ్యక్తి గత మరుగు దొడ్లు మంజూరు చేసినట్లు డి.ఆర్.డి.ఓ తెలుపగా మిగతా వాటిని కూడా మంజూరు చేయాలని సూచించారు.కమ్యూనిటీ సోక్ పిట్ లు పనులు కూడా సమీక్షించారు పంచాయతీ కార్యదర్శులు,ఎం.పి.ఓ.లతో సమీక్షించి పనులు పూర్తికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,మిషన్ భగీరథ ఇంట్రా ఈ ఈ జయా బాయి,డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్,జిల్లా సంక్షేమ అధికారిని జరీనా,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు

# ఝాన్సీ రెడ్డి చేరికల పేరుతో హంగామా తప్ప చేసింది ఏమీ లేదు

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన వేటు తప్పదు.

ఈదురు ఐలయ్య మండల పార్టీ అధ్యక్షులు



తొర్రూర్ (లోకల్ గైడ్ )మహాబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ బుధవారం ఉదయం టి పి సి సి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి కొంత మందికి కండువాలు కప్పి పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్ అంటూ సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు పెట్టడం జరిగింది. ఈ విషయంపై నియోజకవర్గ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఝాన్సీ రెడ్డి కండువాలు కప్పిన వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వారికి బిఆర్ఎస్ పార్టీ ఎలాంటి సంబంధం లేదు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ మీద మా నాయకులు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మీద ప్రజల్లో రోజు రోజు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్చుకోలేని ఝాన్సీ రెడ్డి కొత్త డ్రామాలకు తెర లేపుతున్నదని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన పోచంపల్లి కుందూరు వర ప్రసాద్ రెడ్డి (వెంకన్న బాబు),సుధాగాని మనోహర్, రసాల వెంకన్న, కాన్వాయ్ గూడెం మద్దెల ఆంజనేయులు తదితరులు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన విషయం ఆధారాలతో తెలుసుకొని బీఆర్ఎస్ పార్టీ గతంలోనే వీరిని సస్పెండ్ చేసిన విషయం తెలుసుకోవాలని సూచించారు. వారి సస్పెండ్ కోసం గ్రామ కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసి మరీ సస్పెండ్ చేసిన విషయం కూడా ఐలయ్య గుర్తు చేశారు. ఝాన్సీ రెడ్డికి మీడియా ముఖంగా ఒకటే సవాల్ చేస్తున్న పెద్దవంగర మండలంలో కోవర్టు రాజకీయాలు చేసి గెలిచిన మీరు మండల ప్రజల కొరకు, మండల అభివృద్ధి కొరకు మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పని పూర్తి చేసి ప్రజలకు అందించింది ఎందో చెప్పాలి అని అన్నారు. ఇలాంటి రాజకీయాలు చేసినందుకే తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో మీ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పారు. అధికార బలంతో దొంగ ఓటుతో మున్సిపాలిటీ పీఠం గెలుచుకున్న మీకు పాలకుర్తి ప్రజలు తొందరలోనే బుద్ధి చెప్పుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ, మాజీ తొర్రూరు ఏ ఎం సి చైర్మన్ కేతిరెడ్డి సోమ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, మండల నాయకులు శ్రీరాం సుధీర్, సలిదండి సుధాకర్, కాన్వాయి గూడెం సర్పంచ్ కాసాని హరీష్ , పోచంపల్లి సర్పంచ్ కుందూరు వెంకన్న,వడ్డే కొత్తపెల్లి సర్పంచ్ దంతాలపెల్లి పరశురాములు, రాజమన్సింగ్ తండా సర్పంచ్ గుగులోత్ పటేల్ నాయక్, పాలకేంద్రం చైర్మన్ తొర్రూరు దాసర సమ్మయ్య, ఎక్స్ ఎం పి టి సి సుదగాని రామ్మూర్తి, మండల సంయుక్త కార్యదర్శి కుందూరు వెంకన్న, మాజీ సర్పంచ్ ధరావత్ రాజేందర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధరావత్ రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జటోత్ కిషన్ నాయక్, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి కూతురు అనుదీప్, గిరగాని రవి, మైలపాక యాకయ్య, తండాల శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పర్వదినాన్ని సోదరభావంతో, మతసామరస్యంతో జరుపుకోవాలి. .

రంజాన్ సందర్భంగా ప్రభుత్వ పరంగా మైనార్టీలకు దావత్-ఏ -ఇఫ్తార్ విందు, ప్రభుత్వ సహాయాలు.



(లోకల్ గైడ్ ) జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్. ప్రభుత్వ ఆదేశాల మేరకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనార్టీలకు దావత్-ఇ-ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.బుధవారం నల్గొండ లోని స్టార్ ఫంక్షన్ లో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన దావత్- ఏ-ఇఫ్తార్ విందులో కలెక్టర్ పాల్గొన్నారు .రంజాన్ సందర్భంగా ప్రభుత్వం పేద మైనార్టీ లకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను (తోఫా) పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లాకు మొత్తం 5,250 గిఫ్ట్ ప్యాకెట్లు కేటాయించగా,



నల్గొండ నియోజకవర్గానికి 1,250 ప్యాకెట్లు అందజేయనున్నట్లు చెప్పారు .మైనార్టీ ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని. మైనార్టీలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ఈ పథకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.పవిత్ర రంజాన్ మాసాన్ని అల్లా కృపతో శాంతియుతంగా, సౌభ్రాతృత్వంతో జరుపుకోవాలని, రంజాన్ సమాజంలో ఐక్యతను పెంపొందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆఫీజ్ ఖాన్ డి.ఎస్.పి శివరాంరెడ్డి డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, తహసిల్దార్ పరశురాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి బషిరుద్దిన్, డాక్టర్ ఎంఎ ఖాన్,తదితరులు పాల్గొన్నారు .

## సమృద్ధిగా అందుబాటులో ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లు:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

భయాందోళనలతో గ్యాస్ సిలిండర్ బుకింగ్ చేసుకోవద్దు



పెద్దపల్లి, మార్చి 18:(లోకల్ గైడ్)జిల్లాలో ఎల్.పి.జి గ్యాస్ సిలిండర్లు స్టాక్ సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు అనవసర ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మన జిల్లాలో గత రెండు రోజులలో సరాసరి కంటే 40% అధికంగా గ్యాస్ సిలిండర్ బుకింగ్ జరిగాయని, ప్రజలు భయాందోళనలతో గ్యాస్ సిలిండర్ బుక్ చేయవద్దని కలెక్టర్ కోరారు.3 నుంచి నాలుగు రోజుల వ్యవధిలో గ్యాస్ సిలిండర్ డెలివరీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో సమృద్ధిగా గ్యాస్ సిలిండర్ల స్టాక్ అందుబాటులో ఉందని, గ్యాస్ సిలిండర్ స్టాక్ అంశాన్ని జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తుందని ప్రజలు అనవసర భయాందోళనలకు గురి కావద్దని కలెక్టర్ పేర్కొన్నారు ఎల్.పి.జి సిలిండర్లను బ్లాక్ మార్కెట్ కు తరలించి కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 12 కేసులు నమోదు చేసి 29 సిలిండర్స్ సీజ్ చేయడం జరిగింది. జిల్లాలో 15 డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగుతుందని వాటి డెలివరీలో ఏవైనా ఆటంకాలు ఎదురైతే జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నంబరు 08728 224045ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. గృహ సంబంధిత అవసరాలకు సరఫరా చేసే ఎల్.పి.జి సిలిండర్లను ప్రతి రోజు ఆర్డీఓలు, తహసీల్దార్లు, సివిల్ సప్లై అధికారులు పర్యవేక్షిస్తున్నారని,ఎల్.పి.జి సిలిండర్ల సరఫరా పై వదంతులు నమ్మి ఆందోళన చెందవద్దని గృహ వినియోగానికి, ఆసుపత్రులకు, విద్యా సంస్థలకు, వృద్ధాశ్రమాలకు, ప్రభుత్వ సంస్థలకు సరఫరా చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇఫ్తార్ విందులలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ టెలీకామ్ నగర్, గచ్చిబౌలి డివిజన్ ప్రశాంత్ హిల్స్ ప్రాంతాలలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమాలలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత, సౌహార్దం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో మారబోయిన రవి యాదవ్, సయ్యద్ నసీర్, సయ్యద్ రహ్మత్, సయ్యద్ షబ్బీర్, సయ్యద్ వజీర్, మొహమ్మద్ తాహెర్, మొహమ్మద్ బురాన్, షైక్ మునావర్ పాషా, ఖాదర్ ఖాన్, దినేష్ చౌదరి, నీరుడి కిరణ్ ముదిరాజ్, సడల నరేంద్ర, షైక్ ఫరియాజ్, గోల్కొండ షకీల్, అన్వర్ పాషా, అమానుల్లా ఖాన్, షైక్ ఇర్ఫాన్, మొహమ్మద్ అలీముద్దీన్, మొహమ్మద్ ఉమర్, షైక్ ఆయన్, షైక్ అద్నన్, షైక్ సలావుద్దిన, బాలరాజ్ సాగర్, రవీంద్ర సాగర్, నాగరాజ్ సాగర్, ఐత రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో రైతులకు అపార నష్టం..! వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.

పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలి: బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



హుస్నాబాద్, మార్చి18 (లోకల్ గైడ్:గత రెండు రోజులుగా భారీ ఈదురు గాలులతో కూడిన అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం వాటిల్లిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో గల భీమదేవరపల్లి సైదాపూర్ హుస్నాబాద్ అక్కన్న పేట తదితర మండలాల్లో మామిడి మరియు మొక్కజొన్న పంటలకు భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. దీనిపై వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. చేతికొచ్చిన పంట నేలరాలిపోవడంతో అన్నదాతలు హరిగోశ పడుతున్నారని,అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వపరంగా నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. నియోజక వర్గ వ్యాప్తంగా ఈసారి భారీగా మామిడి కాత వచ్చిందని, దీనిపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతన్నలకు దుఃఖమే మిగిలిందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## రాష్ట్ర ప్రజలకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు - మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, మార్చి 18, లోకల్ గైడ్ ; ఉగాది పర్వదినాన్ని ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలనిరాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు ఆయన పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ తెలుగు సంవత్సరాది ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు నెరవేర్చి.. ఏడాది పొడవునా సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీ పరాభవ నామసంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, సకల విజయాలు సిద్ధించాలని కోరుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంట లతో ప్రజలు ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈ పరాభవ నామ సంవత్సరం లో ఎలాంటి అవరోధాలు లేకుండా ఉండాలని, ఆ దేవుడిని వేడుకున్నారు. ఈ ఉగాది నుండి షడ్రుచుల మాదిరి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి ప్రభాకర్ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మిత్రులకు కామారెడ్డి జిల్లా శ్రేయాభిలాషులకు అధికారులకు ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు మాదిగ రాజకీయ పోరాట సమితి






R.బాగయ్య మాదిగ
రాష్ట్ర ఉపాధ్యక్షులు( MRPS)
కామారెడ్డి- జిల్లా
CELL NO:9390141717

## ఆదివాసీల భూముల రక్షణకు గళమెత్తిన కొత్తగూడెం నియోజకవర్గ బీ ఎస్ పీ ఇన్చార్జ్ కురిమెల్ల



కొత్తగూడెం : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్లో ఆదివాసీలు చేపట్టిన నిరవధిక నిరసన దీక్ష 3వ రోజుకు చేరుకుంది. అశ్వరావుపేట మండలం రామన్నగూడెం రెవెన్యూ గ్రామానికి చెందిన ఆదివాసీలు తమ భూముల రక్షణ కోసం ఆందోళన కొనసాగిస్తున్నారు. ఆదివాసీలు తెలిపిన వివరాల ప్రకారం, రామన్నగూడెం గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 30, 36, 39లో కలిపి 1039.39 గుంటల ప్రభుత్వ భూమిని 1981లో, 199498 కాలంలో అప్పటి తహసీల్దార్లు పట్టాలుగా మంజూరు చేశారు. అప్పటి నుంచి ఆ భూముల్లో పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నామని, ప్రభుత్వం అందించే రైతు భరోసా వంటి పథకాల ప్రయోజనాలు కూడా పొందుతున్నామని వారు పేర్కొన్నారు. అయితే ఇటీవల అటవీ శాఖ అధికారులు ఈ భూములను అటవీ పరిధిలోకి చేర్చే ప్రయత్నం చేస్తూ, ఆదివాసీలపై కేసులు నమోదు చేయడం, వేధింపులకు గురిచేయడం జరుగుతోందని వారు ఆరోపించారు. 26 నవంబర్ 2025న సమాచార హక్కు చట్టం కింద అడిగిన ప్రశ్నకు అశ్వరావుపేట అటవీ క్షేత్ర అధికారి కార్యాలయం నుంచి రామన్నగూడెం రెవెన్యూ గ్రామ భూములు అటవీ పరిధిలో లేవని స్పష్టంగా తెలిపినప్పటికీ, ఇప్పటికీ వేధింపులు కొనసాగుతున్నాయని ఆదివాసి పోరాట సంఘం అధ్యక్షుడు మడకం నాగేశ్వరరావు తెలిపారు. ఇదిలా ఉండగా, లంకలపల్లి ప్రాంతంలో అటవీ భూమి తగ్గిపోవడంతో రామన్నగూడెం రెవెన్యూ భూమిని అటవీ శాఖ తమ ఆధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిరసన దీక్షకు మద్దతుగా కొత్తగూడెం నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జ్ కురిమెల్ల శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వమే గతంలో ఆదివాసీలకు పట్టాలు ఇచ్చిన భూములను తిరిగి తీసుకోవడం పూర్తిగా అన్యాయమని మండిపడ్డారు. కొంతమంది కుట్రపూరితంగా వ్యవహరించి ఆదివాసీల భూములు వారికి దక్కకుండా చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీల పోరాటం న్యాయసమ్మతమని స్పష్టం చేసిన శంకర్, జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రామన్నగూడెం గ్రామ ఆదివాసీలకు పూర్తి న్యాయం జరిగే వరకు బహుజన్ సమాజ్ పార్టీ వారి పోరాటానికి అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ నిరసనకు వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు మద్దతు తెలుపుతూ ఆదివాసీలకు సంఘీభావం ప్రకటిస్తున్నామన్నారు

## మాతృమూర్తి రాములమ్మకు పాత్రికేయుల ఘన నివాళి మిడ్జిల్ మండలంలో దశదినకర్మ కార్యక్రమం నిర్వహణ



మిడ్జిల్ మార్చి 18(లోకల్ గైడ్ ):మిడ్జిల్ మండలం ఆంధ్రప్రభ రిపోర్టర్ పోలేపల్లి సత్యనారాయణ గౌడ్ మాతృమూర్తి పోలేపల్లి రాములమ్మ ఇటీవల పరమపదించారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె దశదినకర్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి మండలంలోని పలు పత్రికల పాత్రికేయులు హాజరై రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ, రాములమ్మ సాధారణ గృహిణిగా ఉన్నప్పటికీ కుటుంబానికి విలువలు నేర్పిన మహనీయురాలని కొనియాడారు. ఆమె జీవితం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం టీయూడబ్ల్యూజే ఐజేయు మండల అధ్యక్షులు, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ఎన్నం మహేష్ కుమార్ మాట్లాడుతూ, "తల్లి అనేది ప్రతి మనిషి జీవితంలో అమూల్యమైన స్థానం కలిగినది. పోలేపల్లి సత్యనారాయణ గౌడ్ గారి తల్లి రాములమ్మ గారు ఎంతో సహనంతో, ప్రేమతో కుటుంబాన్ని నిలబెట్టిన గొప్ప వ్యక్తి. ఆమె మరణం కుటుంబానికి మాత్రమే కాదు, మాకు కూడా తీరని లోటు. ఇలాంటి సమయంలో మనం అందరం కుటుంబానికి అండగా నిలబడాలి. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మన తెలంగాణ రిపోర్టర్ శ్రీను, నేటి దర్శని రిపోర్టర్ బాస బాలనారాయణ, లోకల్ గైడ్ రిపోర్టర్ శీను నాయక్, వెలుగు రిపోర్టర్ మల్లేష్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ వరుణ్ రాజ్, వార్త రిపోర్టర్ పరంజ్యోతి, జనం సాక్షి రిపోర్టర్ భీమ్ రాజ్, మన ఊరు రిపోర్టర్ వై శ్రీనివాసులు, దిశా రిపోర్టర్ నిస్సార్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు. కార్యక్రమం అంతటా శోక వాతావరణం నెలకొనగా, కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతూ పలువురు పరామర్శించారు. రాములమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ ప్రార్థించారు.

## వారంతపు సంత (అంగడి ) టెండర్ లో మున్సిపల్ కు వచ్చే ఆదాయం తగ్గకుండా చూడాలి

అయిలేని మల్లికార్జున రెడ్డి



హుస్నాబాద్ , మార్చి 18 లోకల్ గైడ్: హుస్నాబాద్ లో జరిగే ప్రతి వారంతపు సంత (అంగడి ) టెండర్ లో మున్సిపల్ కు వచ్చే ఆదాయాన్ని తగ్గకుండా చూడాలని బిఆర్ ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి కోరారు. మంగళవారం ఆయన,బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ అంగడి లో పశు వులకు గాని, గొర్రె మేకలకు,అలాగే కూర గాయలు అమ్ముకునే వారికి, చిన్న చిన్న వ్యాపారులకు ఎక్కువ రేట్లు పెంచి రైతు లను, చిన్న వ్యాపారులను ఆర్థికంగా ఇబ్బందులు పెట్ట వద్దు అని కోరారు. అదే విధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అంగడి టెండర్ ను నిర్వహించాలని అయిలేని మల్లికార్జున రెడ్డి కోరారు.

## నిండు చంద్రుడు ఒకవైపు.. చుక్కలు ఒకవైపు - గొప్ప మనసు చాటుకుంటున్న 45వ డివిజన్ యువ నాయకులు మక్సూద్

– డివిజన్ పరిధిలోని హిందువులకు ఉగాది సందర్భంగా చీరలు, నిత్యవసరాలు పంపిణీ



మహబూబ్ నగర్ మార్చ్ 18 (లోకల్ గైడ్ ప్రతినిధి జీవి గౌడ్)మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ కు చెందిన యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్సూద్ తన గొప్ప గుణాన్ని చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎవ్వరూ ఆలోచించని విధంగా తన డివిజన్ పరిధిలోని హిందూ బంధువులందరికీ కూడా ఉగాది సందర్భంగా చీరలు అలాగే నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు ఆయన చేస్తున్న కార్యక్రమాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక మైనార్టీ నాయకుడిగా ఉన్నా కూడా చాలా గొప్పగా ఆలోచించి ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం మునుపెన్నడు చూడలేదంటూ వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మక్సూద్ మాట్లాడుతూ తనకు కుల మత భేదాలు లేవని మనుషులంతా ఒక్కటే అన్న ఆలోచనతో ముందుకు సాగుతున్నానని వెల్లడించారు. ఇటీవల ఎన్నికలలో తనకు ఓటు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. గెలుపు ఓటములు సహజమని అయినప్పటికీ కూడా ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.



## గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో హఫీజ్ పేట లో ఘనంగా దవాత్-ఏ-ఇఫ్తార్ విందు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హఫీజ్ పేట డివిజన్లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ తన నివాసంలో ఘనంగా 'దవాత్-ఏ-ఇఫ్తార్' విందును ఏర్పాటు చేశారు. ఓల్డ్ హఫీజ్ పేటలోని ఆయన నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ..రంజాన్ మాసం క్రమశిక్షణ, త్యాగం, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. హఫీజ్ పేట ప్రాంతం గంగా-జమునా తెహజీబ్ సంస్కృతికి నిలువుటద్దమని, అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి జీవించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలు దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించాలని ప్రత్యేక దువా చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఇఫ్తార్ విందుకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ గౌతమ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మాదకద్రవ్యాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి కలెక్టర్ అంకిత్

అక్రమ రవాణా, సాగు, వినియోగం అరికట్టేందుకు శాఖల సమన్వయం అవసరం

చెక్‌పోస్టుల్లో కఠిన తనిఖీలు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలకు ప్రాధాన్యం




కొత్తగూడెం : లోకల్ గైడ్ :జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ, అక్రమ రవాణా, సాగు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి మాదకద్రవ్య నియంత్రణ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఈ మేరకు సూచనలు చేశారు. చెక్‌పోస్టుల వద్ద నిశిత తనిఖీలు నిర్వహించేందుకు అవసరమైన ఆధునిక యంత్రాల ఏర్పాటుపై సమగ్ర నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో గుడుంబా తయారీ, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టిన చర్యలు, తనిఖీలు, నమోదు చేసిన కేసుల వివరాలతో కూడిన నివేదికలను ప్రతి నెల సమర్పించాలని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో గంజాయి సాగు గుర్తించిన వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో ప్రతి బుధవారం మాదకద్రవ్యాలపై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల పరిధిలో 100 మీటర్లలోపల పాన్ షాపులు, సిగరెట్లు లేదా



మాదకద్రవ్యాల విక్రయాన్ని అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని చెప్పారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ రవాణా శాఖ తనిఖీలను ముమ్మరం చేయాలని, తనిఖీల వివరాలు సమయానుకూలంగా అందించాలని కోరారు. అంతర్రాష్ట్ర సరిహద్దు జిల్లా కావడంతో మాదకద్రవ్యాల రవాణా ఎక్కువగా ఉండే అవకాశముందని, గత నెలలో సుమారు 6000 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నార్కోటిక్ డాగ్స్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. కళాశాలల్లో మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో కలిసి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి డి-అడిక్షన్ కేంద్రాల్లో చికిత్స అందిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారం రాథోడ్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని, పోలీస్, అటవీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా ప్రజలకు మంత్రి శ్రీహరి,కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు



నారాయణపేట మార్చి 18: (లోకల్ గైడ్).ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ 'శ్రీ పరాభవ' నామ ఉగాది పండుగ శుభా కాంక్షలు తెలిపారు. ఉగాది (చైత్ర శుద్ధ పాడ్యమి) తెలుగు వారి సాంప్రదాయ నూతన సంవత్సరాది, ఇది వసంత రుతువు ప్రారంభాన్ని కొత్త ఆశలను సూచిస్తుందని అన్నారు. బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించిన రోజుగా ప్రతీతి అని, షడ్రుచుల (6 రుచుల) ఉగాది పచ్చడి జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఇస్తుందనీ మంత్రి పేర్కొన్నా రు. ఉగాది మన వారసత్వ పు పండుగ అని ఆయన అభివర్ణించారు. పండుగలు, ఆచార



వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని మంత్రి ఆకాంక్షించారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అభిలాషించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. జీవితం కష్టసుఖాల సమ్మేళనం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరిగానే జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు, దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని మంత్రి ఆకాంక్షించారు.

## ఎస్సీ,ఎస్టీ హబ్ అవగాహన శిబిరం విజయవంతం



నారాయణపేట మార్చి 18: (లోకల్ గైడ్).జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఈ డి సి టీమ్ నిర్వహణలో ఎస్సీ ఎస్టీ హబ్ పై అవగాహన కార్యక్రమం బుధవారం దామరగిద్ద మండల కేంద్రంలో విజయ వంతంగానిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎస్సీ, ఎస్టీ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, పారిశ్రా మిక స్థాపనకు ప్రభు త్వం అందిస్తున్న ప్రోత్సాహకా లు ,ఆర్థిక సహాయ పథకా లపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య వక్తగా జిల్లా పరిశ్రమల కేంద్రం ఐ పి ఓ నర్సింగ్ రావు పాల్గొని ఎస్సీ ఎస్టీ హబ్ ద్వారా పారిశ్రామిక రంగంలో ప్రవేశించడానికి ప్రభుత్వం అందిస్తున్న సబ్సి డీలు, శిక్షణలు మార్గదర్శక సేవలను వివరించారు. అర్హు లైన యువత ఈ అవకా శాలను వినియోగించు కుని ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. ఎస్సీ కార్పొరే షన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అబ్దుల్ ఖలీల్ మాట్లాడు తూ, ఎస్సీ ఎస్టీ వర్గాలకు అందుబాటులో ఉన్న రుణా లు మరియు సంక్షేమ పథకా ల గురించి వివరించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ కుమార్ బ్యాంకుల ద్వారా అందించే ఆర్థిక సహాయం, రుణ ప్రక్రియ వ్యాపార అభి వృద్ధి అవకాశాలపై అవగా హన కల్పించారు. ఈ కార్య క్రమంలో ఈ డి సి మేనేజర్ పి. నవీన్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ నవీన్ కుమార్, పారిశ్రామిక యూని ట్ల స్థాపన విధానం, దరఖాస్తు ప్రక్రియ ప్రభుత్వ మద్దతు గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న యువత అభ్యర్థులు హబ్ పథకం ద్వారా స్వయం ఉపా ధి అవకాశాలపై స్పష్టమైన అవగాహన పొందినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామ ని అధికారులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ చేయూత, నూతన సాంకేతికతతో రైతులు వ్యవసాయంలో అదిక ఆదాయం పొందవచ్చు

నల్గొండ జిల్లా పట్టు పురుగుల పెంపకానికి అన్ని రకాల అనుకూలం.

పంట మార్పిడిలో భాగంగా రైతులు పట్టుపురుగుల పెంపకం పై దృష్టి సారించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 18. (లోకల్ గైడ్). పంట మార్పిడిలో భాగంగా రైతులు పట్టుపురుగుల పెంపకంపై దృష్టి సారిస్తే అధిక లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.బుధవారం అయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, నరసింహపురం లో రైతు పుండరీకం సాగు చేస్తున్న పట్టుపురుగుల పెంపకం కేంద్రాన్ని సందర్శించారు.పట్టుపురుగుల పెంపకానికి ఉపయోగ పడే భూములు,విస్తీర్ణం, పెట్టుబడి ఖర్చు, వాతావరణ అనుకూలత, కూలీలు తదితర వివరాలను రైతు పుండరీకం ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పట్టుపురుగుల పెంపకం రైతు పుండరీక మాట్లాడుతూ పట్టు పట్టుపురుగుల పెంపకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయని, ఒక ఎకరాకు పెట్టుబడి 8 నుండి 10 లక్షలు ఖర్చు అవుతుందని, ప్రతి సంవత్సరం 8 పంటలు తీయవచ్చని, ఒక పంటకు లక్ష రూపాయల నుండి నాలుగు లక్షల వరకు ఆదాయం వచ్చిన సందర్భాలు ఉన్నాయని, తాను రెండు ఎకరాల్లో పట్టుపురుగుల పెంపకాన్ని చేపట్టడం జరిగిందని, 2017 సంవత్సరంలో పట్టుపురుగుల పెంపకం ప్రారంభించామని ఇప్పటివరకు నిరంతరాయంగా ద కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పట్టుపురుగుల పెంపకాన్ని చేపట్టవచ్చని, ముఖ్యంగా వరి లాంటి మంటలకు వచ్చే తెగులు, ఎలాంటి చీడపీడల బెడద ఉండదని, కేంద్ర ప్రభుత్వం 50% ,రాష్ట్రప్రభుత్వం 25 శాతం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. రైతులకు మంచి లాభకారంగా ఇది ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టుపురుగుల పెంపకానికి ఆసక్తి ఉన్న రైతులను ప్రోత్సహించాలని, ఏప్రిల్ 2న గ్రామాలలో నిర్వహించే ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక గ్రామసభలలో పట్టుపురుగుల తోటల పెంపకానికి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పట్టు పురుగుల పెంపకానికి ప్రభుత్వం ఇచ్చే చేయూతను ఉపయోగించుకోవడం, అలాగే వ్యవసాయంలో నూతన సాంకేతికతను , మేలైన పద్ధతులను ఉపయోగించడం ప్రభుత్వ సబ్సిడీ వంటివాటిని పొందడం ద్వారా మంచి ఆదాయం వస్తుందని అన్నారు. రైతులు మూస పద్ధతిలో కాకుండా అన్ని రకాల పంటలు పండించాలని, ముఖ్యంగా జిల్లాలో ఆయిల్ ఫామ్ పట్టు పురుగుల పెంపకానికి ముందుకు రావాలని, వరి పండించడంలో తెలంగాణ దేశంలోనే ముందుండున్నప్పటికి ప్రత్యమ్నాయ పంటల పట్ల కూడా రైతులు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్, ఉద్యాన తోటల పెంపకం, పట్టు పురుగుల పెంపకం చేపట్టాలన్నారు. ప్రత్యేకించి సెరికల్చర్ లో సబ్సిడీ బాగా ఉందని, అంతే కాక ఈ పంటలో ఎలాంటి వృధా అన్నది లేనందున నష్టం కూడా రాదని,సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు లాభాలు వస్తాయని, పట్టుపురుగుల పెంపకానికి నల్గొండ జిల్లా భూమి, నీరు ,అన్నీ అనుకూలంగా ఉన్నాయని, అలాగే సెరికల్చర్ కు మంచి మార్కెట్ ఉందని, మంచి డిమాండ్ ఉందని దీన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతు పుండరీకం కు కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన సెరికల్చర్ రిసోర్స్ సెంటర్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు. అన్ని గ్రామాల సర్పంచ్ లు సేరికల్చర్ పంట పట్ల ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలిపారు.కాగా ఇందిరమ్మ ఇండ్ల గురించి జిల్లా కలెక్టర్ సర్పంచులతో మాట్లాడుతూ గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు గురించి ఆరా తీశారు. సెక్రటరీ తో మాట్లాడి వ్యక్తిగత మరుగుదొడ్లకు బుక్ చేసుకోవడం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులను పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిని మాట్లాడారు. హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, నరసింహపురం సర్పంచు రాజేశ్వరి, ఇతర గ్రామాల సర్పంచులు, తదితరులు ఉన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\